Issued on 2-12-61

Volume. III

No. 3

8th March, 1961
(Wednesday)
17th Phalguna 1882 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Business of the House:	105
Calling attention to a matter of urgent public importance . . re: Repairs to Gollapadu channel on Muneru.	105–107
Annual Financial Statement (Budget) for 1961-62	108–163
Voting of Demands for Grants:	
Demand No. I—Land Revenue —Rs 2,93,94,300	
Demand No XII — District Administration and Miscellaneous —Rs. 5,03,47,000	
DemandNo. XXXVII—Compensation to Zamindars —Rs. 1,77,99,000 —Passed	
Demand No. XVII—Education —Rs. 17,43,08,000 ... (Not concluded)	163–204

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
[Part II - Proceedings other than Questions and Answers]
OFFICIAL REPORT

Twenty fourth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 8th March, 1961

The House met at Half Past Eight of the Clock

[The Deputy Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అనంతరామకృష్ణన్ కమిటీ వారు R T C మీద విచారణచేసి report ను submit చేసినట్లు, దానిమీద Road Transport Corporation చర్చించినట్లు తెలుస్తున్నది కాని ఇంత వరకు సభ్యులెవ్వరికి అందచెయలేదు అట్లా అందచేయాలని అనేకసార్లు కోరడం జరిగింది. ఆలోచిస్తామని చెబుతున్నారు ఈ సెషన్ అయ్యేలోపల అయినా దానిని అందచేస్తారా? ఆ డిమాండుమీద చర్చవచ్చినపుడు ఈ రిపోర్టు ఉపయోగ పడుతుంది 2, 3 రోజులలో అందజేసే ఏర్పాటు చేస్తారా?

డెప్యూటీ స్పీకర్ నేను తెప్పించి ఇస్తానులెండి

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTENCE

Re : Repairs to Gollapadu Channel on Muneru.

*యస్. పెద్దన్న (ఖమ్మం - రిజర్వుడ్) : ఖమ్మం, మునేరు పైన గల, గోళ్ళపాడు కట్టుకాలువను మరమ్మత్తు చేయుట ప్రతి సంవత్సరము జరుగక చాలా హీనస్థితి ఏర్పడినందున, ఆ కాలువక్రింద దాదాపు నాలుగువేల ఎకరముల భూమి సాగుచేయు రైతులు, కాలువనుండి నీరు సకాలములో పొలములకు అందక అనేక ఇబ్బందులకు గురి అయి అనేక విధాల నష్టపడవలసిన దుర్గతి ఏర్పడినది పైగా శిస్తులు కట్టుటతప్పడంలేదు ప్రభుత్వంవారు యీ

కాలువను మరమ్మత్తు ఎందుకు చేయుటలేదో అర్థం కావటంలేదు. కాబట్టి ఈ సంవత్సరం అయినా వర్షాకాలం రాకముందే కాలువ పూడిక తీయించి, రైతులకు అదనపు నీరు అందించు సౌకర్యం కలిగించవలెనని కోరుచున్నాను.

The Deputy Speaker : Motion moved.

*శ్రీ యన్ పెద్దన్న అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో ప్రవహించే మున్నేరు నదిపైన గొళ్ళపాడు గ్రామమువద్ద ఈ కాల్వగట్టు నిర్మించబడివుంది ఈ కాలవ నిడివి 10, 12 మైళ్లు వరకు వుంటుంది ఈ కాలవ వయస్సు 50, 60 సంవత్సరాలు వుండవచ్చును

(*Sri P. Narasingarao in the Chair*)

6, 7 వేల ఎకరాల సాగుకు నీరు దీనివల్ల లభించేది ఇప్పుడు 3 వేల ఎకరాలకు మాత్రమే నీరు పారుతోంది వర్షాకాలములో తూములున్నచోట రైతులు విపరీతముగా దెబ్బలు కొట్టుకోవడం జరుగుతూ వుంటుంది. గవర్నమెంటు చానిని బాగుచేయించకుండా వూరుకొనడం జరిగింది రైతులు వెయ్యి రెండు వేల ఎకరాలలో ఈ నీటిని పల్ల సాగుచేయడం, మిగిలినది బొన్న వేసుకొనడం జరుగుతోంది ఈ గ్రామములో వున్న వారంతా కార్మికవర్గమువారు తరువాత ఫ్యాక్టరీలలో పనిచేసుకొంటూ వుంటారు. ఈ సంవత్సరం చల్లిన విత్తనాలు కూడ మళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి సంవత్సరం ఏదో రు 1200 లు మంజూరు చేస్తున్నట్లు కనపడుతోంది తూమువద్ద పడిన మేటను తీయించడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవడంలేదు ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టే మొత్తము ఆ ఒడ్డున వున్న వారి ఖర్చులకే చాలదు తక్కిన కాల్వఅంతా అలాగే వుండిపోతోంది దీనిని గురించి కలెక్టరుకు represent చేస్తే, నాగార్జునసాగర్ కాలవ వస్తోంది, ఆ కాల్వ వచ్చినపుడు ఈ కాల్వలో నీరు సక్రమముగా పారుతుందని చెప్పారు. ఆ కాల్వకు ఈ కాల్వకు ఏమీ సంబంధంలేదు. నాగార్జునసాగర్ కాల్వ వచ్చినప్పటికి ఈ కాల్వను మరమ్మత్తు చేయించకతప్పదు. నాగార్జునసాగర్ కాల్వను పోటీపెట్టడంవల్ల ఇక్కడి రైతులకు ఇబ్బందికల్గించినట్లు అవుతుంది శ్రీ జె వి వరషింగరావుగారు irrigation మంత్రిగా వున్నపుడు ఖమ్మంజిల్లా seminar కు వచ్చారు. అప్పుడు మేము, కాంగ్రెసు పెద్దలు కొంతమంది వారితో చెప్పడం జరిగింది. ఇదివరకు సాగుఅవుతున్న భూమిఅయినా సాగుఅవడానికి మంత్రిగారు ప్రయత్నముచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*పి. డబ్ల్యు. శాఖామంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు) : ఖమ్మం జిల్లాలో మున్నేరు నదిపైన ఆనకట్ట వుంది. సుమారు 510 ఎకరాలు భూమి సాగయ్యే

నిమిత్తము గొల్లపాడు ఆనకట్ట దగ్గర నుంచి ఛానల్ తీసుకొనివెళ్లబడింది ఈ ఛానల్ చాల పురాతనమైంది. ప్రతి సంవత్సరం దీని మరమ్మత్తులకుగాను రు 750 లు ఖర్చు పెడుతున్నారు దీనికి remodelling అవసరం 1959 సంవత్సరములో ఈ కాల్వకు 8 గండ్లు పడగా, సుమారు రు 7000 లు వెచ్చించి మరమ్మత్తులు చేయడం సంభవించినది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశలో మున్నేరుమీద ఒక రిజర్వాయరు నిర్మించి ప్రస్తుతం ఈ కాలువక్రింద ఆయకట్టకు నీటి సరఫరా నమ్మకంగా వచ్చేటట్లు చేయటమేకాకుండా యింకా అవనంగా విస్తీర్ణాన్ని సాగు క్రిందకు తీసుకురావచ్చునని భావించబడింది కాని పూర్తిపరిశీలన చేయబడిన తరువాత మున్నేరుమీద రిజర్వాయరు కట్టినఎడల ప్రస్తుతంవున్న రైట్వేలైన్ చాలాభాగం మునిగిపోతుంది కనుక రిజర్వాయర్ నిర్మాణం ఆచరణయోగ్యం కాదని తేలింది కాబట్టి గొల్లపాడు కాలువయొక్క మరమ్మత్తు ప్రస్తుతంవున్న ఆనకట్ట సిస్టమ్ ప్రత్యేకంగా చేపట్టవలసిన అవసరంవుంది వరంగల్ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీరుగారిని తక్షణమే తగిన మరమ్మతులు చేయవలసినదని ఆదేశించటం జరిగింది తెలంగాణాలోవున్న ఆనకట్టలకు, కాల్వల మరమ్మత్తు అవసరాలను పూర్తిగా పరిశీలనచేయు నిమిత్తము ప్రత్యేకసిబ్బందిని వేయాలనే ప్రతిపాదన కూడ ప్రభుత్వపరిశీలనలో వుంది. అది త్వరలోనే చేయబోతున్నాము. పరిశీలన పూర్తిఅయిన తరువాత, మరమ్మతులు పూర్తిఅయిన తరువాత నీటిసరఫరా అభివృద్ధి చేయబడుతుంది ఈ ఆనకట్టకాల్వను సరైన స్థితిలో వుంచాలంటే సుమారు 50 వేల రూపాయలు ఖర్చుఅగునని అంచనా. ప్రస్తుతం దీనిక్రింద సుమారు 285 ఎకరాలు సాగు అవుతుందని నివేదించటం జరిగింది ఇంతేకాని నాగార్జునసాగర్ రెండవదశ యొక్క ప్రణాళికను ప్రత్యేకంగా దీనికి పోటీగా పెట్టి ఇది చేయకుండా వుండటంకోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని గౌరవసభ్యులు భావించినవిధం సరైనదికాదు అటువంటి దురుద్దేశం ప్రభుత్వానికి లేదు ఎట్లాచేస్తే ఎక్కువ ఉపయోగకరంగా వుంటుందా అనేదే ప్రభుత్వ పరిశీలనలో వుంది ఎంత త్వరగా చేద్దామా అనే ఆదుర్దాతో వున్నాము, తప్ప దీనికి యింకోదానికి పోటీపెట్టి ఇది రాకుండా చేయాలని మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. పెద్దన్న : ఒక information Sir, J. V నరశింగరావు గారు మంత్రిగా వున్నప్పుడు వారొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 8000 ఎకరాలని చెప్పారు అది రికార్డులోవుంది. కాని ఇప్పుడు ఈ మంత్రిగారు సుమారు 800 ఎకరాలని అంటున్నారు.

Sri A. Satyanarayana Raju: I will see to it.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961-62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No I—Land Revenue Rs 2,93,94,300

DEMAND No. XII—District Administration and Miscellaneous Rs. 5,03 47,000

DEMAND No XXXVII—Compensation to Zamindars Rs 1,77,99,000

ఉపముఖ్యమంత్రి (శ్రీ కె వి రంగారెడ్డి) . అధ్యక్షా, ఈ డిమాండుపై మొత్తం 25 గురు గౌరవసభ్యులు మాట్లాడారు వారిలో కొందరు మంచి సలహాలు ఇచ్చారు అందుకు వారికి కృతజ్ఞత తెల్పుతున్నాను ప్రభుత్వంవాటి గురించి ఆలోచిస్తుందని వారికి మిద్వారా మనవి చేస్తున్నాను కొందరు సభ్యులు ఆక్షేపించారు, ఆక్షేపించటం వారికి సహజమే ఒక విషయం మనవి చేస్తే వారి ఆక్షేపణలో అర్థం వున్నదో లేదో తెల్సుకోవచ్చును ఏ మంచిపని తలపెట్టినా హిందువులు విఘ్నేశ్వరుడి పూజచేస్తారు, మాకు విఘ్నం కలుగ కుండా చూడవలసినదని మహమ్మదీయులు "సైతాన్" మా దగ్గరకురాకుండా చేయాలని ప్రార్థిస్తారు, సైతాన్ మంచిపనులను భగ్నం చేస్తాడనే అభిప్రాయంతో. అందుకే సైతాన్ చిత్రాన్ని చిత్రించేటప్పుడు చాలా వికృతంగా, వికారంగా చిత్రిస్తారు ఒకరికి అతనిపై జాలికలిగి "ప్రపంచంలో అందరికంటే వికారమైన స్వరూపం నీకు ఎందువల్ల కల్గింది ?" అని అడిగారు. సైతాన్ దానికి "నేను ప్రపంచంలో అందరికంటె సౌందర్యంగా వున్నాను కాని నా రూపాన్ని చిత్రించే కలం నా శత్రువులచేతుల్లో వుంది." అని సమాధానం ఇచ్చాడు. అదేవిధంగా కాంగ్రెసు ఎంత మంచిపనిచేసినా - సైతాన్‌ను చెడ్డగా చిత్రించినట్లుగా - అంతా చెడ్డదనే స్వభావం ఎటువంటిదో దృష్టిలో పెట్టు కొంటే ఈ ఆక్షేపణలకు ఎంత విలువ ఇవ్వాలో తెలిసిపోతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అంటే కాంగ్రెస్ సైతాన్ చేతుల్లో వుందని మంత్రిగారి అభిప్రాయమా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : నాకు ఎక్కువసమయం లేదు కనుక ముఖ్యమైన విషయాలను మాత్రమే మనవి చేస్తాను.

కొందరు సభ్యులు సీలింగుబిల్లుగురించి ఆక్షేపించారు. ఆనాడు జాయింట్ సెలక్టుకమిటీలో "డిల్లీనుండి అంగీకరించబడింది, మీరు అంగీకరించిన బిల్లు" అని చెప్పాను. కొందరు సంతోషం అన్నారు. కొందరు విచారం అన్నారు. ఈ విధంగా చెప్పినవారు దీనిలో ఎగ్జమ్షన్స్ చాలా వున్నాయని. సీలింగ్ ఎక్కువ పెట్టబడిందని ఆక్షేపించారు. అలా ఆక్షేపించటం ఎటువంటి ప్రజా

స్వామ్యమో అర్థం కావటం లేదు అలా ఆక్షేపించిన సభ్యులే ఎప్పుడూ ప్రజా స్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ ప్రతిదీ ప్రజాభిప్రాయం ప్రకారం పరి ష్కారం కావాలని నినాదాలు చేస్తూవుంటారు. మెజారిటీ అభిప్రాయంతో అంగీకరించిన తరువాత దానిని శిరసావహించాలి కాని ఆక్షేపించడం ప్రజా స్వామ్య విరుద్ధమని మనవి చేస్తున్నాను అయితే 'కాంగ్రెసు మెజారిటీలో వుంది కాబట్టి వారి ఇష్టమైనట్లు చేసుకొంటున్నారు' అని వారు చెప్పవచ్చు కాంగ్రెసు వైపే ప్రజాభిప్రాయం వున్నప్పుడు ప్రజాభిప్రాయానికి గౌరవం ఇవ్వకపోతే అది ప్రజాస్వామ్యం కాదు ఇకదానిలో ఎగ్జమ్షన్ ఎక్కువ వున్నాయా? సీలింగు ఎక్కువ వున్నదా అనే విషయాలగురించి నేను చెప్పను చట్టం అయినది కాబట్టి ఇక దాని గురించి చర్చించవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను

ఇక - భూములపంపకం విషయం వుంది ఇప్పుడు వున్న రెవెన్యూ మంత్రిగారు హరిజనులకు అపకారం చేస్తున్నారనే అపోహ కొందరి సభ్యులలో వుంది. దానికి కొంతసమాధానం చెప్పవలసి వుంది. తెలంగాణాకు సంబంధించి భూముల పంపకానికి నియమాలు వున్నాయి తెలంగాణాలో సంపూర్ణంగా సర్క్యులర్ నిషాన్ 1454 (1954 సంవత్సరంలో) ప్రభుత్వం వైపు అంగీకరింప బడినప్పటికీ అది వ్రాసిన వాడిని నేను అదే సమయంలో 18-6-1954 నాడు ఆంధ్రాస్టేటులోకూడ ఒక G O తయారయింది. ఇక్కడ వున్న సర్క్యులర్ ప్రకారం ముందు సొసైటీలకు ఇవ్వాలి, ఆ తరువాత హరిజనులకు, గిరిజను లకు ఇవ్వాలి. ఆ తరువాత వెనుకబడినవారికి, ఆ తరువాత ఒక ఫామిలీ హోల్డింగుకు తక్కువభూమి వున్నవారికి ఇవ్వాలి. ఇట్లా ఒకరికంటె ఒకరికి ప్రిఫరెన్సు ఇచ్చి భూములు ఇవ్వాలని మా సర్క్యులర్‌లో వుంటే ఆంధ్రలో వచ్చిన G. O. లో హరిజనులకు ఇవ్వాలని లేదు. దానిలో landless poorకు ఇవ్వాలనే చెప్పారు కాని హరిజనులు, గిరిజను లనే బేధాలు అక్కడ వుంచ లేదు

ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత, కళా వెంకటరావుగారి కాలములో, 25-7-1958 తేదీ గల 1406 నంబరు G. O. లో కొన్ని నియమాలు చేయబడి నాయి. అందులో కూడా తెలంగాణాకు పూర్వం ఉండే నియమాలు cancel చేసి, హరిజనులకు ప్రాముఖ్యత ఇవ్వకుండా, భూమి లేని బీదవాళ్లకు భూములు ఇవ్వాలని చెప్పబడింది. దాని తరువాత కూడా ఎన్నో orders అదేవిధంగా జారీచేయబడినాయి. కనుక ఇప్పుడు ఉన్న రెవిన్యూమంత్రిగారు ఈ హరిజనుల యొక్క ప్రాముఖ్యతను తొలగించలేదని, అది ఆంధ్రలోనే తొలగించారని,

ఆంధ్రనుంచి ఇక్కడికి వచ్చిన తరువాత, ఇక్కడకూడా అదేప్రకారంగా అమలు చేయాలనే ఉద్దేశంతో నియమాలు చేసినారని, ఇది ఒక వ్యక్తి, ఇప్పుడు ఉన్న రివిన్యూమంత్రి, హరిజనులకు నష్టం కలిగించే ఉద్దేశంతో చేసింది కాదని నేను మనవిచేస్తున్నాను అంతే కాకుండా, ఆంధ్ర, తెలంగాణా వేరుగా ఉన్నప్పుడు, ఇక్కడ 1954 తరువాత కూడా, 1955 లో ఒక circular ఇచ్చినారు దాంట్లో హరిజనులు ఆక్షేపణీయమైన భూమిని ఆక్రమించుకొని ఉంటే, వారు చాలా వెనుకబడినవారు గనుక అటువంటి ఆక్షేపణీయమైన భూమిని 1954 కంటె పూర్వం ఆక్రమించుకొని ఉంటే, అది ఆక్షేపణీయమైన భూమి అయినప్పటికినీ, అది వారికి పట్టా చేయవలెనని ఉన్నది. 1954 తో ఆ concession సమాప్తం అయిపోయింది కనుక ఈ విధంగా హరిజనులకు ప్రాముఖ్యత ఇవ్వవద్దు అనేది ఆంధ్రనుంచి వచ్చింది గాని తెలంగాణానుంచి వచ్చింది కాదని నేను మనవి చేస్తున్నాను అవి Cabinet అంగీకరించినటువంటి నియమాలు గనుక, వాటికి తూ. చ. తప్పకుండా ప్రతి మినిస్టరు అమలోపెట్టవలసిన అవసరం ఉన్నది ఆ నియమాలు చాలా సరియైన పద్ధతిమీద చేయబడినాయని మనవిచేస్తున్నాను ఒకవేళ ఇప్పుడు కూడా హరిజనులకే ఇవ్వాలంటే, మన పూర్వీకులు చేసిన తప్పిదం కంటె మనం ఎక్కువ పెద్ద తప్పిదము చేసినవాళ్ళము అవుతాము. ఈ హరిజనులు, ముట్టరానివాళ్ళని, చదువురానివాళ్ళని, బీదవాళ్ళని ఒక తెగగా ఏర్పడింది. వానివలన ఏర్పడిన చిక్కులను ఎదుర్కొనేందుకు మనకు ఏవైతే చిక్కులు, కష్టాలు కలుగుతున్నవో, ఆచిక్కులను, ఆ కష్టాలనే మనము ముందు రాబోయేవాళ్ళకు కూడా కలిగించినవాళ్ళము అవుతాము వాళ్ళను ప్రత్యేకముగా చూచినట్లయితే నేను ఇంకొకటి అడుగుతాను సవర్ణులలో కూడా హరిజనులకంటె ఎక్కువ బీదస్థితిలో ఉండేవారు ఉన్నట్లయితే, వారికి ఇవ్వవద్దు, హరిజనులకే ఇవ్వాలిఅంటే, అది సరియైనది కాదు. హరిజనులు బీదవారుగా నిన్న మొన్న ఏర్పడినవారు కారు ఎన్నో వేల సంవత్సరములనుంచి ఆ విధంగా వచ్చినారు. కొంతకాలం అయిన తరువాత వారు బాగుపడవచ్చు ఇప్పుడు బ్రాహ్మణులు, కోమట్లు అనబడే వారికి బీదత్వం వస్తే అప్పుడు వారు ఒక హరిజన తెగ అనబడవచ్చును బీదత్వం ఎవరికి వస్తే వాళ్ళు అంటరానివాళ్ళు అయిపోతారు కనుక ఎవరైనా ప్రత్యేకించినట్లయితే, అది పెద్ద తప్పు చేసినవాళ్ళమవుతాము. ఆ విధంగా ఒక తెగను సృష్టించకూడదు. కనుకనే ఈ కులమత తత్వాలు ఏవీ పెట్టుకోకుండా భూము లేని బీదలకు భూములు ఇవ్వాలని అక్కడ ఆంధ్రలో పెట్టినటువంటి నియమం, చాలా దూరదృష్టితో చేసినటువంటిదని, అది సరియైనదని, అటువంటి నియమం అవసరమని నేను మనవిచేస్తున్నాను. అయితే, భూమిలేని బీదవాళ్ళు అంటే, హరిజనులకు కష్టం వస్తుందని అంటే,

అది పొరబాటు ఆ విధంగా జరగదు. ఎందుకంటె, భూమిలేని బీదవాళ్ళలో హరిజనులే ఎక్కువఉన్నారు. హరిజన, మాదిగ, మాల అనేది బ్రహ్మాండమైన ఒక ఉత్కృష్టమైన మతమని వారికి ప్రాముఖ్యత ఇవ్వడంలేదు వారికి ప్రాముఖ్యత ఇవ్వడానికి వారి బీదతనమే కారణము. ఆ బీదతనాన్ని తొలగించడంకొరకే వారికి ప్రాముఖ్యత ఇవ్వబడింది కాని వేరేకారణం లేదు కనుక బాగా ఆలోచించినతరువాతనే "హరిజనులు" అనే పదమునకు బదులు "భూమిలేని బీదలు" అని మార్చారు అయినప్పటికీ, బీదలుఅంటె, నూటికి 99 మంది హరిజనులే వస్తారు ఒకరిద్దరు సవర్ణులు ఉంటే ఉండవచ్చు సవర్ణులైనా, హరిజనుల కంటె బీదస్థితిలో ఉన్నవారినికూడా బాగుచేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. కనుక ఈవిధంగా "భూమిలేని బీదలు" అని పెట్టినటువంటిది చాలా సమంజసమైనది ఏమైనప్పటికీనీ, దీనికి ఇపుడు ఉన్న రెవిన్యూమంత్రి కారకుడు కాదు. ఆంధ్రప్రదేశ్ కాకముందే, ఈ సవరణ జరిగిందని నేను గౌ. సభ్యులకు మనవిచేస్తున్నాను.

*శ్రీ వి. కూర్మయ్య అధ్యక్షా, నేను ఒక clarification అడుగుతున్నాను మంత్రిగారు హరిజనులకు preference ఇచ్చినట్లయితే, వారు శాశ్వతంగా అంటరానివారుగా ఉంటారని ఒక కొత్త philosophy చెపుతున్నారు అది ఒక కొత్తపద్ధతి, కొత్త philosophy అని నేను అనుకొంటున్నాను. హరిజనులకు preference ఎప్పటినుంచో, బ్రిటిష్‌వాళ్ళ పరిపాలననుంచి, మద్రాసు స్టేట్‌లో ఉన్నప్పటినుంచి ఉంటూఉన్నది. నేను అప్పుడు మద్రాసుప్రభుత్వంలో ఉండినాను అటువంటప్పుడు ఈ మార్పు ఎప్పుడువచ్చిందో తెలియదు ఆంధ్రలో ఉండగానే ఈ మార్పు వచ్చిందని వారు ఆపాదిస్తున్నారు. ఈ మార్పు ఎప్పుడు వచ్చింది, ఎందుకువచ్చింది ? భూమిలేనివారు నూటికి 99 మంది హరిజనులేనని అంటున్నారు నిజమే కాని ఉద్యోగస్తులు ఇతరులు అవడంచేత ఏ పదిమందికి మాత్రమే భూములు ఇవ్వడం సంభవిస్తున్నది. హరిజనులకు సాధారణంగా ఇవ్వడం జరగదు కనుక, అందరి హరిజన M L A ల యొక్క అభిప్రాయం ఈ మార్పువల్ల మాకు అపకారం కలుగుతుంది, దీనిని మార్చాలనే ఉన్నది. కనుక ఈ కొత్త నియమాన్ని మార్చేందుకు అవసరమైతే, cabinet లో నిర్ణయం తీసుకొని, చేసేందుకు మంత్రిగారు ప్రయత్నిస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఇది ఎప్పుడువచ్చిందో నాకు సరిగా తెలియదు ఆంధ్రలో జారిచేయబడినటువంటి G O. 1142/18-6-54 లో ఈ మార్పు తీసుకువచ్చారనుకొంటాను అప్పుడు బహుశా కూర్మయ్యగారుకూడా మంత్రిమండలిలో ఉండిరేమో. అది వారికే సరిగా తెలియాలి. ఈ G O. లో

"landless poor" అనే పదం పెట్టినారు. ఆంధ్రప్రదేశ్ అయినతరువాత, ఇక్కడ తెలంగాణాలో అంతకుపూర్వం ఉండిన circulor No 14/7-9-54 ను cancel చేసి G O No 1406/25-7-58 ని జారీచేసినారు అందులోకూడా "landless poor" అని పెట్టినారుగాని ఈ హరిజనులకు preference ఇవ్వ లేదు ఇది చాలా సరియైనపద్ధతి అని నేను మనవిచేస్తున్నాను ఇది ఒప్పుకోక పోతే, ఇంకొక group వారు హరిజనులుగా తయారయ్యేపరిస్థితి వస్తుంది. ఆవిధంగా చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అందరూ ఒకేవిధంగా అభివృద్ధి చెందవలెననే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదిగనుక ఈ మార్పు దూరదృష్టితోనే చేసినారని, దీనిని తిరిగి cabinet లో ఆలోచించవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్. కె లింగం On a Point of information Sir, హరిజనులను ఏదో చాలా ఉద్ధరించేటట్లు మంత్రిగారు ఉపన్యాసం ఇచ్చినారు. కాని పూర్వం బ్రిటిష్ప్రభుత్వం ఉన్నప్పుడు లక్షలాది ఎకరాలు D. C land ను వారికి reserve చేశారు అప్పుడు ఉన్నటువంటి ఆ మేధావంతులు ఎందుకు ఆవిధంగా చేశారో ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను మహాత్మా గాంధిగారి సిద్ధాంతాలప్రకారం, హరిజనులను ఉద్ధరించడానికి ఒక పద్ధతి, ఒక కొత్తపేరు పెట్టినారు. అటువంటప్పుడు, ఈ ప్రభుత్వము దానిని తీసివేయడానికి కారణం ఏమిటి? ఎప్పుడు వారిపేరు తీసివేశారు?

శ్రీ కె. వి. రంగారెడ్డి గౌరవసభ్యులు తెలుసుకోకుండా ఉంటే, ఆ తప్పు ప్రభుత్వానిది కాదు ఈ మార్పులోఉండే సిద్ధాంతము మంచిదనే మనవిచేసినాను గౌ సభ్యులు బాగా, శాంతంగా ఆలోచించి తెలుసుకోవలసిందని మళ్ళీ మనవి చేస్తున్నాను. ఇంగ్లీషువాళ్ళ ఉదాహరణ ఇస్తున్నారు కాని, వారు ఒకరిని పైకి తెచ్చి ఒకరిని క్రిందికి తెచ్చి, ఎప్పుడూ మనలను దాస్యములో ఉంచాలనే ఉద్దేశంతో ఆ విధంగా చేసి ఉండవచ్చు. తరువాత భూములు పంచడంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని చెప్పినారు గైరాన్ భూములు, బంజరు భూములు, పోరంబోకులు పంచేందుకు చాలా చిక్కులు కలుగుతున్నాయి. మేము పూర్వం గైరాన్ భూములు నూటికి 10 కంటె ఎక్కువగా ఉంటే, పంచవలసిందని చెప్పాము. పోరంబోకు భూములు నిరుపయోగమైనవి అయినట్లయితే, అవికూడా పంచవలసిందని చెప్పాము ఒక చెరువు ఉన్నదనుకొంటే అక్కడ ఒక ప్రాజెక్టునుంచి ఒక కాలువ వచ్చి, ఆ కాలువలో నీళ్లు పారినప్పుడు, ఆ చెరువు నిరుపయోగమవుతుంది కనుక అటువంటి చెరువు తీసివేసి, ఆ చెరువు భూమిని సేద్యం కొరకు పంచిపెట్టవలసిందని అన్నాము. ఆ విధంగా తీసివేసే

అధికారము ప్రభుత్వానికే ఉంటుంది కాని మేము ఒక సంవత్సరంలోనే అంత భూమి పంచిపెట్టమని అన్నాము అయితే ప్రతిఒక కుంట భూమి, పోరంబోకు బల్‌తోపు విషయం, ప్రభుత్వము అంగీకరించవలెనంటే, చాలా time పడుతుంది కాబట్టి, ఎటువంటి ఆక్షేపణలేనప్పుడు, అటువంటి దానిని కలెక్టరేతీసివేయవచ్చు నని అన్నాము కొంతమంది తీసివేయాలని, కొంతమంది తీసివేయకూడదు అనే వివాదంఉంటే కలెక్టరు పరిష్కారంచేసి ప్రభుత్వం అంగీకారం పొందాలని అన్నాము. గైరాన్ అయితే 1 ఎకరం భూమి తీసివేయాలన్నా ప్రభుత్వ అంగీకారము అవసరంఉన్నది అదితొందరగా కావాలని యిప్పుడు అధికారం కలెక్టరుకుయిచ్చాము ప్రభుత్వానికి పంపే అవసరంలేదు అటువంటి భూమి గైరాన్ నుంచి తొలగించి పట్టా యివ్వవలెనని వారికి అధికారం యిచ్చినాము కలెక్టరుకు ఆ అధికారము ఎందుకు యిచ్చారని ఆక్షేపించుట సరైనది కాదు తొందరగా భూమి పంచిపెట్టాలని ప్రభుత్వ ఆజ్ఞ అవసరం లేదని, ఆక్షేపించనవసరంలేదు. వారికి అధికారం యిచ్చిన దానికి సంతోషించాలి బీదవారిని తొలగిస్తున్నారని పెద్ద ఆక్షేపణ చేశారు నేను అనేకసార్లు యిక్కడ ప్రశ్నలకు జవాబుగా మనవిచేశాను తిరిగి యిప్పుడు మనవి చేస్తున్నాను బీదవారిని తొలగించాలంటే—అది హరిజనుల ఉపయోగం కొరకే, భూమిలేని వేద వారి ఉపయోగం కొరకేగాని వేరేకాదు హరిజనులు ఒక గ్రామములో పది మంది ఉంటే అందరి హృదయాలు గట్టిగా ఉండవు ఒకరిద్దరు గట్టివారుంటే వారు మాత్రమే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని చేసుకొంటూ ఉంటారు మిగతా 8 మంది చట్టానికి కట్టుపడియుండి, ప్రభుత్వ భూములలో జబర్దస్తీగా ప్రవేశించక ఊరుకుంటే అటువంటి వారికి ఏమీ లేకుండ పోయింది ఇప్పుడు నియమాలు చేసిన ప్రకారం తరి అయితే 2½ ఎకరాలు, డ్రై అయితే 5 ఎకరాలు, భూమిలేని వేదలకు యిచ్చుటకు గాను, ఆ భూములను అక్రమంగా ఆక్రమించుకొన్న వారిని తొలగించాలన్నాము. ఎంతవరకు తొలగించమన్నా కూడా ఆ నియమం ప్రకారం ఉండవలసిన భూమిగాక మిగతా భూమినుంచి, వారిని తొలగించమన్నాం ఎందుకుతొలగించామంటే, మిగతా భూమిలేకుండా వున్న 8 మంది హరిజనులకు యీవిధంగా భూమి దొరకాలనే ఉద్దేశంతో చేశాం గాని, వారిని నష్టపెట్టాలనే ఉద్దేశంతో ఎప్పుడూ చేయలేదని గౌ సభ్యులు తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను భూస్వాముల స్వాధీనంలో అక్రమంగా ఆక్రమించుకున్న భూమి చాల ఉన్నదని చెప్పారు. 50 వేల ఎకరాలు ఉన్నదని కొంతమంది చెప్పారు కొంతమంది సంఖ్య చెప్పకుండానే చాలభూమి వారి స్వాధీ

నంలో ఉన్నదని చెప్పారు ఆవిధంగా తీసుకొనియుంచే ప్రభుత్వం కరిన చర్యలు తీసుకొంటోంది అటువంటివారినుంచి 20 రెట్లు పన్ను తీసుకోమన్నది ఆ భూములనుంచి వారిని తక్షణమె తొలగించి బీదవారికి పంచిపెట్టమన్నాము భూస్వాముల స్వాధీనంలో అటువంటి భూమి ఉంచే తాశిల్దారుకు శిక్ష యివ్వ బడుతుందని చెప్పాము అంతేగాక తాశిల్దారు, డివిజనల్ ఆఫీసరు, కలెక్టరు దానికి బాధ్యులు అన్నాము భూస్వాముల స్వాధీనంలో అక్రమమైన భూమి ఉండి దానిని అట్లాగేఉంచితే, ఆ తాశిల్దారు పర్సనల్ ఫైలులో—అతడు అసమర్థుడని వ్రాయబడుతుందని, ముందు ప్రమోషన్ యివ్వబడదని ఆర్డర్సు పంపాము. జాగ్రత్తగా విచారించి అటువంటివారిని తక్షణమే తొలగించి అక్కడఉండే తాశిల్దార్సుకు, డిప్యూటీ తాశిల్దార్సుకు, గిర్దావర్సుకు శిక్షయిచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది చాల భూములనుంచి తొలగించారు ఇంకా ఎక్కడైనా ఉంచే ప్రభుత్వదృష్టికి తెస్తే తక్షణమే వారు తొలగింపబడుతారు అటువంటివారి స్వాధీనంలో భూమి ఉండటం ప్రభుత్వం ఎంతమాత్రం యిష్ట పడదని మనవిచేస్తున్నాను ఒక గౌ. సభ్యుడు, యిట్లా భూమి ఆక్రమించుకొన్న వారికి ఖైదుశిక్ష యిచ్చారన్నారు మెదక్ జిల్లాలో ఏదో గ్రామం పేరుచెప్పారు కాని, విచారిస్తే అది ఎక్కడా జరగలేదు వేరే ఏమైనా నేరంచేస్తే శిక్ష అవసరమే కాని, ఎక్కడా భూమిని ఆక్రమించుకొన్నందుకు, కేసు పెట్టలేదు, శిక్షకాలేదు. నేను టెలిఫోన్ ద్వారా విచారిస్తే అది నిరాధారమని తెలిసింది. 'లా' తెలిసినవారికి తెలుస్తుంది భూమిని ఆక్రమించుకొంచే క్రిమినల్ నేరం కాదు ఏదైనా నేరంచేసే సంకల్పంతో భూమిని ఆక్రమించుకుంచే నేరం అవుతుంది గాని నేవ్యం చేసుకొంటాము, పట్టాతీసుకొంటాము అనే ఉద్దేశంతో ఆక్రమించుకుంచే క్రిమినల్ కేసుకాదు కోర్టుకు వెళ్ళితే కోట్టేస్తారు.

ప్రత్యేకం భూమిని మాత్రమే యిస్తే లాభంలేదు, భూమితోబాటు, దానిని బాగుచేసుకొనుటకు పశువులు, డబ్బు యివ్వాలన్నారు భూమి యిచ్చిన తరువాత, దానిని బాగుచేసుకొనుటకు అప్పులు యిచ్చే అవకాశం ఉన్నది. పశువులు తెచ్చుకొనుటకు, తక్కావీలు యిచ్చే అవకాశం ఉన్నది పట్టాదార్లకు ఎన్ని సౌకర్యాలు ఉన్నవో, వారికికూడ అన్ని సౌకర్యాలు ఉన్నవి. అయితే పట్టా అమలుకాకముందు యివ్వకపోవచ్చును పట్టా అయినవారికిగాని, రహిత కౌలుదార్లకు గాని యిస్తారు పట్టా రాబోతోంది అనేవారికి యివ్వరు. అటు వంటివారికి తొందరగా పట్టాచేయాలని వారి అభిప్రాయం అయితే ప్రభుత్వం దానికి తొందరగా చేసేందుకు ప్రయత్నం చేస్తుంది అటువంటి ఆర్డర్సు యిది వరకే యిచ్చారని మనవిచేస్తున్నాను.

నెల్లూరు జిల్లాలో—చెరువులలో భూములు యివ్వడంలేదని, అక్కడ ఉన్నవారిని తొలగించారని అన్నారు, అది నిజమే దానిని గురించి మూడు, నాలుగు, రోజులక్రిందట ఒక ప్రశ్న వచ్చింది అప్పుడు వివరాలు చెప్పాను. ఇప్పుడు క్లుప్తముగా చెప్పాలంటే గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారికి ఒక అప్లికేషన్ వచ్చింది—వీరివారికి పట్టాలు యివ్వమని అడిగారు. దానిని వారు కలెక్టరుగారికి పంపిస్తూ ఆ భూమికి పట్టాయిచ్చే అవకాశం ఉన్న దేమో విచారించమని ఆదేశించారు దానిమీద కలెక్టరుగారు విచారణచేసి అటు వంటి అవకాశంలేదని చెప్పారు అంతా యివ్వకపోతే కొంతయినా యిచ్చే అవకాశం ఉన్నదేమో తిరిగి విచారించమన్నారు కొంతకూడ యిచ్చే అవకాశం లేదన్నారు నేను రెవిన్యూమంత్రి అయిన తరవాత నా వద్దకుకూడ అప్లికేషన్లు వస్తే, ఆ భూమిని యివ్వవచ్చునో, లేకో, మళ్ళీ విచారించమన్నాను కలెక్టరు, ఇంజనీరు కలిసి ఆ రెండుచోట్ల విచారించి, అంతాగాని, కొంతగాని, ఏమీ యిచ్చే వీలులేదని, ఆ విధంగా యిస్తే ఆ చెరువులో నీరు ఉంచుకునే శక్తి తగ్గిపోతుందని, చెరువులు నిరుపయోగమవుతాయని, అందువల్ల ఏమాత్రం యివ్వకూడదని, వారు అభిప్రాయం యిచ్చారు దానిమీద, యివ్వకూడదని పరిష్కారం అయినది అటువంటిభూమి తప్ప, ఏదైతే యివ్వాలన్నారో అదిఅంతాకూడ కొత్త నియమాల ప్రకారం భూమిలేని వేదలకు, wet అయితే 2½ ఎకరాలు, dry అయితే 5 ఎకరాలు చొ॥ అందరికీ పంచిపెట్టమని కలెక్టర్‌గారు ఆదేశించ బడ్డారు ఆ ప్రకారం చేసిన తరువాతకూడ, ఆ భూములు యివ్వలేదంటే, నీటిలో మునిగే భూమికూడ యివ్వలేదని వారి ఉద్దేశమేమో! అటువంటిభూమి ఇస్తే కొద్దికాలంలో ఆ చెరువు నిరుపయోగం అవుతుంది దేశశ్రేయం దృష్ట్యా ఆ భూమిని ప్రభుత్వం యివ్వవదని మనవిచేస్తున్నాను

ఒక గౌ సభ్యులు చెబుతూ—హరిజనులకు ప్రతి ఒక్కరికి ఎకరంభూమి నెలకు 1 రూపాయి, యివ్వాలని అన్నారు. అది ఎంత సమంజసమో నాకు అర్థంకావడంలేదు. భూమి ఉంటే 5 ఎకరాల వరకు యివ్వాలని మేము అన్నాము భూమి లేకపోతే, కంపల్సరీగా ప్రతిఒక్క మనిషికి ఒక ఎకరం యివ్వాలంటే సాధ్యంకాదు జనాభా ప్రకారం ఒక మనిషికి, ఒక ఎకరం, యివ్వాలనడం ఆచరణ యోగ్యమైన విషయంకాదని, హాస్యాస్పదమైనదని మనవిచేస్తున్నాను

"కొల్లేరు భూములు ఇచ్చే విషయంలో చాలా చిక్కులు ఉన్నాయి అక్కడ అందరూ కొట్టుకొంటున్నారు" అని ఒక గౌరవసభ్యులు చెప్పారు. వారు చెప్పింది కొంత అతిశయోక్తిగా ఉన్నప్పటికీ, వారు చెప్పినది కొంతవరకు

నిజమే అని నేను అంగీకరిస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పకముందే నేను ఒక నోట్ చీఫ్ మినిస్టర్ గారికి వ్రాశాను "అక్కడ భూమి ఒక సంవత్సరం ఇస్తారు, ఒక సంవత్సరం ఇవ్వరు, ఒకరికి ఇస్తారు, ఒకరికి ఇవ్వరు ప్రతిసంవత్సరం అక్కడి రైతులు అప్లికేషన్స్ పెట్టుకోవటం, ప్రభుత్వం ఒకరికి ఇచ్చి, ఇంకొకరికి ఇవ్వక పోవటం- జరుగుతున్నది ఎవరికి ఇవ్వాలనే విషయం ప్రభుత్వం ఆలోచించి, ఆ సమస్య పరిష్కరించేటప్పటికి సేద్యంచేసే రైమ్ దాటిపోతున్నది అక్కడ 40 వేల ఎకరాలు ఉంటే, 2,002 ఎకరాలు మాత్రమే ఇవ్వగలిగాము అక్కడ ఉండే శాసనసభ్యునితో పాటు ఒక కమిటీని వేసి, ఆ కమిటీ ద్వారా ఆ సమస్యను ఆలోచించి, ఇక ఎప్పటికీ అక్కడ వివాదాలకు తావులేకుండా భూమి సేద్యం చేయించే పద్ధతి యోచించటము అవసరము" అని నేను వారికి వ్రాశాను గౌరవసభ్యులు కోరిన ప్రకారంగా ఆ కమిటీ బహుశా ఏర్పాటుచేసేదానికోరకు చీఫ్ మినిస్టర్ గారు అంగీకరించవచ్చును ఆ ప్రకారంగా జరుగుతుందనే నమ్మకం నాకు ఉంది. కాబట్టి అందుకు ప్రయత్నం ఇంతకుముందే జరిగిందని మనవి చేస్తున్నాను చట్టాలకు విరుద్ధంగా జి ఓ లు జారీచేస్తున్నామని గౌరవసభ్యులు చెప్పారు ఆవిధంగా జారీచేయబడిన జీ ఓ లు ఏవో వారు స్పష్టంగాచెప్పలేదు. ఆంధ్రలో రెవిన్యూయాక్టు లేదు తెలంగాణాలో రెవిన్యూయాక్టు ఉన్నది తెలంగాణా రెవిన్యూయాక్టుకు వ్యతిరేకంగా ఏమాత్రము జి ఓ లు లేవు తెలంగాణా రెవిన్యూయాక్టులో భూముల పంపకం విషయములో ప్రభుత్వం నియమాలు చేయవచ్చునని స్పష్టంగా ఉన్నది. దాని ప్రకారం నియమాలు చేయబడినవి. యాక్టులకు వ్యతిరేకంగా జి ఓ లు జారీచేయబడుతున్నవని వారు ఏ ఆధారంతో చెబుతున్నారో నాకు అర్థం కావటంలేదు చట్టాలకు వ్యతిరేకంగా జి. ఓ. లు లేవని మనవిచేస్తున్నాను. "రెవిన్యూ మినిస్టర్ గారు గాంధీగారిని హృదయంలో పెట్టుకొని హరిజన సమస్యను పరిష్కారం చేయవలెను"అని ఒక గౌ సభ్యులు అన్నారు గాంధీగారిని నా హృదయంలో కూర్చోబెట్టుకోలేదు వారి అభిప్రాయాలు, ఉద్దేశాలు నా హృదయంలో ఉన్నవని నేను మనవి చేస్తున్నాను. నైజాం ప్రభుత్వ కాలంలో, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట అనటం కూడ కష్టంగాఉన్నరోజుల్లో నేను వకీళ్లపహుం నుండి ఎన్నుకోబడి, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగా ఉన్నప్పుడు అంటరానితనం దూరంచేయవలెను అనే బిల్లును ఆనాడు ప్రవేశపెట్టాను. ఇక్కడ నియమాలు చేసేటప్పుడు మొట్ట మొదట హరిజనులకు ఇవ్వండి; తరువాత ఇతరులకు ఇవ్వండి అని నేను నియమాలు చేశాను గాంధీగారి ఉద్దేశాలు నా హృదయంలో ఉన్నవో లేవో దీనిని బట్టి గౌరవసభ్యులు తెలుసుకోవచ్చును.

*శ్రీ జి యల్లమందారెడ్డి (కనిగిరి) ఆనాడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను కాంగ్రెస్ వారందరూ బాయకాట్ చేస్తే, మంత్రిగారు ఒక్కరే హాజరైనారట కదా?

*శ్రీ కె. వి రంగారెడ్డి : ఇప్పుడు పరిస్థితులు మారిపోతున్నవి సిద్ధాంతాలూ ఎల్లకాలం ఒకేవిధంగా ఉండవు హరిజనులకు ప్రిఫరెన్స్ ఇవ్వండి అన్నవారే ఇవాళ వద్దు అంటున్నారు హరిజనులకు ఇవ్వబడిన రిజర్వుడ్ సీట్స్, డబుల్ కాన్‌స్టిట్యుయన్సీ సీట్స్ పద్ధతిని రద్దుచేయమని. అది అనవసరమని హరిజనుల ప్రతినిధి అయిన శ్రీ జగజీవనరామ్‌గారే పట్టుపట్టి తీయించారనే సంగతి మన గౌరవసభ్యులు మరచిపోరాదు ఒక సిద్ధాంతం ఎప్పుడూ ఒకేవిధంగా ఉండదు కాలము మారినకొద్దీ, పరిస్థితులు మారినకొద్దీ, ప్రజాభిప్రాయం మారినకొద్దీ, వాటి కనుగుణ్యంగా సిద్ధాంతాలను మార్చుకోవలసి ఉంటుంది. ఎంతవరకు గాంధీగారి ఉద్దేశాలు నా హృదయంలో ఉండాలో అంతవరకు ఇది వరకే (నా హృదయంలో) ఉన్నవని, ఇప్పుడు క్రొత్తగా ఉంచుకోవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను ఆయా గ్రామాలలోని భూములను ఆయా గ్రామాలలోని భూమి లేనివారికి ఇవ్వకుండా, ఇతర గ్రామాలవారికి ఇస్తున్నారని ఒక గౌరవసభ్యులు ఆక్షేపించారు వారు చెప్పిన విషయాలు తప్పు ఏ గ్రామంలో ఉన్న భూమిని ఆ గ్రామంలో ఉండే భూమి లేనివారికిమాత్రమే ఇవ్వాలని, ఆ గ్రామంలో భూమిలేని వేదవారు లేకపోయినప్పుడే ఇతరగ్రామాల వారికి ఇవ్వాలని మేము స్పష్టంగా ఆర్డర్స్ ఇచ్చాము కాబట్టి ఆ ఆర్డర్స్‌కు వ్యతిరేకంగా ఎక్కడైనా జరిగిఉంటే, గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఆ విషయాలను నాదృష్టికి, ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే, తీవ్రమైనచర్యలు తీసుకోబడతాయి. సేద్యం చేయని భూములకు పన్ను తీసుకోవద్దనీ, సేద్యం చేయని భూమికికూడా పన్ను తీసుకొంటున్నారని ఒక గౌరవసభ్యులు ఆక్షేపించారు భూమి సేద్యం కాకపోయినా, పన్ను తీసుకోవలసిన సందర్భాలు కొన్ని ఉన్నవి సేద్యం కాకపోతే పన్ను తీసుకోకుండా ఉండవలసిన సందర్భాలు కొన్ని ఉన్నవి నీటి వనరులు లేక భూమి సేద్యం చేయకపోతే ఆ భూమిపై పన్ను తీసుకోకూడదు. అధికవర్షాలవల్ల భూమిపై ఇసుకపడి సేద్యం చేయడానికి వీలులేక సేద్యం చేయకపోతే, అటువంటి భూమిపై పన్ను తీసుకోకూడదు భూమి కోతపెట్టి, సేద్యం కాకపోతే దానిపైన పన్ను తీసుకోకూడదు. కాని నీటివనరులు ఉండి, సేద్యం చేయటానికి అన్ని అవకాశాలు, సౌకర్యాలు ఉన్నప్పటికీ, కేవలం సోమరితనంవల్ల భూమి సేద్యం చేయకపోతే, ఆ భూమిపై పన్ను తీసుకొంటాము. తప్పకుండా పన్ను తీసుకోవాలనే విషయాన్ని గౌరవసభ్యులు కూడ

అంగీకరిస్తారని భావిస్తున్నాను. ఆ విధంగా చేయకపోతే దేశానికి నష్టం కలుగుతుంది సేద్యం చేయని భూమిపై పన్ను వసూలు చేయకూడదు అని అంటే, —అది ధనవంతులకే లాభకారిగా ఉంటుంది. ఎందుకంటే, ఎక్కువ భూమి ఉన్నవారు తమకు వీలైనంత భూమి సేద్యం చేసుకొని మిగిలినభూమి సేద్యం చేయకుండా ఎడావాపడి ఉంచి పన్ను ప్రభుత్వానికి కట్టకుండాపోతారు ఆ భూమిచేసే పేదవారు నష్టపడతారు పేదవారి శ్రేయంకొరకే ఇప్పుడున్న నియమాలు పెట్టబడినవి కావాలని సేద్యం చేయనివారినుండి తప్పకుండా శిస్తు తీసుకోవటం న్యాయమని నేను మనవిచేస్తున్నాను "ఒక సంవత్సరంలో-ఆగస్టుమాసం లోపల—భూమి పంపకం పూర్తిగా చేస్తామని అన్నారు, ఆ విధముగా ప్రభుత్వం చేయలేదు" అని ఒక గౌరవసభ్యులు తెలియజేశారు బహుశా చేయలేకపోవచ్చును కాని ఆ సమయంలోపల సంపూర్ణంగా భూమిపంపకం పూర్తి చేయవలెననే ఉద్దేశంతో శక్తివంచనలేకుండా ప్రయత్నం చేస్తున్నాము అంతా కాకపోయినా, చాలాభాగం ఆ సమయంలో పంపకం చేయగలమని భావిస్తున్నాను ఇప్పటికే కొన్ని తాలూకాలలో భూమి పంచివేశారు తొందరగా యీ భూమి పంపకం పూర్తిచేయాలనే ఉద్దేశంతో ఆ టైమ్‌లోపల పూర్తికావాలని నిర్ణయించాము. ఆ సమయంతర్వాత భూమి పంపకం చేయకూడదు అని కాదు. భూమి పంచటంకొరకు ప్రత్యేక సిబ్బంది కావలసిఉంటే, మమ్మల్ని అడగనవసరంలేదు, మీరు స్వయంగా సిబ్బందిని నియమించవచ్చును అని కలెక్టర్లుకు ఆదేశాలిచ్చాము మమ్మల్ని అడిగి మా అనుమతి తీసుకొని సిబ్బందిని నియమించి, భూమి పంపకం చేసేటప్పటికి చాలా కాలహరణం అవుతుందనే ఉద్దేశంతో వారికి సర్వాధికారాలు ఇచ్చాము. గైరాన్‌భూమి ఇచ్చే అధికారం కూడ వారికి ఇచ్చాము పోరంబోకుభూమికి పట్టా ఇచ్చే అధికారం కూడ వారికి ఇచ్చాము అవసరమైన అన్ని సౌకర్యాలు వారికి కలుగజేస్తున్నాము ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ ఎంతెంత భూమి పంచబడిందో, ఆ వివరాలతో కూడిన రిపోర్ట్స్ ప్రతి పదిహేనుదినాలకు ఒకసారి తెప్పించుకోవటం జరుగుతున్నది ఆరునెలలలో భూమిపంపకం పూర్తిగా జరుగుతుందని ఆశిస్తున్నాను ఇంకా భూమి పంచవలసింది అప్పటికి ఉంటే, అదికూడ తప్పక పంచి పెట్టటం అవుతుంది. కాబట్టి ఆ విషయంలో గౌరవసభ్యులు నిరాశ, నిరుత్సాహము పొందవలసిన అవసరం లేదు.

Political sufferers కు చెరువుల క్రింద ప్రాజెక్టుల క్రింద భూమి యిస్తున్నారు భూమిలేని పేదలకు యివ్వడంలేదు అన్నారు అది సరైనది కాదు. ఎవరికైనా గాని చెరువులక్రింద భూమి కావాలంటే, దానికి ఏ నియ

మాలు అయితే ఉన్నాయో ఆ నియమాలు అంగీకరిస్తే యివ్వవలసింది అన్నాము ఈ ప్రాజెక్టులు మొదలైనవి అన్నీ Government of India దగ్గర 4, 4½ రూపాయల మిత్తితో తెచ్చి కడుతూఉన్నాము అదంతా దానిమీద వచ్చే ఆదాయంనుంచి చెల్లించవలసి ఉన్నది అందుకొరకు betterment levy అని, భూమిఖరీదు అని ప్రాజెక్టులక్రింద వేరువేరుగా భూమినిబట్టి, అవసరాలను బట్టి నియమించిచారు అది తప్పనిసరిగా తీసుకోవలసి ఉన్నది Political sufferers కు ఎందుకు? మాకే యివ్వండి అంటే ఆ నియమాల ప్రకారం తీసుకోండి, political sufferers కు preference యిస్తాము ఇదెవిధంగా భూమిలేని బీదలుకూడ తీసుకుంటే ఏమీ ఆక్షేపణ లేదు. భూమివెల, betterment levy యివన్నీ యిచ్చి తీసుకునే పరిస్థితిలో ఉన్నవాళ్ళు భూమిలేని బీదలు అనిపించరు సామాన్యంగా అటువంటివాళ్ళు ప్రాజెక్టులక్రింద ఉన్న భూమి తీసుకునే పరిస్థితులలో లేరో ఏమో, అందువల్ల వాళ్ళు తీసుకోవడం లేదేమో గాని వారికి యివ్వకూడదని మాత్రం ఏ ఆటంకము కలిగించలేదు. ఆ భూములు యిచ్చినప్పుడు మేము దానినుంచి Government of India అప్పు చెల్లించవలసి యున్నది. అందువల్లనే ఆ భూమి కేటాయించేటప్పుడు ఆ నియమాలు అమలులో పెట్టి యివ్వమని order యిచ్చినాము. కనుక ఆ భూమి యివ్వడంలేదు అనే విషయం నిరాధారమైనదని మనవిచేస్తున్నాను. లంకభూములు చిన్న చిన్న ముక్కలుగా చేసి యివ్వవలె ననన్నారు ప్రభుత్వ ఆలోచనకూడ అదే కొల్లేరుభూములు 2, 3 వందల ఎకరాలు ముక్కలు ముక్కలుగాచేసి కమిటీ ఏ విధంగా నిర్ణయిస్తుందో ఆ విధంగా యిచ్చేటందుకు ఆలోచన చేయవలసి ఉన్నది వారి సలహా ఆలోచించదగినదే, ఆలోచిస్తున్నాం అని మనవిచేస్తున్నాను ఒక్క సంవత్సరమే కాకుండా 5 సంవత్సరాలు యివ్వమన్నారు అదికూడ ఆలోచించదగిన విషయమే, ఆలోచిస్తున్నాం లంకభూములు ఒక్కొక్కప్పుడు తేలకుండా కొట్టుకుపోతాయి ఒక్కొక్కప్పుడు ప్రత్యక్షమవుతాయి కొట్టుకుపోయినప్పుడు కూడ పన్ను తీసుకుంటున్నారు అన్నారు అది యదార్థమే. ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత నేను క్రొత్తగా రెవిన్యూ మంత్రి అయినప్పుడు నాకుకూడ ఆశ్చర్యంగా కనబడ్డది లంక పోయింది కనుక పన్ను యివ్వము, మాకు సంబంధం లేదు అంటే బాగానే ఉంటుంది 10 ఏండ్లకు వచ్చినా గాని మాకే యివ్వవలె యింకొకరికి యివ్వవద్దు అంటారు దానికి కారణం ఉన్నది. ఇతర భూములలో రెండుపండ్లలో పండినపంట లంకభూమిలో ఒక ఏడే పండుతుంది 10 ఏండ్లు లంకలేక మరల వచ్చినా గాని 2 ఏండ్ల పంట పండుతుందనే ఉద్దేశ్యముతో ఆ భూములు యివ్వరు. అందుకనే కళా వెంకట రావుగారికాలంలో, అంత పన్ను యివ్వనక్కరలేదు, నామమాత్రంగా కొంత

యివ్వవలసినది అదికూడ వారిపేరు ఉండేటందుకు అంటే వారు అంగీకరించినారు దానికి ఎంత పన్ను ఉన్నదో అదంతా యివ్వడంలేదు అదికూడ యివ్వకూడదు అంటే యిప్పుడే అంగీకరిస్తాము మళ్ళీ వారికి మాక్కూ ఉండదు అప్పుడు క్రొత్తగా అర్జీలు ఎవరో చూసి యివ్వవలె ఎవరికీ సంబంధం లేదని ప్రభుత్వ లంకలు అనే భావంతో మళ్ళీ పొందిబాటు చేయవలెననే దానికి అంగీకరిస్తే పన్ను తీసివేయమని రేపే order యిచ్చేటందుకు సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను సూర్యాపేట తాలూకా జనగాం తాలూకా సరిహద్దున ఉన్నది ఆ గ్రామం నేను స్వయంగా పోయి చూచిఉంటిని అక్కడ 500 మంది హరిజనులు మాకు యిండ్లకు భూమి యివ్వడంలేదు అని పెద్ద గోల పెట్టినారు వారి వ్యతిరేకులు కూడ అదేవిధంగా గోల పెట్టినారు ఏదో ప్రాముఖ్యం ఉన్నదని నేను స్వయంగా పోయినాను అయితే మొత్తం గ్రామం కమ్యూనిస్టులమయం కమ్యూనిస్టులకు చెందినవాళ్ళే ఉండిరి గ్రామమునకు అంటి 67 ఎకరాలు హరిజనులకు ఉన్నది వారి యిండ్లకు అంటే పెద్ద plot ఉన్నది అక్కడ అంతా కమ్యూనిస్టులే ఉన్నారు కనుక యితరులు నోరు ఎత్తేటందుకు లేకపోతున్నది ఆ ఊరి పటేల్‌ను నీ భూమి కొంత మాకు యిండ్లకు యివ్వవలసింది లేకపోతే అట్లా చేస్తాము, ఇట్లా చేస్తాము అంటే భయపడి వీరి plot కు అంటిఉన్న ఒక నంబరును యిచ్చినారు. దానిని తమ సేవ్యంలోకి కలుపుకొని పటేల్‌కు యింకొక వైపున ఉన్నది కూడ యివ్వవలసిందని దౌర్జన్యం మొదలు పెట్టినారు తిండికి లేకుండా నేను ఎట్లా యిస్తాను అది నా తిండికి ఆధారమైనది ఇదివరకు ఇచ్చినది చాలు, నేను యివ్వను అన్నాడు ఈ సందర్భంలో నేను వెళ్ళినాను 4, 5 ఎకరాలు వారికి యిచ్చెయ్యరాదా అని పటేల్‌ను అంటే, నేను యిదివరకే 7, 8 ఎకరాలు యిచ్చినాను, మీరే చూచి చెప్పండి నేను జీవించవలెనో పోవలెనో మీరు పరిష్కారం చేసినట్లు వింటాను అంటే నేను పోయి చూచినాను. ఒకవైపున పెద్ద plot 67 ఎకరాలు యీనాములు, పట్టాలు, వీరి యిండ్లకు అంటుకొనే ఉన్నది ఆ plot తో కలిసే పటేల్ యిచ్చిన భూమి కూడ ఉన్నది. దానిలో దీనిలో కూడ సేద్యం చేసుకుని మేము చాలా మంది ఉన్నాము. సేద్యానికి సరిపోవడం లేదు ఇది మాకు సేవ్యంలో ఉండనీయండి, ఆయన జీవిస్తున్న భూమి కూడ యివ్వాలి అన్నారు. వీలులేదన్నాను ఇది న్యాయం కాదు కమ్యూనిస్టు లీడరు లక్ష్మీనరసింహ్మారెడ్డి కూడ ఉన్నారు. ఇది ఎట్లా న్యాయమో నాకు చెప్పండి అంటే వాళ్ళు తలవంచుకున్నారు ఇది న్యాయం కాదు అని వాళ్ళు నా ముందు ఒప్పుకున్నారు. ఇది యివ్వనవసరం లేదని నేను అప్పుడే decision యిచ్చినాను. కలెక్టరువాళ్ళు కూడ చూడకుండా కమ్యూనిస్టులకు భయపడి వారు అన్నట్లుగానే ఆర్డర్లు యిస్తున్నారు చూడ

కుండా చాల అక్రమం చేసినారని కలెక్టరును కూడ చివాట్లుపెట్టి పరిష్కారం చేసి వచ్చాను వారికి యిండ్లు కట్టుకునేందుకు పట్టేల్ యిచ్చిన భూమి చాలు ఇంకా కావాలంటే వారి స్వంత భూమి ఉన్నది దానిలో కట్టుకోకుండా మందిని భూమి అడుగుతున్నారు ఏమయ్యా అని నేను పరిష్కారంచేసి వచ్చాను దానికి ఏమన్నారు అంటే మినిస్టర్ గారు అక్కడకు వచ్చి హరిజనులకు భూమి లేకుండా అంతా భూస్వాములకే యిచ్చి వచ్చినారు అన్నారు దాని కథ యిది కమ్యూనిస్టులు అన్నదల్లా వినవలెనో, న్యాయం చేయవలెనో నాకు అర్థంకాలేదు కాంగ్రెసు ప్రభుత్వం న్యాయం చేస్తుంది కమ్యూనిస్టులు కోరినా, కాంగ్రెసు వాళ్ళు కోరినా ఎవరు కోరినా న్యాయం చేస్తుంది గాని అక్రమమునకు ఎంత మాత్రం సహాయం యివ్వదని నేను మనవిచేస్తున్నాను ఇక్కడ మాట్లాడిన సభ్యులు చూడలేదు ఎవరో చెప్పితే మాట్లాడి ఉండవచ్చు. వాళ్ళ Leader అయినవాళ్ళు నేను చెప్పిన మాట యదార్థమో కాదో చూచి ఆజ్ఞాపించిన వాళ్ళకు వారే సమాధానం చెప్పుకుంటారనే దృఢవిశ్వాసంతో మనవిచేస్తున్నాను. ఇంకొక గౌరవ సభ్యులు ప్రజాశక్తికి లొంగి కాంగ్రెసు ప్రభుత్వం చేయవలసివస్తుంది అన్నారు అది నేను కూడా అంగీకరిస్తాను Law లో ఒక సూత్రం ఉన్నది "ఏ ప్రభుత్వం అయితే ప్రజాభిప్రాయం నిరాకరించి, తమ ఉద్దేశ్యమే అమలులో పెట్టే ప్రయత్నం చేస్తుందో ఆ ప్రభుత్వం తమ కూకటివ్రేళ్లు కొద్దిరోజులలోనే పీకి పారవేసుకుంటుంది" అని సూత్రం ఉన్నది అది నిజమే మేము ప్రజాభిప్రాయానికి తలవంచి, వారి అభిప్రాయం ప్రకారమే చేస్తాము చట్టాలు చేసినా, ఏమిచేసినా ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే చేస్తున్నాము గాని ప్రజాభిప్రాయాన్ని త్రోసివేసి చేయడం లేదు ప్రజాభిప్రాయమే న్యాయమైన విషయమని మేము తప్పకుండా అంగీకరిస్తాము ప్రజాస్వామ్యం మీద మాకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది దానికి వ్యతిరేకంగా ఏమి వచ్చినా ఎదుర్కొంటాముగాని, దానికి అనుగుణంగా ఉన్న విషయాలను మేము ఎంత మాత్రం నిరాకరించమని గౌరవ సభ్యులకు నేను నమ్మకంగా మనవిచేస్తున్నాను

ఒక గౌరవసభ్యుడు ఏదో రివిజన్ పెటిషన్‌పై కేసు బోర్డులో జరుగుతుండగనే రెవిన్యూమంత్రి స్టే ఆర్డర్ యిచ్చాడు, ఇది ఇంటర్‌ఫియరెన్స్ కాదా? అని అడిగారు తప్పకుండా యింటర్‌ఫియరేన్సే అవుతుంది—నేను ఎప్పుడూకూడ క్రింది కోర్టులో వ్యవహారం జరుగుతూవుంటే జోక్యం కలుగ జేసుకోను నావద్దకు ఎవరైనావస్తే, క్రింది కోర్టులో జరుగుతున్నదిగనుక 'మీరే విచారించండి' అని వారికే పంపుతాను గాని దానికి వ్యతిరేకంగా ఆర్డరు యివ్వను. నాకు వివరంగా, బాగుగా ఖానూన్ తెలుసు. అటువంటిది,

వారు యీ విధంగా చెబితే నాకు ఆశ్చర్యం కలిగింది ఆ గ్రామముయొక్క పేరు అడిగి వెంటనే తెప్పించుకున్నాను అందుకు సంబంధించి స్టే ఆర్డరు ఇచ్చిన మాట నిజమేగాని ఆ అప్లికేషన్ ముఖ్యమంత్రిగారికి యివ్వబడినది వారికి ఏ విషయాలు చెప్పారో, ఏమో వారు స్టే ఆర్డర్ ఇచ్చారు స్టే ఆర్డర్ ఇచ్చిన మాట నిజమే. కాని, ఇట్లా అది అక్కడ బోర్డులో జరుగుతున్నదని స్పష్టముగా చూపించలేదు అందువలన ఆ పొరబాటు అయివుండవచ్చును ఇది బోర్డుకే పంపించవలయునని, ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోకూడదని సెక్రటరీగారు నోట్ కూడ వ్రాశారు ఇంకా ఆ పరిస్థితిలోవుంది, ఆ విధంగా యింటర్ ఫియర్ కావడం తప్పేనని నేను మనవిజేస్తున్నాను అయితే అది వుద్దేశపూర్వకంగా చేసిందికాదు అక్కడ బోర్డులో అది పరిశీలనలో నున్నదని స్పష్టముగా వున్నట్లయితే బహుశః వారుకూడ యిటువంటి పొరుకుము యిచ్చేవారుకాదు.

శ్రీ యస్ వేమయ్య అది బోర్డులో పెండింగ్‌గాలేదు బోర్డులో అప్పీలు పెట్టవలసినదానికి బదులు, నేరుగా గవర్నమెంటుకే ఇచ్చారు గవర్నమెంటు స్టే యిచ్చింది బోర్డులో మాత్రం పెండింగ్‌గా లేదు

శ్రీ కె. వి రంగారెడ్డి పెండింగ్‌గా లేకపోతే యింటర్ ఫియరెన్సు అనే ప్రశ్నే లేదు. అప్పుడు వారి ఆజ్ఞాపనే తప్పు అవుతుంది అది అక్కడ పెండింగులో వుండగనే తెలియకుండా స్టే ఆర్డర్ యివ్వబడిందేమోనని నాకు వచ్చింది. ఒకవేళ గౌరవసభ్యులు చెప్పినట్లుగా బోర్డులో పెండింగులో లేకపోతే అది యింటర్ ఫియరెన్సు క్రిందికిరాదు తిప్పికుండా యివ్వవచ్చును అది ముఖ్యమంత్రికాదు, రెవెన్యూ మంత్రిగాదు, ఏ మంత్రి అయినా యివ్వవచ్చును. అది బోర్డులో విచారణకు వున్నప్పుడు బోర్డును అడగకుండా పైనుండి స్టే ఆర్డరు యిస్తే అది యింటర్ ఫియరెన్సు అవుతుంది. అయినప్పటికి, ఇది దురుద్దేశముతో యివ్వలేదు. ఆ విధంగా కాకపోయినట్లయితే ఏ వుద్దేశముతో యిచ్చినా తప్పే

లాండ్ ఆక్విజిషన్ ఆక్టులో మార్పులు తీసుకురావలయునన్నారు. గౌ. సభ్యులకు దీనిని గురించి తెలియదేమో మొత్తం ఇండియాకు అంతటికీ సంబంధించి ఒకే యాక్టు యిది. స్టేట్ ఆక్టు వున్నది కాని, అది యిప్పుడు మనకు వర్తించదు. సెంట్రల్ ఆక్టు మాత్రమే వర్తిస్తుంది. దానిని ఆమెండు చేయడం మా చేతుల్లో లేదు. అది సెంటర్ చేయవలసినయున్నది. అది అవసరమనుకుంటే ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిజేస్తున్నాను.

తరువాత, నిప్పంటుకున్న యిళ్ళకు సంబంధించి యిప్పుడు వున్న నియమములను మార్చవలయుననన్నారు ఇన్‌స్యూర్ చేసే పద్ధతి ప్రవేశపెట్టవలయునన్నారు ఆ విషయం నాకు అర్థం కాలేదు. అందరి యిళ్ళకు ప్రభుత్వం డబ్బు యిచ్చి ఇన్‌స్యూర్ చేయించవలయునని వారి ఉద్దేశమా, లేక ఎవరి యింటిని వారే తమ డబ్బుతో చేయించుకొనవలయుననా? ఒకవేళ వారి ఉద్దేశం ప్రభుత్వమే ప్రతి యింటికి డబ్బుయిచ్చి యిన్‌స్యూర్ చేయించవలయునని అయినట్లయితే అది సాధ్యమయ్యే విషయం కాదని మనవిజేస్తున్నాను వారంతట వారే ఇన్‌స్యూర్ చేయించుకొనుటకు నిశ్చయించిన, అందుకు ప్రభుత్వము యొక్క అనుమతిగాని ఆజ్ఞగాని అవసరం లేదు. వారు స్వయముగా చేయించుకొనవచ్చును. అంతేగాక, యీ విషయములో గౌ సభ్యులు ఎంత పాటుపడితే అంత లాభముంటుందని మనవిజేస్తున్నాను తమతమ నియోజకవర్గములలో వారు వెళ్ళి భీమా చేయడము వలన కలిగెడి వుపయోగమును ప్రచారముచేసిన లాభకరముగా వుండును. ప్రభుత్వం యిప్పుడు ఎంత పెద్ద యిల్లుకాలినా 80 రూపాయలు యిస్తుంది అది చాలదని కొందరు ఆక్షేపిస్తున్నారు 80 కాక పోతే దానిని 60 చేస్తారు కాని ఆరునూర్లు నష్టము కలిగితే అరవై రూపాయిలు ఏమి సహాయమును చేస్తాయి, ఏమి పరిహారం కలుగుతుంది వారు గనుక ఇన్‌స్యూర్ చేసినట్లయితే ఎంత నష్టము కలిగితే అంత వస్తుంది. అందు వలన వారావిధంగా చెయడానికి గౌ సభ్యులు ప్రోత్సహించడం చాల అవసమని, ఆపని ప్రభుత్వముకంటే గౌ సభ్యులే చక్కగా నెరవేర్చగలరని నేను వారికి మనవిజేస్తూ, ఆవిధంగా చేయవలసిందిగా కోరుతున్నాను నేను ఆమధ్య శ్రీకాకుళం ప్రాంతమునకు పర్యటనకు వెళ్ళినప్పుడు నాకు అక్కడ అన్నీ గడ్డియిళ్ళే కనబడినవి. పెద్దవి, చిన్నవి అన్నీ గడ్డియిళ్ళే నాకు ఆశ్చర్యం కలిగింది వారందరూ బీదవాళ్ళే మోనమనుకున్నాను కాని అందులో శ్రీమంతులు, వర్తకులు మొదలైనవారంతా వున్నట్లు నేను అక్కడివారిని పిలిచి అడిగితే చెప్పారు. ఎందుకని అడిగితే 'మాకు ఆచారం లేదు', కవిలి యిళ్లుగాని, డాబాయిళ్లుగాని కట్టుకుంటే లక్ష్మి పోతుందట అవి కాలిపోతున్నప్పటికి లక్ష్మి వారివద్ద వుంటుందట. డాబాయిళ్ళు కట్టుకుంటే అవి కాలకపోయినప్పటికి లక్ష్మివారివద్దనుండి పారిపోతుందట. వారికి మూఢవిశ్వాసము వున్నట్లుగా నాకు కనబడినది స్థితిమంతులైనప్పటికి వారు తాత ముత్తాతలనుండి వస్తున్న పూరియిళ్లే కట్టుకుంటున్నారు. గాని డాబాయిళ్ళు కట్టుకొనడం లేదు. గౌరవసభ్యులు వారి యీ మూఢవిశ్వాసమును తొలగించడానికి ప్రయత్నిస్తే చాల వుపకారమును చేసినవారవుతారని, కనుక అందుకు ప్రయత్నించవలసిందిగాను కోరుతున్నాను.

ఇంకా చాల విషయాలు వున్నాయిగాని, ముఖ్యమైన విషయాలను మాత్రం మవవి జేస్తాను ఎందుకంటే యిప్పటికే చాలా సమయం అయింది ఖామ పరిస్థితులను గురించి చాలామంది గౌరవసభ్యులు మాట్లాడారు ప్రభుత్వం అది చెయ్యలేదు, యిది చెయ్యలేదు, నీళ్ళు లేవు అని చాల తీవ్రంగా మాట్లాడారు దీనికి సంబంధించి యీ రోజుకుకూడ తిండికిలేక చచ్చిపోతున్నామని అప్లికేషన్స్ వస్తున్నవి అది నిజమే గౌరవసభ్యులకు యీ విధంగా బీద ప్రజల గురించిన ఆవేదన వుండడం సంతోషించవలసిన, మెచ్చుకోదగిన విషయం అయితే అందుకు ప్రభుత్వం ఏమీ చేయలేదనడం మాత్రం సరియైనది కాదని మనవి జేస్తున్నాను, గడ్డిలేదని వార్తవచ్చినప్పుడు ప్రభుత్వం గడ్డికొరకు శ్రీశైలం పర్వత ప్రాంతమునుండి 500 టన్నుల గడ్డి తీసుకువచ్చి అనంతపూర్, కడప మొదలగు జిల్లాలకు యివ్వవలసిందిగా ఆర్డర్సు జారీచేసింది కాని, అది కోయక ముందే మంచి వర్షాలు పడి, ప్రతిచోట గడ్డి అవసరం లేకపోయింది మాకు అవసరం లేదు అని ప్రతి జిల్లా కలెక్టరు చెప్పారు అందువలన ఆ 500 టన్నుల గడ్డి తెప్పించవలసిన అవసరం కలుగలేదు ఇంతటితో ప్రభుత్వం ఊపేక్షించిందా, అంటే లేదు వర్షములు తక్కువకావడంవలన ముందుముందు ఖామపరిస్థితులు ఏర్పడవచ్చునని ప్రతి జిల్లాకు మూడు లక్షల రూపాయిలు వివిధ పనులకొరకు ముందుగానే యిచ్చింది ఖామ పరిస్థితులను ఎదుర్కొనడానికి ఆయా ప్రాంతముల అవసరములను గమనించి, ఎక్కడ మైనర్ యిర్రిగేషన్ పనులు అవసరమో, ఎక్కడ మంచినీటికొరకు బావులు త్రవ్వవలసియుంటుందో, పనులు కల్పించవలసినదీ యీ మొదలగునవి గమనించి వాటిని ఖర్చుపెట్టవలసిందిగా సర్వాధికారాలు యిచ్చినాము అనంతపురం, కడప, కర్నూలు యీ ప్రాంతములలో పరిస్థితి చాలా ఘోరముగా నున్నదని చెప్పారు 9 లక్షల రూపాయలు అనంతపురంకు యిచ్చాము, 8 లక్షల రూపాయలు చిత్తూరుకు యిచ్చాము 7 లక్షల రూపాయలు కడపకు యిచ్చాము, 15 లక్షల రూపాయలు కర్నూలుకు యిచ్చాము, ఆరున్నర లక్షలరూపాయలు శ్రీకాకుళంకు యిచ్చాము, ఏడున్నర లక్షల రూపాయిలు నెల్లూరుకు యిచ్చాము, నాలుగున్నర లక్షల రూపాయిలు నల్గొండకు యిచ్చాము, మిగతావాటికి మూడులక్షల రూపాయిల చొప్పున యిచ్చాము. అయినప్పటికి, ఏమీ యివ్వలేదని గౌరవ సభ్యులు చెప్పడం నాకు ఆశ్చర్యం కలిగించింది ఈ మొత్తములను యిచ్చి, 'యింతే, వీటిలో మీ యిష్టంవచ్చినట్లు చేసుకోండి'అని ప్రభుత్వం ఊరుకోలేదు ఇంత యిస్తున్నాం, యింకా ప్రజలను కష్టముల నుంచి కాపాడడానికి యింకా ఏమయినా అవసరములున్నట్లయితే అడగవలసినదిగా కలెక్టర్సును ఆదేశించాము అయితే యిచ్చిన డబ్బు యింకా ఖర్చుకాలేదని వారు తరువాత యింకేమీ

కోరలేదు. ఇప్పుడిప్పుడు రాబీ, ఖాబీ పంటల ఖామములు బయలుదేరుతున్నవి. అందువలన కిస్తులన్నీ మాఫీచేయవలయునని, రిలీఫ్ పనులు చేయవలయునని ఎక్కడ నుండి దరఖాస్తులు వచ్చినా, తక్షణమే కలెక్టర్సుకు పంపిస్తున్నాం, కలెక్టర్సును అడుగుతున్నాము కొన్ని జిల్లాల నుండి కలెక్టర్సు చెబుతున్నారు, ఫలానా ఫలానా గ్రామములలో రిలీఫ్ కావలయును అని రెండు జిల్లాలకు సంబంధించి రిపోర్టు కొరకు ఆడిగాము కొందరు కలెక్టర్సు- అది అతిశయోక్తిగా చెప్పారు, యిప్పుడు యిక్కడ మాకేమీ అక్కరలేదు- అన్నారు. ఎక్కడి నుండి వచ్చినా రిలీఫ్ వర్కును చేస్తున్నాం ఏ అవసరము కలిగినా తెలియజేస్తే ఆ అవసరమును వెంటనే తీర్చుతామని చెప్పామని నేను గౌరవ సభ్యులకు మనవిజేస్తున్నాను

నే నొక్క విషయం చెబుతాను ఖామ పరిస్థితులు వచ్చేవరకు వేచి ఉన్నామా, లేక అంతకుముందుగానే జాగ్రతపడి ఏమైనాచేశామా అనేవిషయం గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను ఇందుకుగాను మేము యిచ్చిన ఆర్డరులు చదివినట్లయితే చాలుననుకుంటాను ఇవి ఉర్దూలో ఉన్నాయి కాబట్టి ఉర్దూలోనే చదువుతాను .

جملہ کلکٹر صاحبان کے پاس سے وصول کے انتظام کا اچھے ہونے کے رپورٹس ہم آئے ہیں۔

అవి బాగా ఉన్నాయో, చెడిపోయినాయో యింకా రిపోర్టు రాలేదు కొందరు కలెక్టరుల నుంచి మాత్రం రిపోర్టులు వచ్చినవి రిపోర్టులు వచ్చినవాటికి సంబంధించి వారు కోరినప్రకారం రిమిషనుగాని, రిలీఫ్ పనులుగాని ఇవ్వవలసిన దని వ్రాశాము రిపోర్టులు ఇంకా రాని జిల్లాలవారికికూడ వారివారి అభిప్రాయం ప్రకారం కిస్తు సస్పెన్షన్‌గాని, రిమిషనుగాని ఇవ్వవలసినదని, ఎక్కడెక్కడ ఏఏ పనులు అవసరమో ఆ పనులు చేయవలసినదని వ్రాస్తూ, సాధ్యమైనంతత్వరలో రిపోర్టు పంపితే ఫైనలు ఆర్డరులు ఇస్తామనికూడ వ్రాశాము పన్నుల సస్పెన్షను గాని, మాఫీగాని— వారు కోరినవిధంగా అమలుచేయుమని, ఫైనలు ఆర్డరు కొరకు వేచివుండవలసిన అవసరంలేదని కూడ వ్రాశాము. వారి బాధ్యత మీద ఆవిధంగా చేయవచ్చునని వ్రాశాము ఎనిమిది దినముల అవధి యిస్తున్నాము. యీ ఎనిమిది దినముల లోపల రిపోర్టువచ్చే ఏర్పాటుచేయమన్నాము రిపోర్టు వచ్చిన తక్షణమే అవసరమైన కార్యాయిచేసి, ఆర్థికమంత్రిగారి, ముఖ్యమంత్రి గారి అంగీకారములు కూడ తీసుకొని తక్షణమే ఆర్డరులు పంపుతామని కూడ వ్రాశాము. ప్రతిసారి వారు కోరినది కాదనకుండ అంగీకరించామని మనవి చేస్తున్నాను.

ఈక పొలిటికల్ సఫరర్స్ గురించి వున్నది వీరికి భూములు చూపించుటలో బీదవారిని భూముల నుంచి తొలగిస్తున్నారన్నారు అటువంటిది ఒక్క ఉదాహరణ కూడ వారెవ్వరూ చూపించలేరని నేను మనవిచేస్తున్నాను. చూపిస్తే, అది ప్రభుత్వ ఉద్దేశానికి, ప్రభుత్వ ఆర్డరుకు వ్యతిరేకంగా జరిగినదని మనవిచేస్తున్నాను ప్రశ్నలకు జవాబు చెప్పే సందర్భములో కూడ నేను చెప్పాను ఇప్పుడు కూడ మనవిచేస్తున్నాను పొలిటికల్ సఫరర్స్‌కు ముందుగా కేటాయిస్తే ఆ భూములలోనికి హరిజనులు పోయి, కబ్జా పెట్టుకుంటే అటువంటి భూముల నుంచి తొలగించాము కాని, ముందుగా హరిజనుల కిచ్చి, వారిని తొలగించి రాజకీయ బాధితులకు యిచ్చిన దెక్కడా లేదు హరిజనులు కబ్జా పెట్టుకుంటే వారిని తొలగించి యివ్వలేదు అక్రమంగా కబ్జా పెట్టుకుంటే అందరికీ యిచ్చేటట్లుగా వెట్ రెండున్నర ఎకరములు, డ్రైభూమి అయితే ఏ ఎకరములు ఉంచి, అంతకంటె ఎక్కువగా వున్న భూమి నుంచి తొలగించి యిచ్చాము కాని పూర్తిగా ఎక్కడా తొలగించలేదు అట్లా ఎక్కడా జరగలేదు జరిగితే అది తప్పు. ఆ తప్పు జరిగితే సరిదిద్దడానికి నేను యిప్పుడుకూడ సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను

శ్రీ వేముల కూర్మయ్య దెందులూరులో 11 సంవత్సరాల నుంచి ఒకరు భూమిని సాగుచేసుకొంటున్నారు శ్రీ రంగారెడ్డిగారు, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, శ్రీ సంజీవయ్యగారు కలిసి పొలిటికల్ సఫరర్స్‌కు ఆల్టర్‌నేటివ్‌గా భూమిని చూపించమనిచెప్పి డిసైడ్ చేశారు కాని, ఆ తరవాత, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు మంత్రివర్గంలోనికి వచ్చిన తరువాత ఆ డెసిషను మార్చి తిరిగి పొలిటికల్ సఫరర్‌కు యిచ్చారు. మరి, దానిని ఎందుకు మార్చారు? ఇది వారు చెప్పినదానికి వ్యతిరేకంగా ఉన్నదా, లేదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి. దీనికి అనుకూలంగానే చేశాము. ముందుగా పొలిటికల్ సఫరరుకు కేటాయించాము. ఆయన కబ్జా పెట్టలేదు, హరిజనులు పోయి కబ్జా పెట్టారు. పొలిటికల్ సఫరర్సుకు కేటాయించాము, పట్టాకూడ అయినది, మీకు యివ్వము అని హరిజనులకు చెప్పడం జరిగినది. వారు హైకోర్టుకుపోయి రిట్ వేశారు అది అన్యాయమని హైకోర్టుకూడ ఆ రిట్‌ను కొట్టేసింది. తరువాత మళ్ళాపోయి కబ్జా చేస్తుండే సందర్భంలో కేసు నాదగ్గరకు వచ్చింది. అప్పుడు నేను, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు అక్కడకు వెళ్ళి విషయాలు తెలుసుకున్నాము. హరిజనులు రాజకీయబాధితులకు యిచ్చి, పట్టాకూడ అయిన తరువాత ఆక్రమించడం, కబ్జా పెట్టడం చాల అక్రమం. హైకోర్టుకుపోతే హైకోర్టుకూడ కొట్టేసింది. మళ్లా వారికివ్వాలంటే యిచ్చే

అవకాశంలేదు మేము చాల న్యాయంగానే చేశామని మనవిచేస్తున్నాను నేను మొట్టమొదటనే చెప్పాను ముందు పొలిటికల్ సఫరరుకు యిచ్చిన తరువాత, ఆయన కబ్జా పెట్టకముందు, వీరు పోయి కబ్జా పెట్టినట్లయితే తొలగించామని మనవిచేశాను.

శ్రీ వి కూర్మయ్య మంత్రిగారు ఫాక్ట్స్‌ను మిస్‌రిప్రజెంటు చేస్తున్నారు ఇది బహుశః సభ ప్రివిలెజెస్ క్రిందకు వస్తుందనుకొంటాను హైకోర్టు త్రోసి వేసిందన్నారు, అది తప్పు. ప్రభుత్వం యిస్తే మాకు సంబంధంలేదని హైకోర్టు వారు అన్నారు మద్రాసు ప్రభుత్వం 1949 లో యిచ్చింది 1958 లో రివైజ్డ్ పాలసీక్రింద డిప్యూటీ కలెక్టరుకు అధికారం యిస్తే దానిమీద అప్పీల్ వచ్చింది అది రైజ్ఞనని యీ ప్రభుత్వం, యీ మంత్రిగారే వారికి యిచ్చారు ఇచ్చిన తరువాత, కొత్తమంత్రివర్గం వచ్చిన తరువాత తిరిగి రాజకీయబాధితుల కిచ్చారు మంత్రిగారు ఫాక్ట్సును తప్పుగా ఇస్తున్నారు బహుశః యిది ప్రివిలెజెస్ క్రిందకు వస్తుందనుకుంటాను మీరు దీనిని గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. యల్లమందారెడ్డి అధ్యక్షా,.....

శ్రీ కె వి రంగారెడ్డి నేను వారికి సమాధానం చెప్పాలి ఈ కేసులో చాలమంది వచ్చి చెప్పారు నేను సమగ్రంగా విచారించాను నేను యదార్థ విషయం చెబుతున్నాను వారికేమైనా సందేహంవుంటే మా ఆఫీసుకు వస్తే file తెప్పించి చెబుతాను. తప్పువుంటే దిద్దడానికి నేను యీవేళకూడ సిద్ధంగా ఉన్నాను అందులో ఏమీ తప్పులేదు

శ్రీ జి యల్లమందారెడ్డి On a Point of information, Sir...

శ్రీ ఎన్ పి చంగల్రాయనాయుడు On a Point of Order, Sir, మంత్రిగారు మాట్లాడేటప్పుడు ఒక్క అయిదునిమిషాలైనా మాట్లాడనీయకుండా ప్రతివారు అడ్డంపడుతూంటే ఎట్లా? ఇది అసెంబ్లీ అనిపించుకుంటుందా? అసెంబ్లీ డెకోరమ్, డిసెన్సీ maintain చేస్తూ, జరిగినట్లయితే బాగుంటుంది మరి—

మిస్టర్ చైర్మన్: Please sit down. మంత్రిగారు yield అయితే ఎవరైనా మాట్లాడవచ్చు వారు yield అవుతున్నారుకాబట్టి మాట్లాడుతున్నారు. Only when a point of order is raised, the Minister has to sit and then the Member has to explain his point.

శ్రీ జి. యల్లమందారెడ్డి : On a point of order, Sir, ఇతరులక్రింద నమోదయిన భూములను తొలగించి రాజకీయబాధితుల కివ్వడంలేదన్నారు. అటువంటివారెవ్వరినీ తొలగించలేదన్నారు I take that point from the Hon Minister. కాని, అట్లా చేసినట్లు కాగితాలద్వారా అడంగులద్వారా బుజువుచేసినట్లయితే ఆ ఆర్డరును revert చేయడానికి మంత్రిగారు తయారుగా ఉన్నారా ? Facts మాత్రం misrepresent చేయవద్దని చెబుతున్నాను. I am prepared to prove so many cases హరిజనులక్రింద కబ్జావున్న భూము లను రాజకీయబాధితులకోసం—

శ్రీమతి సి అమ్మన్నరాజా : ఏదోవిధంగా అవకాశం తీసుకొని మాట్లా డడం న్యాయమేనా ?

శ్రీ జి. యల్లమందారెడ్డి : I know it. మంత్రిగారు సత్యదూరమైన విషయాలు యీ Houseలో చెప్పినప్పుడు తప్పకుండా point of order వస్తుంది. I am prepared to prove Whether the Minister is prepared to accept that challenge ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : దీంట్లో point of order ఏమీలేదు. కేసులో న్యాయం చేస్తారా లేదా అని కేసునుగురించి రావచ్చు చెప్పవచ్చు. అదంతా point of order కాదు. ఇంకో ఆక్షేపణ ఏమిచేశారంటే పొలిటికల్ సఫరర్‌కి దూరం భూమి యిస్తారు, న్యాయమైనవిషయం కాదన్నారు వారు చూపించిన భూమి యిచ్చేదానికి యోగ్యంగా ఉంటే తప్పకుండా యిస్తున్నాం అక్కడ భూమి లేకుంటే దూరంనుంచి భూమి ఇక్కడకు తేవడానికి ప్రభుత్వానికి సాధ్యం కాదని మనవిచేస్తున్నాను దూరం యివ్వడంలో పూర్వం నిబంధనలప్రకారం నిరుపయోగంగా ఉండేది సొంత నేద్యంచేస్తే ఉంటుంది, లేకపోతే ఉండదు అనే కండిషన్ ఉంది. అమ్ముకోకూడదనే కండిషన్ ఉంది అది కొంచెం కఠిన మైన విషయమే ఇచ్చికూడా యివ్వనిదానితో సమానం అందుచేత అమ్ముకో వచ్చు, కౌలుకు యివ్వవచ్చుననేవిధముగా పాతకండిషన్సు తీసిపారేసి సౌకర్యం కలుగజేశాము కనుక దూరంగా ఉంటే తీసుకోకుండా విడచిపెట్టండి. "మీ" గ్రామంలో ఉంటే తప్పకుండా యిస్తాం. భూమి లేకున్నప్పుడు వారు ఉండే గ్రామంలో యివ్వాలంటే సాధ్యంకాదు ఒక హరిజన పొలిటికల్ సఫరర్ గురించి ప్రశ్నకూడా వేశారు. వివరాలు చెప్పాను. ఆ భూమిఉన్న గ్రామం ఎస్టేటు గ్రామం ప్రభుత్వస్వాధీనం కాలేదు, భూమి యిచ్చే అవకాశం లేకపో యింది, అయిన తరువాత యిస్తామని ప్రత్యుత్తరం చెప్పాను. మళ్ళీ అదే విషయం ఆక్షేపించినారు. దానికి అదే ప్రత్యుత్తరం అని మనవిచేస్తున్నాను.

పటేల్ పట్వారీ వతన్లను రద్దుచేయాలని కొంతమంది చెప్పారు రద్దుచేయవద్దు అని కొంతమంది చెప్పారు. రెండు versions వచ్చినాయి తెలంగాణా ప్రభుత్వం ఉన్నప్పుడు రద్దుచేయవలెననే బిల్లు సిద్ధంచేసినారు అది అట్లాగే ఉండిపోయింది. శాసనసభలో ప్రవేశపెట్టలేదు బిల్లు చేసినప్పుడు చివరకు వతనుదారీ శిస్టం బదులు వారికి ముందు యేమి చేయాలనే ప్రశ్న వచ్చినప్పుడు కంరం పట్టింది ఆంధ్రలో ఒక గ్రామానికి 70 వేల రూపాయలు, 80 వేల రూపాయలు, లక్ష రూపాయలు ఆదాయం ఉంది కాని తెలంగాణా దరిద్ర ప్రాంతం కాబట్టి గ్రామానికి వేయి, 500 లేక 400, రెండువేలు, లేక నాలుగు వేలు ఆదాయం వస్తే నే ఘనమైనగ్రామం అవుతున్నది అయితే వతనుదారీ శిస్టం తీసివేసిన తరువాత కనీసం III గ్రేడు క్లర్కుకి యిచ్చినవేతనం యివ్వవలసి వస్తోంది. దానితో తలారీలకు, నేతుసిందీలకు, వెట్టీలకు లెక్కలు పెడితే మాభూమి ఆదాయం అంతా వీరికి జీతాలకే సరిపోతుందే అని లెక్కలు వచ్చినాయి యేమి చేయాలనే విషయం పరిష్కారంచేయలేకుండా వచ్చినాం అయితే మూడురూపాయలు దొరికిన గ్రామాలలో ఉద్యోగం నిర్వర్తిస్తున్నవారిని తీసివేసిన తరువాత అటువంటి అవకాశం ఉండదనే విషయం గౌరవసభ్యులు గమనించాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంలోని ఏ డిపార్టుమెంటులోనూ వారసత్వం ఉండదనే సూత్రంమీద సుప్రింకోర్టు మొన్న తీర్మానం చేసినది. ఎనిమిది సంవత్సరాలక్రింద నే ఆ అభిప్రాయానికి వచ్చి బిల్లు సిద్ధంచేసినాము బిల్లుయిప్పటికికూడా ప్రతిఫలం సమస్య పరిష్కారం కాకపోవడంవల్ల అట్లానే ఉండిపోయింది. అనేకమైన పన్నులు వచ్చినాయి. అప్పటికి యిప్పటికీ చాలా ఆదాయం పెరిగింది. బడ్జెటు మొదటి ఉపన్యాసంలో బాగా చెప్పినారు. ముందు 22 కోట్లు ఉండేది ఇప్పుడు 85 కోట్ల రూపాయలైనది. నిజమే ఇప్పుడు భూమి ఆదాయం అంతవరకూ గ్రామోద్యోగులకు ఇచ్చినా గాని యితర ఆదాయం ఉంటుందని ప్రభుత్వం నిశ్చయ అభిప్రాయానికి వచ్చి అది రద్దు చేయడానికి సిద్ధంగా ఉంది ప్రభుత్వం రద్దు చేయవలెనా లేదా అనే ప్రశ్న లేదు సుప్రీం కోర్టువారు కాన్‌స్టిట్యూషనుకే వ్యతిరేకమని తీర్మానం అయినప్పుడు తప్పకుండా రద్దు అవుతారు కనుక ప్రతిఫలం యివ్వవలెనా, లేదా? తెలంగాణాలో ఒక విధమైన వతన్‌దారీ విధానం, ఆంధ్రలో ఒక విధమైన విధానం ఉంది. మూడు నాలుగు రూపాయలు దొరికినా సొంతనాత్తుగా ఉండి, ఉద్యోగాన్ని నెరవేర్చినదానికి ప్రతిఫలంగా ఉంది కనుక ఉద్యోగం నెరవేర్చిన దానిని రద్దుచేస్తే సొంతంగా ఉన్నదానికి ప్రతిఫలం యివ్వవలెనా లేదా అనే విషయాలున్నవి, కాబట్టి **Law Department** అభిప్రాయంకోరకు పంపిం చాము అభిప్రాయము వచ్చినప్పుడు తెలంగాణాలో ఉన్నవారు వారి దృష్టిలో లేరు ఎందుకంటే 'లా' డిపార్టుమెంటు శక్రటరీ ఆంధ్రావాడు కనుక తెలి

యదు. తెలియకుంటే మళ్ళా యీ విషయాలన్నీ స్పష్టంగా తెలిపి దీనిని దృష్టి యందుంచుకొని అభిప్రాయం యివ్వమని పంపాము వచ్చినతరువాత దానిమీద చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను పన్నులు ఎక్కువ అన్నారు. తెలంగాణా సభ్యులు తెలంగాణాలో ఎక్కువ, ఆంధ్రలో తక్కువ అన్నారు. ఆంధ్రసభ్యులు మాత్రం యీ విషయంలో మౌనం వహించినారు నిజంగా చూస్తే తెలంగాణాలో ఆంధ్రలో రెండింతలుకంటె ఎక్కువ పన్నులున్నాయి. ఇప్పుడు పన్నులు పెంచించవచ్చునా లేదా అనే సమస్య వచ్చినప్పుడు పన్నులు సమానంగా చేసి పెంచించే సమస్య విచారిస్తే బాగుంటుంది తెలంగాణావరకు 22 రూపాయలు సగటున ఆంధ్రలో 11 రూపాయలు ఉంది. ఒక రూపాయకు అర్ధ రూపాయ పెంచే సమయం వచ్చినప్పుడు తెలంగాణాకు 33 రూపాయలు ఆంధ్రకు 16-8-0 అవుతుంది ఈ విషయాలన్నీ చూసి అనంతరామన్ కమిటీని నియమించినారు మొట్టమొదట ఆంధ్ర, తెలంగాణాకు సమానంగా శిస్తులు నిర్ణయించి ఎక్కువ రావలసి వచ్చినప్పుడు ఆంధ్రకు తెలంగాణాకు సమానంగా పెంచించవలె అనే ఉద్దేశ్యముతోనే కమిటీని నియమించినారు కమిటీ రిపోర్టు వచ్చింది గౌరవసభ్యులకు అందజేయబడినది వారు చదివే ఉంటారు. అయితే దానిమీద ఒక సబ్-కమిటీ వేసినారు, దానిని పరిశీలించి రిపోర్టు యివ్వమని. వారు పరిశీలించి రిపోర్టు యిచ్చినారు దాని ప్రకారం బిల్లు తేవలసి ఉంది అది ఆక్టు చేస్తే అమలు అవుతుంది కాని అంతవరకు అమలు అయే అవకాశం లేదు బిల్లు కూడా సిద్ధంగానే ఉంది అది గౌరవసభ్యుల ఎదుటకు వస్తుంది. గౌరవ సభ్యులు అంగీకరించిన తరువాత దాని ప్రకారం అమలుజరుపుతారు. ఎన్నికల తరువాత వరకు పోవచ్చు. కొన్ని విషయాలలో చిక్కులున్నాయి వాని విషయం ఆలోచిస్తున్నారు ధారాలు సమానం కావాలని ప్రభుత్వానికి, గౌరవసభ్యులకు, ప్రత్యేకంగా తెలంగాణాసభ్యులకు తొందరగా ఉన్న విషయం నేను మీకు మనవిచేస్తున్నాను. అదితప్పకుండా చేస్తేనే సమానంగా ఒక స్టేట్‌లో ఉండగలుగుతాం నాసిరకం భూమికి 22 రూపాయలు, బాగా నీళ్ళు వచ్చే డెల్టా భూమికి 10రూపాయలు పెట్టడం హాస్యాస్పదంగా ఉంది. పీరికి తగ్గించ డమో, వారికి పెంచించడమో ఏదో రకంగా సమానత్వం రావలసిన అవసరం ఉంది ఈ విషయం ప్రభుత్వం అంగీకరించిందని మనవిచేస్తున్నాను

శ్రీ జి. వీరయ్య : తెలంగాణాలో దివానీ గ్రామాలకంటె జాగీరు గ్రామాలలో ఎకరానికి 40-50 వరకు ఉందని ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : వారు ప్రశ్నలలో అనేకసార్లు అడిగారు, మరల చెబుతాను. ఏమిచేశామంటే జాగీర్లు అబాలిష్ అవుతూనే జాగీర్లలో శిస్తులు

రూపాయికి 0-4-0 తగ్గించవలసిందని చెప్పాం. సర్వే సెటిల్మెంటు అయి తిరిగి పన్నులు విధించేవరకు తగ్గించవలసినది అన్నాం సర్వే సెటిల్మెంటు అవుతున్నది ఇప్పుడే సంఖ్య చూశాను. 8590 సెటిల్మెంటు అయిపోయింది ఇంక 100 కి మించి మిగలలేదు అవి కూడా కొద్ది రోజులలో అయిపోతాయి. సెటిల్మెంటు అయిన తరువాత ధారాలు ఎప్పటివరకు వినిపించరో అప్పటివరకు రూపాయికి 0-4-0 తక్కువ వసూలుచేస్తారు ధారాలు వినిపించిన తరువాత ధారాల ప్రకారం తీసుకుంటాం ఈ విధముగా పరిష్కారం అయిపోతుంది దాని విషయం ఆక్షేపించే అవకాశం లేదని మనవిచేస్తున్నాను

శ్రీ జి పీరయ్య నరసాపురం పాయిగా గ్రామాలలో ఏక్ ఫసలీ ఆబీ భూమికి ధారా ఎక్కువ చేస్తున్నారు ఎందుచేత ?

శ్రీ కె. వి. రంగారెడ్డి. ఎక్కువ ఎక్కడా చేయడం లేదు సర్వే సెటల్ మెంటువరకు రూపాయికి 0-4-0 తక్కువ తీసుకోమన్నాం సర్వే సెటల్ మెంటు అయి ఎక్కువైతే తక్కువ తీసుకుంటే ఉండవచ్చు కాని అది లేకుండా తీసుకోడానికి అధికారం లేదు. తీసుకుంటే అది తప్పు. వారు వస్తే రద్దుకొరకు ఆర్డరు పంపిస్తాం. ఇంకా ఏమయినా భోగట్టా కావలిస్తే ప్రశ్న వేస్తే జవాబు తెప్పిస్తాను Cash crop మీద తీసివేయమన్నారు రెండింటిమీద మాత్రం మూడు సంవత్సరాలకు ఒక తూరి యిదివరకే తీశాము. అది ఈ సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలవరకు తీసివేయబడుతుంది- వేరుశెనగ, ప్రత్తి మీద మిగతా దానిమీద తీసివేయలేదు

ఒకవైపున గౌరవ సభ్యులు పన్నులు పెంచించవద్దని అంటున్నారు. ఇంకొక వైపున మాకు చెరువులు లేవు, మాకు సలకలు లేవు, మాకు కాల్వలు లేవు, మాకు రిలీఫ్ వర్క్స్ లేవు అని అంటారు రెండు పరస్పర విరుద్ధమైన మాటలు చెపితే ఏ విధంగా ఆచరణలో పెడతారనేది దృష్టియందుంచుకొని చెప్పవలెనని మనవిచేస్తున్నాను. పన్నుల రూపకముగా వచ్చే డబ్బు అంతకూ సరిపోకుంటే ప్రభుత్వం డబ్బు ఎక్కడనుంచి తీసుకుని వస్తుంది. ప్రభుత్వము దగ్గర మంత్రము వుందా, తంత్రము వుందా అనేది గౌ సభ్యులు గుర్తించాలని మనవిచేస్తున్నాను ఏ పన్నులు వేసినప్పటికి చట్టం అవుతుంది. గౌ. సభ్యుల అందరి అంగీకారం అయిన తరువాతనే అది అమలులోకి వస్తుంది. అప్పుడు గౌ. సభ్యులు కావలసినంత ఆక్షేపణలు చేయవచ్చు రు 10 ల లోపు మాల్ గుజారీ మాఫ్ చేయాలని చెప్పారు. ప్రకాశంపంతులుగారి కాలములో అట్లా ఆర్డర్సు అయినవని అన్నారు. ఆర్డర్సు అయినవి గాని, అది అమలులోకి రాలేదు ఎందుకు అమలులోకిరాలేదో తెలుసుకొంటే ప్రశ్న వేయకుండేవారు.

ఆ విధముగా చేసినట్లయితే అంథేరి నగరు రాజ్యము అయిపోతుంది ఒక వైపున పెద్ద భూస్వాములు వద్దు, చిన్న భూస్వాములు చిన్న ముక్కలు చేయండి అంటున్నారు రెండవ వైపున చిన్న భూస్వాములకు పన్ను మాఫ్ చేయండని అంటున్నారు. చిన్నముక్కలు చేయమనకున్నా మనం పెట్టిన సీలింగువల్ల చిన్న ముక్కలు అయిపోతాయి. 5 గురు కొడుకులు కల్గిన కుటుంబం వుంటే వారికి వున్న 27 ఎకరాలు పంచుకొంటే వారంతా రు. 10 ల లోపు పన్ను కట్టేవారు గానే వుంటారు. ఒక్క generation లోనే రు. 10 లు లోపు రైతుగా వస్తాడు. దాని తరువాత గా. సభ్యుల సిద్ధాంతం ప్రకారం మాఫ్ చేసినట్లయితే ఇది ప్రభుత్వ మనిపించుకొంటుందా లేక అంథేరి నగరాలేక రోషి నగరా ? ఏమి నగర్ అవుతుందో, వీరంతా ఎక్కడ వుంటారో, అసెంబ్లీ వుంటుందా, వీరంతా మాట్లాడే అవకాశం వుంటుందా, ఇవన్నీ ఆలోచించాలి ఆచరణయోగ్యమైనవనుకొని మనము ప్రశ్నించాలి కాని ఆచరణయోగ్యము కాని సలహాలు చేసినారు అది నాకు మాత్రము చాల ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. రు 10 ల లోపు భూమిశిస్తు మాఫ్ చేయాలని సంకల్పము చేశారు మాఫ్ చేయలేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు అక్షేపణ తెలియచేశారు, అమలులోకి తేవద్దని చెప్పారు. ఆ విషయము తెలుసుకోవలసినదని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ అన్ని గ్రామాలకు కావాలని అంటున్నారు. సాధ్యమయినంత తొందరలో ప్రతి గ్రామానికి సప్లయిచేసి మన రాష్ట్రాన్ని వైకుంఠముగా మార్చాలని వైకుంఠములో వున్న సౌకర్యాలన్నీ కలుగచేయాలని తొందరపడుతోంది మన ప్రభుత్వము. దానికి ఎంత డబ్బు కావాలో ఆలోచించాలి. విపరీతముగా డబ్బు కావలసివుంటుంది ఇతర పనులన్నింటికంటె, ఎలక్ట్రిసిటీకి ఎక్కువ డబ్బు కావలసివుంటుంది. సగటున ఒక్కొక గ్రామానికి ఒక లక్ష రూపాయలు కావలసివుంటుందని చెప్పారు. ఈ ప్రశ్న వచ్చిన తరువాత డిపార్టుమెంటును విచారించాను లక్ష కాదు కొంచెం తక్కువే అవుతుందని చెప్పారు. ఏమయినా మొత్తము మీద చాల డబ్బు కావలసివుంటుంది మన గౌరవసభ్యులు ప్రజలందరికి ఉత్సాహం కల్పించి సరిగా పన్నులు ఇవ్వడానికి ప్రయత్నము చేయవలసి వుంటుంది పన్నులు ఎంత తొందరగా యిస్తే అంత తొందరగా electricity supply అవుతుందని వారికి మనవి చేస్తున్నాను. జాయింటు పట్టాదారులున్నారని అన్నారు. నాకు తెలిసినంతవరకు జాయింటు పట్టాలున్నవారు వారి పట్టాలను విడితీయమని అప్లికేషన్లు పెట్టుకొంటే తక్షణమే విడతీస్తాము. ప్రభుత్వము జాయింటు పట్టాలను విడతీయలేదని అంటున్నారు. అది నా కర్థము కాలేదు. నేను ఆంధ్ర ఉద్యోగులను అడిగాను ఏమిటిది. తెలంగాణాలో ఈ సమస్యలేదు అని అడిగాను. జాయింటు పట్టావుంటే వారికి సరిపడనపుడు వారే వస్తారు.

"అయ్యా మాకు, మా అన్నకు సరిపడడంలేదు మా పట్టాను వేరుచేయండి" అని అప్లికేషన్ పెట్టుకొంటే వెంటనే వేరుచేస్తాము జాయింటు పట్టాను విడతీయాలంటే కొంచెము ఖర్చు అవుతుంది. అది ప్రభుత్వము నెత్తినవేసుకొని వేరుచేయాలనే ఉద్దేశముతో వారు అంటున్నారు అంతకంటే ఏమీలేదని అంధ్ర ఉద్యోగులను అడిగితే చెప్పారు అది నిజముగానే కనపడింది ఎన్నివనులు ప్రభుత్వం నెత్తిమీద పెడతారండి, భోజనంచేసినా జీర్ణకోశం అరిగించడంలేదు. ప్రభుత్వంవచ్చి అరిగించవలసినదని అంటే ఎంత హాస్యాస్పదమో ఆలోచించండి. ఆంధ్రలో ఎవరు జాయింటు పట్టాలు విడతీయించుకోవాలని అనుకుంటున్నారో వారిని నాదగ్గరకు తీసుకునిరండి. వారం రోజులలో విడతీసి వేరువేరు పట్టాలు ఇప్పిస్తాను ఇద్ద రన్నదమ్ములువుంటారు వారివద్దకు ప్రభుత్వ సిబ్బంది పోవాలి విచారణచేయాలి. మీకు ఎంత భూమివుంది, మీకు ఎంత భూమివుందని విచారించాలి నాకు 5 ఎకరాలువుందని అన్న అంటాడు, నాకు 10 ఎకరాలు వుందని తమ్ముడు అంటాడు అన్నఅంటాడు కదా, నాకు 20 ఎకరాలు వుంది వానికి 5 ఎకరాలు అంటాడు. దానిమీద ఆవివాదం పరిష్కారం చేయవలసి వుంటుంది. ప్రతి వివాదం ఈ విధముగా ప్రభుత్వము నెత్తిన వేయకుండా ప్రజలే తమ పనులను చేసుకోవలెనని మనవి చేస్తున్నాను. ప్రజలవల్ల నెరవేరని పనులు ప్రభుత్వము తప్పకుండా చేయడానికి సిద్ధముగా వుందని మనవి చేస్తున్నాను. డెప్యూటీ కలెక్టర్లను తీసివేయాలని అన్నారు కొందరు తీసివేయాలని, కొందరు వద్దని అంటున్నారు. నా అనుభవంమాత్రం వేరేవిధముగా వుంది నైజాము కాలములో ముందు నలుగురు కమీషనర్లువుండేవారు వారి పరిపాలన మంచిగా లేదని బోర్డ్సు పెట్టారు. 3, 4 సంవత్సరాలు జరిగిన తరువాత అది బాగాలేదని 4 కమిషనర్ల బదులు ఇద్దరు కమీషనర్లను పెట్టారు తెలంగాణాకు ఒకటి, మహారాష్ట్ర, కర్నాటకకుకలిపి ఒకటి పెట్టారు అదికూడ 2, 3 సంవత్సరాలు పరిపాలన జరిగింది ఆ పరిపాలన బాగాలేదని మరల బోర్డ్సు పెట్టారు దీని అనుభవం చెడ్డది, దీని అనుభవంచెడ్డది అని గందరగోళం అవుతూ వుండగానే నైజాము ప్రభుత్వము అంతరించినది. మన ప్రభుత్వము వచ్చినది. ఇప్పుడు బోర్డు వుంది రెవెన్యూ బోర్డు లేనిచోట్ల పరిపాలన ఎట్లా వుంది. ఉన్నచోట్ల పరిపాలన ఎట్లా వుంది. అని పరిశీలించి ఒక రిపోర్టును ఇవ్వమని చీఫ్ సెక్రటరిని నియమించాము. విచారించి రిపోర్టు పంపారు. ఆ రిపోర్టు పరిశీలనలో వుంది. ఏది మంచిదైతే అది పరిష్కారమవుతుంది ఎస్టేట్సు ఏవైతే తీసుకొన్నారో అవి **settlement** చేయలేదని, సర్వేచేయలేదని అన్నారు. అది సరియైనది కాదు. మొత్తము 10689 ఎస్టేట్సు గ్రామాలు తీసుకొన్నారు అందులో 10629 గ్రామాలు సర్వే అయినవి. 60 గ్రామాలు మిగిలివున్నవి.

అవికూడ 6 నెలలలో అవుతాయని ఉద్యోగులు చెప్పారు తీసుకొన్న 10629 గ్రామాలలోను 6,603 గ్రామాలు settlement అయిపోయినవి 4,026 గ్రామాలు settlement కావలసివున్నవి. దానికి 2 సంవత్సరాలు పడుతుంది ఈ విధముగా సర్వే ఈ సంవత్సరం సమాప్తమవుతుంది. Settlement 2 సంవత్సరాలలో సమాప్తమవుతుంది చాల తీవ్రమైనవని జరుగుతోందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

ముఖ్యమైన విషయం ఈనాముల రద్దుచట్టం అయింది కాని పట్టాలు ఎవరికి ఇవ్వాలని అనేది పరిష్కారం కాలేదు. అందువల్ల కౌలుదార్లు తొలగింపబడుతున్నారని తెలంగాణాలో చెబుతున్నారు ఆంధ్రలో ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టు ప్రకారం అన్ని ఈనాం గ్రామాలు రద్దుకాలేదు అందువల్ల ఈనాం గ్రామాలలోని రైతులు తొలగింపబడుతున్నారని ఆంధ్రులు చెబుతున్నారు. రెండూ నిజమే తొలంగాణాలో ఒక చట్టం చేశాము. దానిలో ఒక సెక్షన్‌లో పర్మనల్ కల్టివేషన్ కొరకు కొంత భూమి తీసికోవచ్చు అని పెట్టాము. దానిని అంగీకారం కొరకు పంపితే మీరు ఆ సెక్షన్ తీసివేస్తేనే మేము అంగీకరిస్తాము. లేకపోతే బీదలకు నష్టం కల్గుతుందని చెప్పి అంగీకరించలేదు అసంబ్లీ అంగీకరించినప్పటికీ వారు అంగీకరించలేదు కాబట్టి అది వృథా అయింది. అందుకు మళ్ళీ యింకోచట్టం చేయవలసివుంది. ఆంధ్రలో ఎబాలిషన్ యాక్టు చేశాక దానికి నాలుగైదుసార్లు ఎమెండుమెంట్స్ చేశాక కొన్ని ఈనాం గ్రామాలుపోయాయి. చట్టం చేసినపద్ధతి చూస్తే ఆంధ్రకంటే తెలంగాణాలో ఎంతో అభివృద్ధి కన్పించింది. మా చట్టంవల్ల అన్నీ రద్దుఅయి సులభంగా ప్రతిఫలం లభిస్తుంది అక్కడ ఎస్టేట్స్ ఎన్నోవిధాల విభజించి ఎన్నో చిక్కులు కల్గించారు. ఇంకా ఎన్నో abolish కాకుండా వున్నాయి. 10 వేల ఎకరాల గ్రామంలో 5 ఎకరాలు ఈనాంకు ఎవరికైనా ఇస్తే అది estate కాదట. 5 ఎకరాలు యింకోరి వద్ద వుంది కనుక ఆ estate రద్దుకాదని చెప్పారు. అది ఆశ్చర్యంగా వుంది ఆంధ్రా తెలంగాణా ఎబాలిషన్ యాక్టు ఒకటి కావాలని బిల్లు సిద్ధం చేశాము ఆ బిల్లువల్ల ఇంతవరకు రద్దు కానివన్నీ రద్దు అవుతాయి. ఆ బిల్లును ప్రవేశపెట్టటానికి ప్రయత్నిస్తున్నాము. దానివల్ల తొలగింపులన్నీ పోతాయని మనవిచేస్తున్నాను. పంచాయితిసమితులకు, జిల్లా పరిషత్తులకే సర్వాధికారాలు ఇవ్వాలని ఒకవైపు చెప్పారు. మరొకవైపు తహసిల్ కచేరీలు, జిల్లా కచేరీలు, కాంగ్రెసువాయకుల కచేరీలయ్యాయని చెప్పారు వారు అలా ఎలా చెప్పారో వాకు అర్థంకావటంలేదు. జిల్లా పరిషత్తులకు, పంచాయితి సమితులకే అధికారం ఇవ్వాలంటే అధికారంలోకి కాంగ్రెసువారే వస్తారు. Law and

Order శిస్తువసూలు చేయటంతప్ప సర్వాధికారాలు పంచాయితి సమితులకు, జిల్లాపరిషత్తులకు చెందుతాయి మనం ఉద్దేశపూర్వకంగా ఇచ్చినా, లేక వారు గుంజుకున్నా ఈ పరిణామం బైలుదేరటం ఎప్పటికైనా తథ్యమని మనవి చేస్తున్నాను ఈ పరిస్థితులలో కాంగ్రెసువారే నాయకులుగా వుంటారని గౌరవసభ్యులు తెలుసుకోనందుకు విచారంగా వుంది కాంగ్రెసువారు అధికారంలోకి రాకూడదు అని అనుకొన్నప్పుడు పంచాయితిసమితులకు, జిల్లా పరిషత్తులకు అధికారం ఇవ్వకూడదని చెప్పాలి అలాంటి అధికారమే ఇచ్చినప్పుడు ఈనాడు కాంగ్రెస్ మేజారిటీగా వుండికనుక అక్కడకూడ వారి మెజారిటీయే వుంటుంది

ఇక మరియొక ఆక్షేపణ, రెవిన్యూ కేసులలో వకీళ్లు appear కావటం లేదనేది. అది నిజమే. ఇదివరకు అలా వుండేది. కాని నేను రెవిన్యూమంత్రిగా వచ్చినతరువాత మనం చేసే దొంగతనం ఏమిటి? ప్రతి వకీలు ప్రతి caseలో appear అయ్యే అవకాశము వుండాలని వెంటనే order ఇచ్చాను ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆ order కాన్సిల్ అయినదేమోనని మళ్ళీ order ఇచ్చాను ఆంధ్రలో ఫలానాదానికి నకలు ఇవ్వవద్దు, కొన్నిటికి ఇవ్వాలి అని వుంది నేను "మనంచేసిన దొంగతనం ఏమిటి? మనంచేసే పనులమీద మనకు ధైర్యము, నమ్మకము వుంటే ఏ కాపి ఇస్తే ఏమవుతుంది?" అని అంటే నా ఉద్యోగులు తెలియక ఏదో వ్రాస్తే నకలు ఇచ్చినప్పుడు కోర్టువారు చెవులు పట్టుకొంటారని చెప్పారు. అయినాసరే ఆ అవకాశం వారికి ఇవ్వాలి. అప్పుడుకాని తప్పటడుగు వేయటం మానరు, అని ప్రతిదానికి కాపి ఇవ్వాలని order ఇచ్చాను రాజస్థాన్‌లో పటేల్ పట్వారీల సలహాలు తీసికొంటారని ఇక్కడకూడ అట్లా తీసికోవాలని కొందరు చెప్పారు. అది మంచిదే. కాని ఆలస్యం కావటానికి అవకాశం కల్పించటం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి ఇక-బావుల కొరకు ప్రభుత్వం డబ్బు ఇస్తున్నది ఈ సంవత్సరం కోటి ముప్పై అయిదువేలు సబ్సిడి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మన ప్రభుత్వం ఇచ్చాయి. అదంతా ఖర్చు కాలేదు. 75 వేలు ఖర్చు అయింది. యింకా ఒక నెలవుంది. మిగిలిన 60 లక్షలు వెంటనే ఖర్చు పెడతారు ఎంతమంది అడుగుతున్నారో అందరికీ లేదని అనకుండా ఇస్తున్నారు

Districts చిన్నవి చేయాలని చెప్పారు చిన్నవి చేసినందువల్ల ఎంతఖర్చు పెరుగుతుందో ఆలోచించుకోవాలి. రెట్టింపు అవుతుంది. ప్రజల సౌకర్యాలను ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది. తహసిల్ కచేరీలకు వచ్చినప్పుడు తెలంగాణాలోని పటేల్ పట్వారీలకు భత్యం ఇవ్వటంలేదని అన్నారు. అది సరైనది

కాదు మాకు ప్రతి 15 దినాలకు రిపోర్టులు వస్తున్నాయి. తెలంగాణాలోనూ, ఆంధ్రలోనూ కూడా ఇస్తున్నారు తెలంగాణాలో తక్కువ ఇస్తున్నా రెందుకు? అని అడిగితే డిమాండు లేదు, వారు వస్తారు, వెడతారు, ప్రభుత్వంనుండి బత్తెం తీసుకొనే హక్కు వుందని వారికి తెలియదు అన్నారు ఆంధ్రలోమాత్రం తీసుకొంటున్నారు. ఆంధ్రలోను, తెలంగాణాలో సమానంగా భత్యం ఇవ్వాలని rule చేశాము ఆ విధంగా ఇస్తున్నారని మనవిచేస్తున్నాను.

నూతులలో నీరుపోసి పండించేదానికి ఎకరానికి 18 రూపాయలు, కాలువలనుండి వచ్చే నీటిలో పండించేదానికి 5 రూపాయలు తీసికొంటున్నారని చెప్పారు. అది నిజమే అనంతరామన్ కమిటి రిపోర్టును అమలు చేసేటప్పుడు ఒకేతీరుగా చేసేవిధంగా పరిష్కారం చేశాము. అది అమలులోనికి రాగానే ఆ చిక్కులన్నీ తొలిపోతాయని మనవిచేస్తున్నాను

సర్కార్‌నుండి అప్పులు ఇవ్వబడుతున్నప్పుడు అందరికి సమానంగా ఇవ్వబడటం లేదని చెప్పారు అది సరైనది కాదని మనవిచేస్తున్నాను. తెలియకుండా సమయంలో అప్లికేషనులు పెట్టుకోకపోతే దొరకకపోవచ్చును ధనవంతులకే అప్పులు ఇవ్వాలి, బీదలకు ఇవ్వకూడ దనేది ప్రభుత్వ ఉద్దేశంకాదు. ప్రభుత్వ ఉద్దేశం బీదవారికే ఇవ్వాలని గౌరవసభ్యులు వారికి తోడ్పాటుచేస్తే వారికి అప్పులు లభిస్తాయని మనవిచేస్తున్నాను

గౌరవసభ్యులు చెప్పిన విషయాలకు సమాధానం చెప్పాను గౌరవ సభ్యులు మంచి సలహాలు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ ప్రభుత్వం వాటిని తప్పకుండా ఆలోచనలోకి తీసికొంటుందని వారికి హామీ ఇస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను

(శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు : నేను రెండు విషయాలు చెప్పాను— compensation ఇవ్వకుండా ఉండడము, తరువాత దేవాలయాల విషయము- వాటిని గురించి మంత్రిగారు సెలవుఇవ్వలేదు.

(శ్రీ కె. వి. రంగారెడ్డి : దేవాలయాల విషయం మీరు అడిగిన తరువాత తెలుసుకొన్నాను దేవాలయాల విషయంలో అన్నిటికి compensation ఇస్తున్నారు. Compensation ఇవ్వాలని order ఇచ్చినారు అది అమలు జరుగుతున్నదని నాకు చెప్పినారు. ఇంక ఏదైనా ప్రత్యేక విషయం ఉంటే, endowments మంత్రిగారిని అడగండి చెపుతారు. Compensation ఇచ్చే సూత్రం మాత్రం అంగీకరించినారు, ఇస్తున్నామని చెప్పినారు- ఎక్కడైనా ఇవ్వకపోయినట్లయితే, ఆ మంత్రిగారి దృష్టికి తెస్తే అక్కడ కూడా ఇచ్చే

ఏర్పాట్లుచేస్తారు ఎందుకంటే ఏదైనా లెక్కలు చిక్కుల వల్ల ఎక్కడైన ఇవ్వకపోయిఉండవచ్చు. కనుక అటువంటివేమైనాఉంటే Endowments మంత్రి గారి దృష్టికి తీసుకురావలెనని కోరుతున్నాను ఇక ప్రతిఫలం విషయం అన్నారు అది యదార్థమే. దొరకడంలేదు. ప్రత్యేకంగా రోడ్లకు తీసుకొన్న వాటికి ఇవ్వడంలేదు కాని ఆ రోడ్లు ప్రజలకు ఉపయోగకరమైనవి గనుక ఆయా గ్రామాలలో కొంతమంది ముందుకు వచ్చి ప్రతిఫలం లేకుండానే భూమిని ఇస్తామని చెప్పినట్లు నాకు జ్ఞాపకము. ఆవిధంగా నా స్వంత జిల్లాలో రెండు రోడ్లు తయారవుతున్నాయి. అక్కడ మాకు ప్రతిఫలం అక్కరలేదు, రోడ్లు వేయించండి అని blocks ఇచ్చినారు. ఎక్కడైనా ఇవ్వకపోయిఉండవచ్చు. అయితే, వారు ప్రభుత్వానికి తెలుపలేదేమో అనుకొంటాను అయితే సామాన్యంగా ఈ రోడ్లకు ఇచ్చేటటువంటి భూమి వారికి అంతఉపయోగంలేకపోవచ్చు- ఏమైనప్పటికి ప్రతిఫలం కోరినవాళ్లకు ఇవ్వండి, వద్దుఅన్నవాళ్లకు విడిచిపెట్టండి అదేవిధంగా ప్రభుత్వము ఆదేశం ఇస్తుంది. ప్రతిఫలం కావాలనేవారందరికి ఇవ్వాలనే ప్రభుత్వము నిశ్చయించింది. చాలాచోట్ల ఇచ్చినారు కూడా అని మనవిచేస్తున్నాను.

DEMAND No 1—Land Revenue - Rs. 2,93,94,300

Temporary chairman : The question is :

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not excluding the patta lands of the peasants from the newly framed reserves in Estate areas, for harassing them and preventing them from cultivating their lands and asking them to go to settlement officer for redressal.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not earmarking blocks for goat grazing in the forest.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

To criticise the Govt. for harassing the peasants who are taking agricultural implements across the roads threatening them to prosecute under Timber Transit Regulations.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not prohibiting the transport of charcoal from Chittoor District to Madras.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not evicting the uneligible people from the encroachments of Banjar lands in the State.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government for rejecting applications of landless poor people when they send them without mentioning R. S. No. 6 of the lands which they require for assignment and at the same time by not making the U Os. to compulsorily give them.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government for not sub-dividing all the Joint Pattas in the State.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government for not giving property statement books to the peasants.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not conducting resettlement operations in Telangana area.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not reducing the value of the revenue stamp to be affixed on the petitions sent by the people to the Government.

To reduce the allotment of Rs, 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government for delaying the relaxation of Paler Basin rules in Chittoor district.

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

For assigning all poramboke wells situated in patta lands in Zamin areas in Chittoor district with the false plea that they are covered on one side by porambokes.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For collecting additional water cess on lands under tanks in Chittoor district receiving water from tanks and for not defining the word river in the Additional wet assessment Act.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not protecting revenue forest though they are being demanded and utilised to make charcoal in many areas in Chittoor district.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government for not abolishing additional taxes on commercial crops.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

To criticise the Government for collecting arrears under spring channels and kesar channels in Chittoor district whereas that has been exempted in Anantapur district.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For collecting land revenue under precarious sources in Chittoor district and other Taluqs whereas there is an exemption for them in Madanapalli and Voyalpad taluks in Chittoor District.

Te reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not amending Survey and Boundaries Act so as to rectify the mistakes done during survey in the State.

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(రాష్ట్రములో నున్న భంచరాయి బంజరు భూములను ఒక సంవత్సర ములో పంచుతామని ప్రభుత్వం వాగ్దానం చేసి ఇంతవరకు బంజర్ల పంపకము పూర్తిచేయనందుకు, మరియు చాలా కాలమునుండి భూములు సాగుచేస్తున్న వేదలను భూములనుంచి తొలగించుచున్నందుకు)

The motion was negatived.

Sri P. Rajagopal Naidu demanded a division.

The House then divided.

Ayes : 20 Noes : 96

The motion was negatived.

Temporary Chairman : The question is .

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(ద్వితీయ ప్రణాళికా కాలములో 9 60 కోట్లు అధిక పన్నుల ద్వారా రాబట్టాలని అంచనా వేసి 24.49 కోట్లు అధిక పన్నులు ప్రజలపై విధించి నందుకు.)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(ఎకాక్యు లాండు మీద వున్న రక్షిత కౌలుదార్లకు రక్షణము లుంచక పోగా భూములనుండి బేదఖలు చేయుచున్నందుకు.)

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(సక్రమమైన భూసంస్కరణల చట్టము తేనందుకు,ఇంతకుముందు ప్యాస్ చేసిన్ భూసంస్కరణల చట్టమునకు కేంద్రప్రభుత్వము సూచించిన సవరణలను

—ఆంధ్రలో ఆర్డి నెన్సు తరువాత తెలంగాణాలో 1954 సంవత్సరం తర్వాత జరిగిన మార్పులు చెల్లనేరవని—కూడా రాష్ట్రప్రభుత్వము అంగీకరించినందుకు గాను.)

The motion was negatived.

Sri G. Yellamanda Reddy demanded a division.

The House then divided.

Ayes: 20 Noes: 109 Neutrals: 4

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not giving kist remission in Vizag district in famine affected areas to all the peasants whose crops were affected by famine.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not repairing and maintaining the Minor Irrigation sources in Vizag District.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For not complying with the request of the Village officers in Vizag district.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Re. 1

For not completing survey and settlement in many Inam villages in Vizag District.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Re. 1

For not rectifying the mistakes done during Survey in Vizag district.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Re. 1

For not restricting encroachments in Batlapudi village, Anakapalli taluq.

The motions were negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

To discuss the situation arising of evictions of Tenants by landlords basing on the Tenancy Act.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To discuss the indifference of the Government towards the allocation of cultivable waste lands to the poor till now.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To discuss inefficiency in the Administration of Land Revenue.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To discuss the failure of the Government to abolish the hereditary system in Telangana region.

The motions were negatived.

Temporary Chairman: The question is:

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

For the failure of the Government to distribute equalisation Grants impartially.

The motion was negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government in continuing the Revenue Board and also criticise the proposed contemplated idea of the institute of Regional Commissioner.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To impress upon the Government to suspend the collection of revenue in Sattenapalli Taluq.

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

To criticise the Government for entrusting the prohibition to Excise Dept., and upset the cadre in the Excise Dept., and Police Dept.

The motions were negatived.

Temporary Chairman : The question is:

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

(ఇవ్వదగిన బంజరు భూముల సర్వే నెంబర్లు తాలూకాఫీసులలో ప్రకటించనందుకు)

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

(మైనరు యిరిగేషన్ చెరువులు ఆయకట్టు శాస్త్రీయముగ జమీందారీ ప్రాంతములలో నిర్ణయించనందుకు)

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

(జమీందారీ చెఱువుల మరమ్మత్తు సరిగ చేయనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(జమీందారీ కంచె భూములలో పశువుల మేపుకొను హక్కు తొలగించినందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(జమీందారీ గ్రామాలలోని సర్వే సెటిల్‌మెంటు జరిగిన తరువాత రైతులకు అంతకముందున్న హక్కుల భంగమును విచారించి సరిచేస్తామను హామీ యివ్వనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(కాలానుగుణ్యముగ వేతనములు గ్రామోద్యోగులకు పెంచనందుకు)

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తాలూకాఫీసులలో అర్జీలు 6 మాసములకు కూడ పరిష్కరించక కాలయాపన చేయుచున్నందులకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(పట్టాలు విభజన సర్వే నెంబర్ల సబ్‌డివిజన్ పిటిషన్ పెట్టుకొన్న 6 మాసములకు కూడ కానందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(అధిక పన్నులు వేయబోతున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(గ్రామోద్యోగుల పౌరసత్వమునకు హామీ యివ్వనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(ఇరువది లక్షల జనసంఖ్యకు మించిన జిల్లాలను విభజించనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(మూడులక్షల జనసంఖ్యకు మించిన తాలూకాలు విభజించినందుకు)

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

(రాష్ట్రంలోగల బంజరు భూములను ప్రభుత్వము చెప్పిన ప్రకారము భూములులేని పేద ప్రజలకు పంచనందుకు, పంచిన మేరకు లంచగొండితనము, జాప్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(భూ సంస్కరణల చట్టము నామకః చట్టం చేసిన మేరకైనా అమలు జరపనందుకు.)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(నెల్లూరుజిల్లా బొదిలి తాలూకాలో కానకనమిట్ల, రేగలగడ్డ, కంబాల పాడు, గుండ్లసముద్రము, కాశీపురం మొదలగు గ్రామాలలో భూమిలేని పేద ప్రజలు చాలకాలం క్రితం దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ యింతవరకు బంజర్లు మంజూరు చేయనందులకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(రాష్ట్రంలో గల జేకెన్ ఓవరు ఎస్టేటు ప్రాంతాల్లో సర్వే సెటిల్ మెంటు జరిగినప్పుడు ఒకరి భూములు మరొకరి పేర పట్టాకావడము, గ్రామ సముదాయ పోరంబోకు భూములు బంజర్లుగా మార్చుట, శివాయి జమా భూములను పోరంబోకులుగా మార్చుటలాంటి అవకతవకలు జరిగినవి దీర్ఘకాలం నుండి రసీదులున్న బంజరు సాగుదార్లకు కూడ చాలమందికి పట్టాలివ్వలేదు. ఇలాంటి లోపాలను దిద్దుటకు ప్రభుత్వము చర్యలు తీసుకోనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(రాష్ట్రంలో గల సర్వేస్ యినాందార్లు తమ యినాము భూములను అమ్ముకున్నప్పుడు యిటు యినాందార్లకుగాని, అటు యినాము భూములు కొన్న రైతులకుగాని పట్టాలివ్వకుండా, సదరుభూమిని 'శివాయిజమ' భూమిగా మార్చు విధానము యిప్పటి చట్ట ప్రకారము ఉన్నది. దీనిని మార్చి యినాము దార్లకుగాని, లేదా యినాముభూములు కొన్న రైతులకుగాని పట్టాకుయిచ్చే పద్ధతిని అమలుపెట్టుటకు ఉత్తర్వులు పంపనందుకు.)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా పొదిలి తాలూకాలో జమీందారు కాలంలో మూలబడిన చెఱువులను, యితర చిన్న సీటివనరులను అభివృద్ధి చేయనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(నెల్లూరు జిల్లాలో నాన్‌బ్లాక్ ప్రాంతాల్లో రూరల్ వాటర్ సప్లయి స్కీము క్రింద మాంజూరయిన చాల బావులకు ఫిబ్రవరి నెలలోనే త్రవ్వకానికి ఆర్డర్లు యివ్వబడినవి. ఈ స్కీము మార్చి నెలాఖరుకు ముగియవచ్చు నన్న విషయము వాస్తవమైనప్పటికి సదరు బావుల త్రవ్వకము ఎంత త్వరగా చేస్తున్నప్పటికి మార్చి నెలాఖర్కు పూర్తిగాని బావుల సందర్భములో మరి 8 నెలల కాలపరిమితిని పొడిగించవలసిన అవసరాన్ని గుర్తింపచేయుటకు)

The motions were negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(సక్రమ భూ సంస్కరణల బిల్లు తెచ్చి, రూ. 8,600 నికరాదాయానికి మించిన భూమినంతా బీదప్రజలకు పంచనందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(భూస్వాముల దగ్గర చిన్నరైతులు కొన్ని భూములను తిరిగి భూస్వాములు తీసుకొనుచున్నప్పుడు చట్టరీత్యా ప్రభుత్వమువారిపై ఎలాంటిచర్య తీసుకొనక, వారికే మద్దతు యిస్తున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(భూస్వాములు, కౌలుదారులను 50 సంవత్సరాల నుండి సేద్యము చేస్తున్న భూముల నుండి గూడా తొలగిస్తున్నా కౌలుదారులకు ఎలాంటి రక్షణ కలిపించనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(భూసంస్కరణల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టే నాటికి భూస్వాములు చేసిన బినామీ ట్రాన్సఫర్‌లన్నీ రద్దుచేయనందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(హరిజనులు, వెనుకబడిన కులాలవారు గత 10 సంవత్సరాలనుండి సేద్యము చేసుకొనే బంచరాయి భూములకు యింతవరకుగూడా పట్టా హక్కు యివ్వకుండా, శాశ్వానులు వేస్తూ, భూములనుండి అక్రమంగా తొలగించటం, పైరులు మేపించుచున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(భూస్వాముల ఆక్రమణలో అన్ని వేలాది ఎకరాల బంజరుభూములనుండి వారిని తొలగించి అట్టి భూమికి భూమిలేని బీదరైతులకు పట్టా హక్కు యివ్వ కుండ ఆలస్యము చేస్తున్నందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(గ్రామ పటేలు, పట్వారీలు వేదప్రజలు సేద్యము చేసుకొనే బంజరు భూములను (బి) ఫారములో నమోదు చేయకుండానే ప్రభుత్వ అనుమతివున్నా, లేకున్నా, అధిక శాశ్వానులు వసూలు చేస్తున్నారని పైఆఫీసరులకు దరఖాస్తులు పెట్టినా ఆపుచేయించనందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

(గ్రామ పటేలు, పట్వారీలు విచ్చలవిడిగా లంచగొండితనము చేస్తున్నా రని తెలిసి లేక ప్రజలు తెలిపినాగూడా ప్రభుత్వము వారిపై చట్టరీత్యా ఎలాంటిచర్యలు తీసుకోనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(పల్లెలలో పటేలు, పట్వారీలు శిస్తుల వసూలు మరియు భూముల కొల తల సందర్భములో గ్రామప్రజలలోని వెనుకబడిన కులాలవారు అనగా మాదిగ, మంగలి, చాకలి, కుమ్మరివారిచే నిర్భంధంగా వెట్టిచాకిరీలు చేయించుచున్నందున దానికి నిరసనగా)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(గ్రామాలలో పట్టా భూములు ఖరీదు చేసుకొని, లేక బంజరాయి, పోరంబోకు భూములలో కట్టుకున్న ఇండ్లపై భూమి శిస్తును రద్దుచేయకుండా యిప్పటికి వసూలు చేస్తున్నందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(అంక భూములను, బంజరు భూములను ఎఫ్. ఎల్ సి. సొసైటీల కివ్వకుండా వేలంపాటలకు పెట్టి డబ్బున్నవారికే యీ భూములను కట్టబెట్టే పద్ధతిని మానుకొనవందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(ఆంధ్రప్రదేశ్‌లోని అన్నితీరుల బంజరుభూములు, 1960 వరకు సేవ్యము చేసిన వాటిని పరిశీలించి పట్టా హక్కు యివ్వగల అన్ని పక్షాలతో కూడిన నిష్పక్షపాతము గల పరిశీలన లావుసీ కమిటీని వేసి తక్షణం యీ సమస్యను పరిష్కరించనందులకు)

The motions were negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తెలంగాణా రీజియన్‌లో భూములు అమ్మకం కొనుగోలు కలెక్టరు అనుమతి పొందాలనే సూత్రాన్ని రద్దు చేయకపోవడంను గురించి)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తెలంగాణా రీజియన్‌లో భూముల అమ్మకం, కొనుగోలు, కాసరా పాణిలో ఉదహరించిన హక్కులకు భంగం జరుగుతున్న వాటిని చట్టరూపంలో గుర్తించకపోవడం గురించి)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తెలంగాణా రీజియన్‌లో వ్యక్తుల మధ్య భూములు కొనుగోలు అమ్మకాలుగా గుర్తించుటకు అత్యంతరంగా వున్న (47) సెక్షన్ తొలగించకపోవడం లేక సవరించకపోవడంను తీవ్రంగా జరుగుచున్న నష్టాన్ని గమనించకపోవడం గురించి)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(లావుసీ భూములకు భూమిలేని వేదగ్రస్థులకు పట్టాలు చేస్తామని వాగ్దానం చేస్తూ ఇంతవరకు ఆ సమస్యను పరిష్కారం చేయకపోవడం గురించి.)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(లావూనీ భూములు పట్టాలు చేయుటలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ఏరియాలో మినహాయించి సాగుదారులను దోపిడికి బెదరింపులకు గురిచేసే పాలసీ అనుసరిస్తున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

(లావూనీ భూములు సాగుజేస్తున్న భూమిలేని వేదలకు పట్టాలు చేసేంత వరకు తొలగించమని అసెంబ్లీలో ప్రకటించి, ఆచరణలో తొలగించడంను ఆపుచేయనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(లావూనీ భూములు వేదలకు పట్టాలుచేయు సమస్యను కాంగ్రెసు పార్టీ ఎన్నికల వాగ్దానంకు ఆధారం చేసుకునే పాలసీతో ప్రభుత్వం ప్రవరిస్తున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(నల్లగొండ జిల్లాలో యీ ఫసలీలో వర్షాలు లేకపోవడంవల్ల పంటలన్నీ ఎండిపోయినవి. కాని ప్రభుత్వం ఆకిస్తీలు జబర్దస్తీగా వసూలు చేసినందుకు)

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

(నల్లగొండ జిల్లాలో మెట్టపంటలు 0-2-0 మాగాణి పంట 5 నుండి 6 అణాలు మాత్రమే పండినవని అంచనా వేయబడినప్పటికీ శిస్తు రెమిషన్ ప్రకటించనందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(నల్లగొండజిల్లాలో పంటలు పోయినందువల్ల రైతుల పరపతి దెబ్బ తిన్నది. కాని ప్రభుత్వం రైతులనుండి తక్కావీ మొదలగు బకాయిలు, అప్పులు నిర్బంధంగా వసూలుచేయ పూనుకున్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(మునగాల పరగణాలో ఆంధ్ర రిజియన్‌లో అములులో వున్న శిస్తు

చెల్లిస్తూవున్న బంజరు భూములను రాజకీయ బాధితులకు యిచ్చిన విషయంలో ఆ సొసైటీల ప్రజలు చేస్తూన్న తీవ్రమయిన ఆందోళనను గుర్తించినందునను, రాజకీయ బాధితులకు యిచ్చిన పట్టాలను రద్దుచేయనందుననను)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా వాడ్రేవుపల్లి ఆదియాంధ్ర సొసైటీ చాలకాలంగా సాగుచేసుకుంటూ అనుభవిస్తూన్న పోరంబోకు భూమిని ఒక రాజకీయ బాధితునకు యిచ్చినందున - హరిజన సొసైటీకే పట్టా యివ్వ నందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తూర్పు గోదావరిజిల్లా, కొత్తపేట తాలూకా ఊడిమూడి గ్రామంలో ముగ్గురు హరిజనులు చాలాకాలంగా సాగుచేసుకుంటూన్న 1-50 ఎకరములను ప్రభుత్వము ఒక మిలటరీ వ్యక్తికి యివ్వడానికి ప్రయత్నిస్తూన్నందుకు)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా—నిమ్మకాయల కొత్త పల్లి హరిజన సొసైటీ ఎన్నో సంవత్సరములనుండి సాగుచేసుకుంటూ అనుభ విస్తూన్న 78 ఎకరముల బంజరుభూమిని రాజకీయ బాధితులకు యిచ్చి తిరిగి ఆ పట్టాలను రద్దుచేయనందున.)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలోవున్న 145 ఎకరముల బంజరు భూమి విషయంలో సెటిల్‌మెంటువారు ఆ భూమిని తరంకట్టిన భూమిగాను, తరం కట్టని భూమిగాను నమోదు చేసినప్పటికి ఫారెస్టువారు ఆక్రమణ దార్లపైన సాగుదార్లపైన కేసులు పెడుతూన్నందున, కొన్ని కేసులను కోర్టు కొట్టివేసినప్పటికి మిగిలిన కేసులను ప్రభుత్వం వుపసంహరించుకోనందున, యీ భూమిలో 9500 ఎకరములకు సంబంధించిన భూమి విషయంలో జిల్లా కలెక్టరు కండిషనల్ పట్టాలు ఇవ్వవచ్చునని రిక మెండు చేసినప్పటికి, 5000 ఎకరములకు సంబంధించిన భూమి విషయంలో తహసిల్దారు, ఆర్. డి ఒ. గార్లు పట్టాలు ఇవ్వవచ్చునని సిఫార్సు చేసినప్పటికి ప్రభుత్వం యింతవరకు గుర్తించనందున.)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా ముక్కొల్లుపాడు గ్రామ పరిసర ప్రాంతాల్లో 1000 ఎకరములు ఆక్రమించుకొని సాగుచేసుకుంటున్న పేదలపై ప్రభుత్వం కేసులు పెట్టి వారిని తొలగించడానికి ప్రయత్నంచేస్తూ 1200 ఎకరములను ఆక్రమించుకున్న భూస్వాములపై ఏ విధమయిన చర్యలు తీసుకోకుండా పక్షపాతవైఖరిని అవలంబిస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

(గోదావరి లంక భూములను ఫీల్డులేబరు సొసైటీలను లీజుకు యిచ్చే విషయంలో ప్రభుత్వం శిస్తు సగటు రేటును తగ్గించడంలోను, లీజుకు యిచ్చిన లంకలో వ్యాపారపంటలు పండించుకోటానికి అవకాశమివ్వడంలోను, వేలానికిపెట్టే శివంతునుకూడా సొసైటీలకు యివ్వడంలోను, వన్నులు చెల్లించడానికి మే నెలాఖరు వరకు అవకాశము యివ్వడంలోను ప్రభుత్వం యింతవరకు ఆలోచించనందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(చాల అధికమయిన శిస్తు సగటు రేటు వల్లను దీనిపై 20 పెరసెంటు అదనపు రేటువల్లను బకాయిలు పడిన సొసైటీలకు ఆ బకాయిలను రద్దుచేసి లంకభూములను మంజూరు చేయనందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(లంకభూములను కనీసం జూన్ నెలలో నయినా యివ్వకుండా సీజను దాటిపోయిన తరువాత సొసైటీలకు యిచ్చి అంతులేని నష్టానికి సొసైటీలను గురిచేస్తున్నందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(కొల్లేరు భూములను ఇంజన్‌దార్లకు కాకుండా పేదప్రజలకే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రభుత్వమే ఆ భూములను సాగుచేసే పేదప్రజలకు ఇంజన్ సహాయం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయకపోవడంవల్ల కష్టపడి పండించిన పంట ఎక్కువభాగం సాగుదారు పోగొట్టుకుంటూన్నందున)

To reduce the allotment of Rs 2,93,94,300 for Land Revenue by Rs. 100

(కొల్లేరు భూములకు సకాలంలో పేదప్రజలకు లీజు ఆర్డర్లు ప్రభుత్వం పంపకుండా వూరుకొని, వూడ్పులు అయిన తరువాత మరొకరికి లీజు ఆర్డరు ఇవ్వడమువల్ల ముందు సాగుచేసిన పేదలపై 144 వ సెక్షను ఉపయోగించడం కేసులు పెట్టడం భూమినుండి తొలగించడం చేస్తూన్నందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs 100

(చాలాకాలంగా పోరంబోకు భూమ లలో యిండ్లువేసుకుని జీవిస్తూవున్న హరిజనులకు ఇతర పేదప్రజలకు పట్టాలు ఇవ్వకుండా వారిని ప్రభుత్వము అనేక బాధలకు గురిచేస్తూన్నందున)

To reduce the allotment of Rs. 2,93,94,300 for Land Revenue by Rs. 100

(ఇండ్లస్థలాల నిమిత్తము పూర్తిగా డబ్బు చెల్లించిన పేదప్రజలకు ఇండ్ల స్థలాలు యివ్వడంలో ప్రభుత్వం సంవత్సరాల తరబడి ఆలస్యం చేస్తూ వున్నందున)

The motions were negatived.

Temporary Chairman : The question is :

That the Government be granted a sum not exceeding Rs. 2,93,94,300/- under Demand No. I - Land Revenue.

The motion was adopted and the grant made

DEMAND No. XII—District Administration and Miscellaneous - Rs. 5,30,47,000

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not making the Collectors as the Executive Officers of Zilla Parishads.

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not giving replies to the petitions properly sent by the people.

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not properly checking the personnel and other registers in the offices when there are any missing of files.

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరుతాలూకా గుడవల్లిపాముగ్రాము సర్వే నెం 56 ను సాగుచేయుచున్న పేదలకు మంజూరు చేయుమని కోరుటకు)

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Re. 1

(బంజరుభూములు పంచుటకుగాను ప్రొజెక్టు, నాన్-ప్రొజెక్టు అని చూడకుండా కురచపాటిప్రొసీజరుతోటి, ధనవంతులు ఆక్రమించుకొనివున్న భూముల నుండి, వారిని తొలిగించినందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(నెల్లూరు జిల్లా నెల్లూరు తాలూకా కొలనుగుదురు గ్రామ సర్వే నెం 521-సి సుమారు 2000 ఎకరముల భూమిని పేదలకు పంచుటలో జాప్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(నెల్లూరు జిల్లా ముడిపర్తిపాలెం గ్రామ సర్వే నెం 2161-80, 18, 11, 9 మరియు 68 లను శివాయిజమీదారులకు పట్టాలు యిచ్చుటకు జాప్యము జరుగుచున్నందుకు)

The motions were negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for not making the Collectors as the Executive Officers of Zilla Parishads.

The motion was negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

To impress upon the Govt. to reorganise the Dist. Administration by abolishing the divisional officers, and revenue divisions, Tahsildars and Taluks by giving more powers to Block authorities and reorganise the whole district on Block level administration

The motion was negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

To urge on Government to distribute the waste lands by the staff on the spots without observing all the formalities as to expedite the work.

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా తరుణపాయి గ్రామ హరిజనులు సాగుచేసుకుంటున్న 100 ఎకరములకు పనికివచ్చు చిన్నకాల్వను ఎంక్వైరు చేసి యివ్వడంలో జాప్యం చేస్తున్నందుకు)

The motions were negatived

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

To discuss the corrupt practices and red-tapism in the District Administration.

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

To urge on Government delegate the powers of transfer of land from poramboke to inam to the Tahsildars.

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

To urge on to follow the shortest procedure to assign the house sites to all the deserving people under B. S. O. 21.

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా వడగండ్ల గ్రామంలో సుమారు 40 ఎకరముల భూమిని ధనవంతులు ఆక్రమించుకొనియున్నప్పటికిని, వారిని తొలగించి సదరు భూమిని వేదహరిజనులకు పంచి యిచ్చుటలో గత 10 సంవత్సరములుగా జాప్యము చేయుచున్న ప్రభుత్వ విధానమును ఖండించుటకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా రావూరు తాలూకా, కనుపర్తిగ్రామ సర్వేనెంబర్లు 431, 435, 486 వేదలకు పట్టాలు మంజూరు చేయుటలో జాప్యం జరుగుచున్నందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(నెల్లూరుజిల్లా, సుళ్ళూరుపేట తాలూకా, పులివెందలగ్రామం హరిజనులకు సెటిల్మెంటుచేయు సందర్భంలో చారులు కూడా లేకుండా చేసినందులకు)

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా, సుళ్ళూరుపేట తాలూకా, అత్తలపాలెం గ్రామ సర్వేనెం 11 సాగుచేస్తున్న వేదహరిజనులకు పట్టాలివ్వక దానిని చెరువుతట్టు అని గ్రామలెక్కలలో పొరపాటుగా నమోదు చేసినందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కావలితాలూకా తుమ్మలపెంట మజరా కొత్తపట్టం పెనంటు కో-ఆపరేటివ్ సొసైటీకి 219 ఎకరములు లీజు కివ్వడములో జాప్యం చేయుచున్నందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District administration and Miscellaneous by Rs 100

(నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట తాలూకా అత్తలపాలెం గ్రామ సర్వే నెం 11 సాగుచేయుచున్న వేద వారిజనులకు పట్టా నివ్వమని కోరుటకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District administration and Miscellaneous by Rs. 100

(రాష్ట్రములో నిమ్నజాతులకు, బోర్డు స్టాండింగు ఆర్డరును నిమ్న జాతులు కానివారు సాగుచేస్తున్నప్పటికీ వారిని తొలగించుటకు జాప్యం జరుగు చున్నందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కనిగిరితాలూకా కంకణంపాడు గ్రామ సర్వే నెం. 104 సుమారు 200 ఎకరముల భూమిని పోరపాటుగ పోరంబోకుగ గ్రామ లెక్కలలో నమోదు చేసినందుకు సదరు భూమిని మొదటవుండిన ప్రకారం అనాధీనముగా మార్చి వేదలకు పంచమని కోరుటకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District administration and Miscellaneous by Rs 100

(నెల్లూరుజిల్లా ఆత్మకూరుతాలూకా బొడ్డెనచిరువెళ్ళ గ్రామ సర్వే నెం 172, 188 సాతానిపల్లి గ్రామ హరిజనులకు మంజూరు చేయుటలో జాప్యము జరుగుచున్నందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District administration and Miscellaneous by Rs 100

To express disagreement for the abnormal delays in payment of pensions to the retired government servants.

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కావలి తాలూకా తుమ్మలపెంట మజరా పువ్వుల దొరువు ఆదిఆంధ్ర పరపతి సంఘమునకు చేపలుపట్టు హక్కు యిప్పించనందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(నెల్లూరుజిల్లా కావలితాలూకా తుమ్మలపెంట మజరా పువ్వులదొడువు హరిజనులకు బంజరుభూమి యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలో ఎత్తివేయదగిన చెర్వులను నెల్లివేసి ఆక్షేపణలేని చెరువు తట్టుభూములను గవర్నమెంటు మెమో 88838-56-40, రెవెన్యూ, 28-8-1956 ప్రకారము పేదలకు పట్టాలను భూములనివ్వనందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా యలమంచిలిపాడు, గ్రామహరిజన గిరిజన తదితర వెనుకబడిన జాతులకు యిండ్ల స్థలములకు పట్టాలు యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా కోవూరు గ్రామ హరిజనులకు యిండ్లకు పట్టాలు యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా దువ్వూరు హరిజనులకు యిండ్ల పట్టాలను యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(ప్రభుత్వము అప్పులను వసూళ్లు చేస్తున్నప్పుడు అధికారులు వడ్డీ తేడా క్రింద అంటూ సామాన్య ప్రజలవద్దనుంచి ప్రాథమిక ఉపాధ్యాయుల వద్దను బలవంతంగా పిడుగురాళ్ల బ్లాకు, అధికారము చేసి వసూలు చేసినందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(నాగార్జున ప్రాజెక్టు పనులలో గాయపడిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించేందుకుగాను స్పెషల్ కమిషనరును ప్రాజెక్టు హెడ్ క్వార్టరుగారికి వెంటనే పరిష్కరించబడేందుకు పూనుకోనందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా వివిధ గ్రామాలకు సంబంధించిన బంజరు సాగుదార్లు రెవిన్యూ అధికారులకు పట్టానిమిత్తం లేదా తాత్కాలికం

గాను అమలు నిమిత్తం 1500 దరఖాస్తులు పంపుకొన్నప్పటికి యింతవరకు ఉత్తరము రానందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(పల్నాడు తాలూకాలో సంభవించిన కరువు పరిస్థితుల దృష్ట్యా శిస్తు మాఫీలంటూ తక్షణ చర్యలు తీసుకొని ప్రజలను ఆదుకోనందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(Revenue Department letter No. 34532-B/59-2 dated 15-5-1959. 34 ననుసరించి గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా పేటసన్నెగండ్లుగ్రామ హరిజనులకు మావిడిజాను వగైరాలకు యింతవరకు భూమిపట్టాలు మంజూరు చేయనందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(Revenue Department letter No. 34531-B/59-2 dated 15-5-1959 ననుసరించి గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా చింతపల్లి గ్రామ హరిజనులు శ్రీ పి. మాణిక్యం వగైరాలకు వారు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయనందులకు)

To reduce the allotment of Rs 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(Education Department letter No. 28366/FF/59-1 dated 27-3-1959 ననుసరించి గుంటూరుజిల్లా, పల్నాడు తాలూకాలోని వివిధగ్రామాలకు చెందిన ఆటవిక జాతులవారు ఇండ్లు నిర్మాణమునకు, వ్యవసాయ పశువుల కొనుగోలుకు పన్నిడీ మంజూరు చేయవలసినదిగా కోరుతూ పంపుకున్న దరఖాస్తులపై ఇంతవరకు మంజూరు ఆర్డర్లు రానందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(రెవిన్యూ డిపార్టుమెంటువారి మెమోరాండం నెం. 107488-బి. 58-1 ది. 4-10-58 దాఖలా గుంటూరుజిల్లా స్టూవార్టుపురం ఎరుకులకులం వారికి యింతవరకు భూమి పట్టాలు మంజూరు చేయనందులకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా నడికూడెళివారు నారాయణపురం గ్రామం పోరంబోకులో యిండ్లు వేసుకొని గత ౬ సం. లుగా నివసిస్తున్న నూరుకుటుంబాల వేదలకు యింతవరకు యిండ్లస్థలాలను కేటాయించి మంజూరు చేయనందులకు)

The motions were negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs 5,03 47,000 for District Administration and Miscellaneous by Rs. 100

To impress upon the Government to make the District Collector the Secretary to the Zilla Parishads.

The motion was negatived.

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(జిల్లా తాలూకా అధికారులు పరిపాలనా బాధ్యత నిర్వహించుటకంటె ఇతర కార్యకలాపాలు, పర్యటనలకే ప్రాధాన్యత యిచ్చే పద్ధతిని పరిమితం చేయకపోవడంవల్ల ప్రజలకు జరుగుచున్న నష్టమును గురించి)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(మునగాల పరిగణా ఆకుపాముల శివారు హుజూరునగరు తాలూకా ముకుందాపురంలో పోరంబోకు సాగు భూమి తగాదాను, ఒక సంవత్సరము అవుచున్నా ఇంతవరకు పరిష్కరించనందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs. 100

(జిల్లా పరిపాలనాయంత్రము నిత్యకార్యకలాపాలు నిర్వహించుటలో అధికారులపార్టీ జోక్యం కలిగించుకొని అధికారులను లొంగదీసుకొనే పద్ధతి అమలు జరుగుచున్నందుకు)

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Rs 100

(అధికారపార్టీ పరిపాలనా యంత్రమును తనకు అనుకూలంగా పనిచేసేట్లు లొంగదీసుకొని దానినే ప్రజాస్వామ్యమని ప్రచారము చేసుకుంటున్న పాలసీని విరమించుటకు)

The motions were negatived.

Temporary Chairman : The questions is :

To reduce the allotment of Rs. 5,03,47,000 for District Administration and Miscellaneous by Re. 1

(పేదలకు భూములు పంచుతామని ప్రభుత్వము చెప్పుతూ మరియొక ప్రక్కన పెద్ద భూస్వాములకు బంజరు భూములు లీజుకు యిచ్చుచున్న ప్రభుత్వ విధానమును నిరసించుటకు)

To reduce the allotment of Rs. 5 03,47 000 for District Administration and Miscellaneous by Re. 1

(పేదరైతుల ఆస్తిపాస్తులు, జప్తిచేసి శిస్తులు వసూలుచేస్తూ కఠినంగా ప్రవర్తిస్తూ ధనవంతులయొక్క, భూస్వాములయొక్క ఆస్తిపాస్తులు జప్తిచేయుటలో ఉదాసీనంగా వుంటున్న ప్రభుత్వపు పక్షపాత వైఖరిని విమర్శించుటకు)

The motions were negatived.

Temporary Chairman : The question is :

That the Government be granted a sum not exceeding Rs. 5,03,47,000 under Demand No. XII District Administration and Miscellaneous.

The motion was adopted and the grant made.

DEMAND No. XXXVII — Compensation to Zamindars - Rs. 1,77,99,000

Temporary Chairman : The question is :

To reduce the allotment of Rs. 1,77,99,000 for Compensation to Zamindars by Rs. 100

(రాష్ట్రంలో జమీందారుల నష్టపరిహారాన్ని బాండ్లురూపంలో ఇచ్చుటకు వీలున్నప్పటికీ ఇంత పెద్ద మొత్తాన్ని పక్షపాతంగా కేటాయించినందుకు)

The motion was negatived.

Temporary Chairman : The question is :

That the Government be granted a sum not exceeding Rs 1,77,99,000 under Demand No. XXXVII Compensation to Zamindars.

The motion was adopted and the grant made.

DEMAND No. XVII - Education Rs. 17,43,08,000.

**The Minister for Education (Sri S B. P. Pattabirama Rao) :* Sir, I move.

"That the Government be granted a sum not exceeding Rs 17,43,08,000 under Demand No. XVII - Education".

విద్యాశాఖకు చెందిన బడ్జెట్ పద్దును సమర్పిస్తున్నాను 1960-61 లో సాధారణ సాంకేతిక విద్యకు రూ. 15,40,16,000 బడ్జెట్ అంచనా వేయబడింది. కాని 1960-61 సంవత్సరానికి సవరించిన అంచనా రూ 18,12,08,000 లు. మరి, 1961-62 సంవత్సరపు బడ్జెట్ అంచనా రూ 17,48 08,000 ఈ పెరుగుదలకు ప్రధానకారణాలు—వేతన సంఘపు సిఫార్సులను అనుసరించి, ఉపాధ్యాయుల జీతాలను అభివృద్ధి పరచటం ; రెండవ, మూడవ ప్రణాళికలకింద విద్యారంగాన్ని మరింత వ్యాప్తిచేయటం. 1960-61 లో జరిగిన అదనపు ఖర్చుకు కొంతవరకు కారణం— జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు మంజూరుచేసిన అదనపు గ్రాంట్లు ఉపాధ్యాయులకు 1—11—1958 నుంచి కొత్తజీతాలను ఇచ్చే విషయంలో యీ గ్రాంట్లు యీ సంస్థలకు తోడ్పడుతాయి అలాగే ఆంధ్రప్రాంతంలోని పూర్వపు జిల్లాబోర్డుల బకాయిల విషయమై కూడా యీ గ్రాంట్లు జిల్లా పరిషత్తులకు సహాయపడుతాయి

ఈ నెలాఖరుకు రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅవుతుంది. ఈ కాలంలో మనం సాధించిన కృషినిగురించి సమగ్రమైన నివేదికను సమర్పించాలంటే, అందుకు ఇంకా కొంతవ్యవధి కావాలి. ఐతే ఇప్పుడు కొన్ని ముఖ్యాంశాలనుగురించి ప్రస్తావిస్తాను. సాధారణ విద్యకై ప్రణాళికలో మొదటచేసిన కేటాయింపు రూ. 1,048.18 లక్షలు. అన్నిరంగాల అవసరాలను మళ్లీ అవర్జా చేశాక, 1958-59 లో యీ కేటాయింపు రు. 825 14 లక్షలకు తగ్గించబడింది. అయితే యీ తగ్గింపు సుగ్రీవాజ్ఞలాంటిది కాదు. డబ్బు అందుబాటునుబట్టి పీలైనంత ఖర్చు చేయటం జరిగింది కాబట్టే అయిదేళ్లకు రు. 980.88 లక్షల

ఖర్చు జరిగిందని అంచనా వేయబడింది. అంటే మొదటి కేటాయింపులో ఇది 94 శాతం ఉంది

ఈ అయిదేళ్ల కాలంలోనూ అన్ని స్థాయిల్లోనూ విద్యా సౌకర్యాలు సత్వరంగా వ్యాప్తిచెందినాయి. ప్రాథమిక పాఠశాలల సంఖ్య 28,588 నుంచి 33,528 కి పెరిగింది. ప్రాథమిక పాఠశాలలసంఖ్య తెలంగాణాలో 35 శాతం, ఆంధ్రలో 11 శాతం పెరిగింది. ఇక మాధ్యమిక పాఠశాలలసంఖ్య 284 నుంచి 994 కు పెరగ్గా, హైస్కూళ్ళసంఖ్య 726 నుంచి 1,078 కి పెరిగింది కాగా ఇప్పటి 141 హైస్కూళ్ళు హైయ్యర్ సెకండరీ స్కూళ్ళుగానూ, సకలార్థ సాధక పాఠశాలలుగానూ మార్చబడినాయి. సుమారు 12,000 ల మంది ఉపాధ్యాయులు అదనంగా నియమింప బడ్డారు రెండవ పంచవర్షప్రణాళికా కాలంలో ప్రాథమిక పాఠశాలల బాలబాలికలసంఖ్యలో 4,61,000 పెరుగుదల ఉండవచ్చునని అంచనా వేయబడింది. మరి ప్రణాళికాలక్ష్యం 28,92,000 లు మాత్రమే. అంటే లక్ష్యాన్ని దాటిపోగలిగాం.

సార్వజనీనంగా, నిర్బంధంగా ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టటానికి ఇంకా ఎంతమందో ఉపాధ్యాయులు కావాలి తెలంగాణాలో ఇంకా శిక్షణ పొందని ఉపాధ్యాయులు ఉన్నారు. అందుకని 88 కొత్త ట్రైనింగుస్కూళ్ళు ఏర్పాటు చేయబడినై ట్రైనింగు స్కూళ్ళు 1955-56 లో 6,886 ఉన్నాయి. 1959-60 నాటికి 9,864 ఉన్నాయి. 1960-61 లో 13,782 ట్రైనింగు స్కూళ్లు పనిచేస్తున్నాయి. తెలంగాణాప్రాంతంలో శిక్షణసౌకర్యాలు చెప్పుకో దగినంతగా విస్తరించబడినాయి 1955-56 సంవత్సరానికి, 14 ట్రైనింగు స్కూళ్ళు మాత్రమే ఉండేవి. 1,132 ఉపాధ్యాయులకు మాత్రమే శిక్షణ లభించేది రెండవ ప్రణాళికాకాలంలో కొత్త ట్రైనింగుస్కూళ్ళు 32 ఏర్పాటు చేయబడినాయి. అదనంగా 4,663 మంది ఉపాధ్యాయులు, శిక్షణ పొందారు. ఇదివరలో శిక్షణ పొందనట్టి ఉపాధ్యాయులు, ఏడాదికి రెండువేలమంది చొప్పున శిక్షణ పొందారు. ప్రణాళికాకాలంలో ఒక కొత్త ట్రైనింగు కళాశాలకూడా ఏర్పాటు చేయబడింది

పంచాయతీ రాజ్యాన్ని ప్రారంభించటంతో, ప్రభుత్వం పరిపాలనా వ్యవహారాలన్నిటికి, ప్రాథమిక విద్యకుకూడా మండలం (బ్లాక్) ప్రాతిపదికగా ఉండాలని నిశ్చయించింది ప్రతి మండలంలోనూ విద్యకై ఒకవిస్తరణాధి కారిని నియమించవలసి వచ్చింది కాని కేంద్రప్రభుత్వం ఆమోదించిన సమా జాభివృద్ధి నిబ్బంది పథకంలో అలాంటి ఉద్యోగానికి అవకాశం చూపబడలేదు. అందుకని, స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్పెక్టర్లను విద్యావిస్తరణాధి కార్లగా

పేద్కొనటం జరిగింది. అలాంటి ఉద్యోగాల సంఖ్యనుకూడా, అన్ని మండలాలకు సరిపడినంతగా పెంచాం. మరి, 445 మండలాలకు అలాంటి అధికార్లు కావాలి. ఇతర మండలస్థాయి అధికార్లవలెనే యీ విస్తరణాధికార్లుకూడా మండల దళాలకు చెందిన సభ్యులుగా, మండల అభివృద్ధి అధికార్ల అజ్మాయిషి క్రింద పనిచేస్తారు.

జిల్లా పరిషత్తులకింద పనిచేసే సెకండరీ స్కూళ్ళ సంఖ్య బాగా పెరిగిపోయింది విద్యాశాఖలో అనుభవం గడించి పనిచేస్తున్న అధికారి సహాయం లేకుండా వీటిని సమర్థవంతంగా నిర్వహించడం కష్టం అందుకని, జిల్లాపరిషత్తుకు ఒకరు చొప్పున 20 గెజిటెడ్ డిప్యూటీ కార్యదర్శుల ఉద్యోగాలు ఇటీవల మంజూరు చేయబడినై. వీరిస్థాయి జిల్లా విద్యాధికార్ల స్థాయికి సమానంగా ఉంటుంది.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అప్పటికి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో పరిపాలనా విధానాలు కొంచెం తేడాగా ఉండేవి ఈ వ్యత్యాసాలను తొలగించడానికి, విద్యాశాఖలో ఎన్నో మార్పులు చేయవలసి వచ్చింది. పరిపాలన దృష్ట్యా ఎన్నో సంస్కరణలను ప్రవేశ పెట్టవలసి వచ్చింది. వీటన్నిటిని జయప్రదంగా నిర్వర్తించటం జరిగింది. ఎనిమిదేళ్ళ ప్రాథమిక విద్యను ఏడేళ్ళ వ్యవధికి తగ్గించే సమీకృత ప్రాథమిక విద్యాబోధనావళి యీ ఏడాది ఒకటి, రెండవ తరగతుల్లో ప్రవేశ పెట్టబడింది ఇంకొక అయిదేళ్ళకు యీ కార్యక్రమం పూర్తి అవుతుంది. సెకండరీ, హైయర్ సెకండరీ పాఠశాలలకు సమీకృత బోధనావళులు తయారుచేయబడినై. ప్రజాభిప్రాయంకోసం సత్వరం ప్రకటింపబడుతాయి విద్యాశాఖ విధాన నియమ నిబంధనాలను రెండు ప్రాంతాల్లోనూ సమన్వయం చేసేపని చురుగ్గా సాగుతోంది.

ఇక విశ్వవిద్యాలయ రంగమూ వెనుకబడి ఉండలేదు. రెండవ ప్రణాళిక కాలంలో కళాశాలల సంఖ్య 63 నుంచి 88 కు పెరిగింది. మూడు విశ్వవిద్యాలయాలూ విస్తరణ కార్యక్రమానికి, అభివృద్ధి కార్యక్రమానికి పూనుకున్నాయి ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వంనుంచి అభివృద్ధి గ్రాంట్లక్రింద రూ 98 6 లక్షలు వాటికి మంజూరు చేయబడినాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్లు—1956-57 లో రూ 2.90 లక్షలు, 1957-58 లో రూ. 8.5 లక్షలు, 1958-59 లో రూ 10 లక్షలు, 1959-60 లో రూ 12 75 లక్షలు ; 1960-61 లో రూ. 10.5 లక్షలు. తెలంగాణాజిల్లాల్లో ప్రభుత్వ సహాయం పొందుతూ నడుస్తున్న ఆరు కళాశాలలను వారి కోరికపై ప్రభుత్వం

తన నిర్వహణక్రిందకు తీసుకున్నది. ఈ ఏడాదిలో అలా రెండు కళాశాలలు ప్రభుత్వ నిర్వహణక్రిందకు వచ్చినై.

ఇక ఎన్. సి. సి., ఎ. సి సి. రంగాల్లో కూడా బాగా అభివృద్ధి జరిగింది. ఎన్. సి. సి. కేడెట్ల సంఖ్య ప్రణాళిక ప్రారంభంనాటి 5,692 నుండి ప్రణాళిక ముగింపునాటికి 17,118 కు పెరిగింది. అలాగే ఎ సి సి. కేడెట్ల సంఖ్య కూడా 58,675 నుంచి 1,17,443 కు పెరిగింది 1960 జనవరి నుంచి ఎన్ సి. సి. రైఫిల్స్ దళంలో 10,051 కేడెట్లు చేరారు.

ఈ ఏడాది ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ సమయమున మన రాష్ట్రపు దళం కూడా పోటీల్లో పాల్గొన్నది. మూడు పోటీల్లో మన దళం గెలుపొందిందని చెప్పటానికి గర్విస్తున్నాను—ఇంటర్-సర్కిల్ డ్రిల్లు, లైన్-డ్రెస్సింగ్ పోటీలు; ఉత్తమ బాలికదళాల ట్రోఫీ. ఇక హాజరువిషయంలో బహుమానం కూడా మన వాళ్ళకే దక్కింది మన దళానిదే "శ్రీ".

ఆంధ్రప్రదేశ్ ప్రజా గ్రంథాలయ చట్టం 1-4-1960 నుంచి అమలులోకి వచ్చింది ఆ చట్టానికి అనుగుణంగా, ప్రజా గ్రంథాలయాల ప్రత్యేక శాఖ 1-1-1961 న ఏర్పాటు చేయబడింది దృక్ శ్రవణవిద్యకు, ప్రజా గ్రంథాలయాల శాఖకు ఉపయోగపడేందుకై, హైద్రాబాదు రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి ఆనుకొనివున్న ప్రాంతంలో ఒక కట్టడం నిర్మించబడింది. దాని ఖర్చు రూ. 9 లక్షలు త్వరలో వినియోగానికి వస్తుంది.

హైద్రాబాదులోని ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాలకై తాత్కాలికమైన కట్టడం, హాస్టల్ నిర్మింపబడినై వచ్చే విద్యా సంవత్సరంలో వాటిని వినియోగించటం జరుగుతుంది.

సంస్కృత భాషను వ్యాప్తిలోకి తీసుకొనిరావటానికై ఒక ప్రత్యేక అధికారి ఇటీవల నియమింపబడ్డాడు. ఈయనకృషి రాష్ట్రమంతటికి వర్తిస్తుంది.

పాఠ్యగ్రంథాలను జాతీయంచేసే పథకం చురుగ్గా సాగిపోతోంది. మూడవ తరగతి వాచకం, మూడవతరగతి లెక్కల పాఠ్యగ్రంథం, మూడు, నాలుగు తరగతుల పాఠ్య విషయాల పుస్తకాలు మినహా, ప్రాథమికదళంలోని అన్ని పాఠ్యగ్రంథాలు జాతీయం చేయబడినై పాఠ్యపుస్తకాల పంపిణీ విధానాన్ని అభివృద్ధిపరచే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోంది—త్వరలోనే తెలియచేస్తుంది.

బేసిక్ విద్యా సమస్యల గురించి పరిశీలించేందుకై ఒక ప్రత్యేక సంఘం నియమించబడింది గౌరవసభ్యులు శ్రీ గోపాలరావ్ ఎక్కోజే దానికి అధ్యక్షులుగా ఉన్నారు. ఈ నెలాఖరులోపున యీ సంఘం తన నివేదికనుచ సమర్పిం

వచ్చు బేసిక్ విద్య విషయంలో మన భావికార్యక్రమానికి అది ప్రాతిపదికగా ఉండగలదని ఆశిస్తున్నాను.

ఇక 1961-62 బడ్జెట్‌కు వద్దాం. మొదటి రెండు ప్రణాళికల అనుభవం బట్టి, విద్యావ్యాప్తిని గురించి కేంద్రప్రభుత్వం స్థూలంగా రూపొందించిన సూత్రాలబట్టి కొన్ని ముఖ్య కార్యక్రమాలకు పూనుకొనటం జరుగుతోంది. మరి మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమవుతోంది. కాబట్టి యీ కార్యక్రమాలు అవసరం.

రాజ్యాంగంలోని 45 ఆర్టికల్‌లోని నిర్దేశక సూత్రానికి అనుగుణంగా 6-11 ఏళ్ళ పిల్లలందరకూ ఉచిత నిర్బంధవిద్యను మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో వర్తింపచేయాలని అనుకుంటున్నాం. 1961-62 లో యీ పథకం 6-7 ఏళ్ళవారికి వర్తిస్తుంది. 200 ఇంకెక్కువ జనాభావుండి పాఠశాలలు లేకుండావున్న ప్రాంతాలన్నిటిలో పాఠశాలలను ప్రారంభించాలని, అదనంగా 8,000 ఉపాధ్యాయులను నియమించాలని అనుకుంటున్నాం ప్రాథమిక పాఠశాలల్లోని బాలబాలికల సంఖ్య వచ్చే ఏడాది 28.2 లక్షలనుంచి 29 4 లక్షలకు పెరగగలదని ఆశిస్తున్నాం.

బీద పిల్లలకు, అర్హతవున్న పిల్లలకు పుస్తకాలు, పెన్సిళ్లు వగైరాలను సప్లయి చేయటానికి, మధ్యాహ్న భోజనానికి, చిన్న మొత్తమే అయినప్పటికీ, ఎంతో కొంత కేటాయింపు చేయబడింది. దీనికి దోహదంగా, ప్రజలుకూడా ముందుకువచ్చి, విరాళాలు ఇస్తారని ఆశిస్తున్నాం. స్కూళ్ళ కట్టడాల నిర్మాణానికి, ఉన్న స్కూళ్ళ అభివృద్ధికి, వరికరాల సప్లయిలకు పురపాలక సంఘాలకు, పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు గ్రాంట్లకుగాను వీలైనంత వరకు ఇలాంటి కేటాయింపుచేయబడింది. ఈ సందర్భంలో కూడా తమప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధికిగాను ప్రజలు ధారాళంగా విరాళాలు ఇస్తారని ఆశిస్తున్నాం.

మనదేశంలో ప్రాథమిక విద్యావిధానం బేసిక్ పద్ధతి ప్రకారంవుండాలని ఆమోదించటం జరిగింది మరి మూడవ ప్రణాళికకాలంలో ప్రాథమిక విద్యారంగంలో విస్తరణ కార్యక్రమం చాలా పెద్దస్థాయిలో జరుగుతుంది. కాబట్టి బేసిక్ విద్యావిధానానికిచెందిన కొన్ని ముఖ్యాంశాలనుమాత్రమే ప్రవేశపెట్టాలని ఉన్నది. ఉపాధ్యాయులకు తదనుగుణంగా కొద్దిపాటి బోధనా శిక్షణ సమకూర్చబడుతుంది బేసిక్ పాఠశాలలయొక్క, బేసిక్ రకానికి చెందని పాఠశాలలయొక్క బోధనావళులను ఏకంచేయటం జరిగింది.

1961-62 లో ప్రభుత్వానికి చెందిన పాఠశాలల ఉపాధ్యాయులకు పింఛను పథకాన్ని ప్రవేశపెట్టాలని కూడ ఉంది. అయితే సగంఖర్చు భరించటానికి కేంద్రప్రభుత్వం అంగీకరించాలి.

సెకండరీ విద్యావిషయమై మూడవ ప్రణాళికలో తలపెట్టిన అతిముఖ్య కార్యక్రమం—హైస్కూళ్ళను హైయ్యర్ సెకండరీ స్కూళ్లుగా అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని మరింత త్వరితం చేయటం వచ్చే ఏడాది 70 హైస్కూళ్లను ఇలా మార్చాలని ఉన్నది సెకండరీ విద్యావ్యాప్తి దృష్ట్యా, ఇంకెక్కువగా మాధ్యమిక పాఠశాలలను, హైస్కూళ్ళను ప్రారంభించటానికి ఏర్పాట్లు చేయ బడుతున్నాయి

రాష్ట్రప్రభుత్వంతోనూ, విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషన్‌తోనూ సంప్రదించి మూడు విశ్వవిద్యాలయాలూ తమ మూడవ పంచవర్ష ప్రణాళికను తయారుచేసినై. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలోకన్న ధారాళంగా వీటికి బ్లాక్ గ్రాంట్లను సమకూరుస్తున్నాం రెండవ ప్రణాళిక కాలంలో అమలు జరపబడిన వివిధ అభివృద్ధి పథకాలకు వచ్చేఏడాదినుంచి విశ్వవిద్యాలయాలకు గ్రాంట్ల నివ్వవని విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషన్ తెలియచేసింది ఇకముందు యీ పథకాలకు డబ్బు చూసుకొనే బాధ్యత విశ్వవిద్యాలయాలే వహించాలి ఈ సందర్భంలో ప్రభుత్వం వీటికి ఇలా సహాయపడదలచుకున్నది-సాలుసరి నిత్య (రికరింగ్) గ్రాంట్లను ఉస్మానియా విశ్వవిద్యాలయం విషయంలో 20 లక్షలు ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విషయంలో ఒక్కొక్కదానికి రూ. 10 లక్షలు పెంచాలని ప్రభుత్వం నిశ్చయించింది.

సాహిత్య సంగీత నాటక లలితకళా అకాడమీలకు అదనపు గ్రాంట్లకు, గ్రంథాలయాల అభివృద్ధికి, దృక్ శ్రవణ విద్యావ్యాప్తికి, జాతీయ కేడెట్ దళానికి, బాలబాలికల స్కౌట్లకు, గైడ్లకు, హిందీ వ్యాప్తికి, అవిటివారల విద్యకు, కేంద్ర రికార్డు ఆఫీసు భవననిర్మాణానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయబడిన సంగతి తమకు తెలుసు.

సాంకేతికవిద్య సంగతి చూద్దాం. రెండవ ప్రణాళికలో ఇందుకని చేసిన మొదటి కేటాయింపు రూ. 244 52 లక్షలు 1957-58 లో శాశ్వతంగా కొంత తగ్గించబడినా, మళ్ళీ ఆ తర్వాత అది సరిచేయ బడింది. జరిగిన ఖర్చు సుమారు రూ.288 లక్షలు ఉండవచ్చు. అంచే ప్రణాళికాలక్ష్యాన్ని చాటిపోవటం జరిగింది.

ఉన్న సంస్థలను విస్తరించటంలోనూ, సాంకేతిక విద్యకు కొత్త సౌకర్యాలను కల్పించటంలోనూ, రెండవ ప్రణాళికక్రింద చాలా పురోభివృద్ధి జరిగింది అనంతపురం కాకినాడల్లోని రెండు ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలల్లోనూ, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజనీరింగు కళాశాలలోనూ విద్యార్థుల ప్రవేశ సంఖ్యను పెంచటం జరిగింది. ఇంజనీరింగు విద్యారంగంలో ప్రీ-ప్రొఫెషనల్ విధానం ప్రారంభించ బడింది. కాకినాడలో పెలి-కమ్యూనికేషన్ ఇంజనీరింగులో ఒక కొత్త బోధనావిధానం ప్రవేశపెట్టబడింది తిరుపతి, వాల్తేరుల్లో కొత్తగా రెండు విశ్వవిద్యాలయ ఇంజనీరింగు కళాశాలలు ప్రారంభించ బడినై. కేంద్రప్రభుత్వం సూచించిన పథకంక్రింద వరంగల్లులో ఒక ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాల ఏర్పాటు చేయబడింది. ఇందుకు రాష్ట్రప్రభుత్వం 250 ఎకరాల స్థలాన్ని, తాత్కాలికంగా కట్టడాలను సమకూర్చింది. నిరంతర ఖర్చులో సగభాగాన్ని భరిస్తుందికూడా. మొదటి ప్రణాళిక ముగింపునాటికి ఇంజనీరింగు కళాశాలల్లో 800 సీట్లు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య 1,020 సీట్లకు పెరిగింది.

అనంతపురం కాకినాడల్లోని ఇంజనీరింగు కళాశాలల కొత్త కట్టడాల నిర్మాణం రెండవ ప్రణాళికకాలంలో పూర్తి అయింది. కొత్తగా హాస్టెల్ కట్టడాలు, వరికరాలు సమకూర్చబడినాయి. రెండవప్రణాళిక ప్రారంభంనాటికి రాష్ట్రంలో మూడేమూడు పాలిటెక్నిక్కులు మాత్రమే ఉండేవి. మరి ఇప్పుడు, 16 ఉన్నాయి - మూడు ప్రయివేటు రంగానివి మిగతావి ప్రభుత్వానివి. మొదటి మూడు పాలిటెక్నిక్కుల విద్యార్థులసంఖ్య పెంచబడింది. పాలిటెక్నిక్కుల్లో మొత్తం విద్యార్థుల ప్రవేశసంఖ్య ఇప్పుడు 2,310 ప్రణాళిక ప్రారంభంనాటికి ఆ సంఖ్య 460 మాత్రమే. డిప్లొమా స్థాయికి చెందిన రెండు మైనింగు బోధనాసంస్థలుకూడా కొత్తగూడెం, గూడూరుల్లో ఏర్పాటు చేయ బడినాయి. ఒక్కొక్కదాని సాలుసరి విద్యార్థుల సంఖ్య 40.

హాస్టెళ్ళతోసహా కట్టడాల నిర్మాణానికి, వరికరాల సప్లయికు భారీ కార్యక్రమం అమలు జరుపబడుతోంది. చాలా సంస్థలకు తగిన ఏర్పాట్లు చేయ బడినై మిగతా వాటి విషయంలో కార్యక్రమం మూడవప్రణాళిక కాలంలో కొనసాగింపబడుతుంది.

వృత్తి పనివారల శిక్షణలోకూడా విస్తారంగా అభివృద్ధి జరిగింది. కొత్తగా మూడు పారిశ్రామిక శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయబడినై. రెండవ ప్రణాళిక ప్రారంభంనాటికున్న అయిదు ప్రభుత్వ సంస్థలను విస్తృత పరచటం జరిగింది. రెండు ప్రయివేటు సంస్థలతోపాటు ఇవి అభివృద్ధి చేయబడినై.

మొత్తంమీద రెండవ ప్రణాళిక కాలంలో 2,120 సీట్లు లభించేట్లు ఏర్పాటు చేయబడినై. ఈ సంస్థలో శిక్షణ పొందుతున్నవారి సంఖ్య ఈనాడు 3,736 కు పెరిగింది.

ఈ సంస్థలన్నిటికి స్థలాలు సంపాదించబడినాయి. కట్టడాలు నిర్మింప బడినాయి. లేదా నిర్మింపబడుతున్నాయి. పరికరాలుకూడా సమకూర్చబడినై. విశాఖపట్నం, హిందూస్తాన్ షిప్‌యార్డ్‌లో యీ యేడాది అప్రెంటిస్ షిప్ శిక్షణపథకం ప్రవేశపెట్టబడింది. 120 మంది శిక్షణ పొందగలరు

వృత్తి విద్యకుచెందిన ఇతర రంగాల్లోకూడా అభివృద్ధి జరిగింది సికింద్రాబాదు, విజయవాడల్లో రెండు కొత్త సంగీత నృత్య సంస్థలు ఏర్పాటు చేయబడినై. లలితకళలు, నిర్మాణశాస్త్రపు ప్రభుత్వ కళాశాల నిర్మాణశాస్త్ర విభాగానికి అదనపు సిబ్బంది మంజూరు చేయబడింది — కేంద్రప్రభుత్వపు ప్రమాణాలకు అనుగుణంగా. ఈ కళాశాల డిప్లొమాను అఖిలభారత సాంకేతిక విద్యాసంస్థ నిర్మాణశాస్త్రపు జాతీయ డిప్లొమాకు సమానంగా త్వరలో గుర్తించగలదని ఆశిస్తున్నాం సికింద్రాబాదు, తిరుపతి, కాకినాడల్లో ఇప్పటి ప్రభుత్వ పాలిటెక్నిక్కులకు అనుబంధ శాఖలుగా, మూడు జూనియర్ సాంకేతిక పాఠశాలలు ప్రారంభించబడినాయి.

ఇంజనీరింగ్ కళాశాలలకు, పాలిటెక్నిక్కులకు తగిన బోధకులను సంపాదించటం కష్టంగానే ఉంటోంది. ఇప్పటి జీతాలు ఏమంత ఆకర్షవంతంగాలేవు తత్ఫలితంగా సమర్థులైనవారు వీటిజోలికిరారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం ముందుకువచ్చి, ఇప్పటి జీతాలకు, తాను సూచించిన సవరించిన జీతాలకు మధ్యనున్న తేడాను అయిదేళ్లపాటు భరిస్తానని మాటయిచ్చింది. ఏడాదికి అదనంగా రూ 11 లక్షలకుపైగా ఖర్చు అయినా, రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను అంగీకరించింది. కొత్త జీతాలు 1960 ఫిబ్రవరి నుంచి అమలులోకి వచ్చినట్లు లెక్క. ఈ జీతాలు బాగానే ఉన్నాయి. సమర్థులైన యువకులు ఇక ఈ సంస్థల్లో చేరగలరని ఆశిస్తున్నాను

1961-62 ప్రణాళిక కార్యక్రమం క్రింద శ్రీకాకుళంలో కొత్తగా ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్కు, విజయవాడ వరంగల్లుల్లో రెండు జూనియర్ సాంకేతిక పాఠశాలలు ఏర్పాటు చేయబడుతాయి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో బాలికలకై ఒక్కొక్క ప్రాంతానికి ఒకటి చొప్పున రెండు పాలిటెక్నిక్కులను ఏర్పాటు చేయాలని ఉందికూడా. వీటిలో రేడియో ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, డ్రాఫ్ట్స్‌మన్‌షిప్, సెక్రటేరియట్ విధానాల్లో శిక్షణఇవ్వబడుతుంది.

వృత్తివనివారల శిక్షణ పథకంక్రింద, విశాఖపట్నం, ఉయ్యూరు, నెల్లూరు, కాకినాడ, వరంగల్లులోని పారిశ్రామిక శిక్షణ సంస్థలు, 1961-62 లో అదనంగా 400 సీట్లను సమకూర్చేట్టుగా విస్తరించబడుతాయి

మొదటి ప్రణాళికకాలంలో వృత్తివనివారల శిక్షణతోసహా సాంకేతిక విద్యపై జరిగిన మొత్తం ఖర్చు రూ. 29.61 లక్షలు ఉంది. రెండవ ప్రణాళికలో జరిగిన ఖర్చు రూ 268 లక్షలు మూడవ ప్రణాళికలో కేటాయించిన ఖర్చు రూ. 385 లక్షలు

స్కాలరు షిప్పులకుగాను ఒక పథకం, బుచాల స్కాలరుషిప్పులకుగాను మరొక పథకం 1960-61 లో ప్రవేశపెట్టబడి, 1961-62 లో మళ్ళీ ప్రతిపాదింప బడినాయి. మొదటి పథకం క్రింద, స్కూలుఫైనల్ సంవత్సరంలో బీద విద్యార్థులకు, అర్హతగల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, గ్రాంటులకు గాను రూ. 5,00,000 ల మొత్తం కేటాయించబడింది. ఈ పథకం కళాశాలల్లో పాలిటెక్నిక్కుల్లో వున్న బీద విద్యార్థులకు, అర్హతగలవారికి వర్తిస్తుంది. ఈ విధంగా బుద్ధిశాలురైన వేదవిద్యార్థులకు సహాయం లభిస్తుంది. రెండవ పథకం క్రింద, ఇంజనీరింగ్, వైద్య, వ్యవసాయం, పశు వైద్య కళాశాలల్లోని పాలిటెక్నిక్కుల్లోని విద్యార్థులకు వడ్డీలేని బుచాలు మంజూరు చేయబడుతై. ఇందుకై రూ 8,00,000 లు కేటాయించబడినాయి ఈ పథకం కూడా వేద కుటుంబాలకుచెందిన బుద్ధిశాలురైన విద్యార్థులకు ఉపయోగపడుతుంది

పురావస్తు పరిశోధన శాఖ త్రవ్వకాలు, దొరికినవాటిని భద్రపరచటం, వాటిని గురించిన సమాచారాన్ని ప్రకటించటం వగైరా పనులు చూస్తుంది. 1960-61 లో కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరుచేసిన రూ. 1 లక్షతో, నాగార్జునకొండవద్ద యేలేశ్వరం సమీపంలో త్రవ్వకాలను ప్రారంభించటం జరిగింది ఫలితాలు ఆసక్తిని కలిగిస్తున్నాయి. ఏనాటివో, ఇక్ష్వాకులనాణాలు, రోమన్ నాణాలు దొరికినై. ఏలేశ్వరంవద్ద దొరికినవాటిని ప్రదర్శించటానికి గాను హైద్రాబాదులో ఒక కట్టడం నిర్మింపబడుతోంది. ఈ ఏడాది యీ శాఖ చాలా ప్రచురణలను ప్రచురించబోతోంది. ఇవి పాఠకులకు ఆసక్తికలిగించేవిగా ఉంటాయి

మొదటి ప్రణాళికతో పోల్చిచూస్తే, రెండవ ప్రణాళికకాలంలో అన్ని విద్యారంగాల్లోనూ ఎంతో పురోభివృద్ధి జరిగింది. రాష్ట్రం అంతటా ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్యను ప్రారంభించటంతో, మూడవ ప్రణాళిక ఒక కొత్త శకానికి నాందిగా ఉంటుంది. రెండవ ప్రణాళిక ముగిసి, మూడవ ప్రణాళిక ఆరంభం కావటంతో, త్వరలో మనకున్న అవరోధాలు, అవాంతరాలు తొలగి

పోగలవని ఆశిద్దాం. ఆర్థికాభివృద్ధికి విద్యావ్యాప్తి చాలా అవసరం. కేవలం డబ్బు లెక్కలను చూచేవారు విద్యకున్న ప్రయోజనాన్ని తగినంతగా గుర్తించకపోవటం కద్దు ఇది దురదృష్టం. విద్యారంగంలో పురోగమించిన దేశాలే ఆర్థికంగాకూడా అభివృద్ధిచెందినవని చరిత్ర చెపుతోంది. పరిశ్రమలు, వ్యవసాయం, వ్యాపారం, ఇవన్నీకూడా విద్యా వ్యాప్తిచేస్తేనే, సరిగా అభివృద్ధిచెందగలవు ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. ఇవి రెండూ కలసి ముందుకు సాగిపోవాలి. విద్యారంగంలో పెట్టే పెట్టుబడి మనుష్యులకోసంచేసే పెట్టుబడి. ఇది ఆర్థికాభివృద్ధికి అవసరం మాత్రమే అనేది అందరకూ సోకాలి. అభ్యుదయ ప్రభావం అందరిపై ప్రసరించాలి. ఇలా ప్రతి పౌరుడికి అభివృద్ధి అనేది వర్తించాలంటే, అందుకు విద్యయే మార్గం. దాన్ని విస్తార ప్రాతిపదికపై పర్పరచాలి.

సమాజపు విద్యాభివృద్ధికి, ఒక కొత్త సాంఘిక వ్యవస్థకు పునాదులు వేయటానికి పూనుకుంటున్న వివిధ కార్యక్రమాల గురించి క్లుప్తంగా సమీక్ష చేశాను. అయితే ప్రతి స్థాయిలోనూ ప్రభుత్వకృషికి తోడు ప్రజలు, వారి ప్రతినిధులుకూడ ముందుకు వచ్చి పాటుపడితేనే వీటి పూర్తి ఫలితాలు సిద్ధిస్తాయి. గ్రామస్థాయినుంచి రూపొందించుకొని వచ్చే నాయకత్వంమీద మన ప్రయత్నాలు విజయం చాలావరకు ఆధారపడి ఉంది దేశాన్ని అభ్యుదయమార్గాన నడిపించగల నాయకులను రూపొందించటం విద్యకు పరమావధి. నా ప్రసంగాన్ని ముగించే ముందు, ఎమర్సన్ మహాకవి వాక్యాలను ఉదాహరిస్తాను

జాతికి శక్తినీ ఉన్నతినీ
సమకూర్చేది సంపదకాదు,
సత్యంకోసం ఎట్టి బాధలనైనా సహిస్తూ
మానాభిమానాలకోసం స్థిరులై నిలిచే మానవులుగాని!
అందరూ నిద్రలో అణగియున్న వేళల
అవిశ్రాంతంగా పనిచేసే వీరులూ -
అందరూ భీరులై పారిపోయే వేళల
అదరిపోక నిలిచే ధీరులూ -
వీరు నిర్మిస్తారు జాతి సౌధానికి స్తంభాలు
ఆకాశం అందేటంత ఉన్నతంగా!

ఇప్పుడు గౌరవసభ్యులు వారివారి విలువైన, బరువైన సలహాలను ఇవ్వమని, అధ్యక్షా, తమద్వారా కోరుతున్నాను. అయితే, అవి కేవలం

విమర్శనాపూర్వకంగా మాత్రమేగాక, నిర్మాణాత్మకమైన విమర్శనలద్వారా సహకరించవలసినదిగా కోరుతున్నాను.

Temporary Chairman : Motion moved.

Sri P. Rajagopal Naidu : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not supplying mid-day meals in the Schools in non-block areas though they consist of poor children.

To reduce the allotment of Rs 17,43,08,000 for Education by Rs. 100

For not giving grants for buldings in Secondary Schools.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not supplying Text books to elementary schools even after 3 or 4 months of the opening of the schools,

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For the inefficiency of the Government in handling the printing of text books and in not abandoning of nationalisation of text books.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not introducing agriculture as a subject in the Elementary Schools and High Schools in the State.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not allowing graduates to appear for M. A. examinations privately.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not having a separate course for marketing to train marketing officers to be efficient to regularise

markets and to introduce new methods in the market administration.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For paying lip sympathy towards basic Education.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not opening a College at Chittoor.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For not starting a Polytechnic at Chittoor.

Temporary Chairman : Motions moved.

Sri G. Yellamanda Reddy : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

రాష్ట్రములో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలోను విశ్వవిద్యాలయాల లోను పనిచేయు ఉపాధ్యాయులందరికి న్యాయమైన వేతనాలు యింతవరకు యివ్వనందుకుగాను

Temporary Chairman : Motion moved.

Sri S. Vemayya : I beg to move:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

నెల్లూరులో ఒక బాలిక కళాశాలను నెలకొల్పమని కోరుటకు

Temporary Chairman : Motion moved.

Sri Basav Maniah : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To express that the Jogipet Middle-cum-High School is being run in primary type building at Andhole Taluq, Medak District.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For the failure of Government in providing buildings to Primary Schools in Andole Taluq, Medak District.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

For the failure of Government in not increasing the salaries of sweepers of Primary schools.

Temporary Chairman : Motions moved.

Sri N. Peddanna : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To impress upon the Government to sanction the Housing Scheme specially for low paid Teachers.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To discuss the failure of the Government to extend cheap education facilities.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To discuss the attitude of the Government towards linguistic minorities.

Temporary Chairman : Motions moved :

Sri S. Vemayya : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా ఉడ్‌హవుస్ పేటలో పాఠశాల నెల కొల్పుటలో జాప్యము జరుగుచున్నందులకు.

Temporary Chairman : Motion moved.

Sri N. Venkayya : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ప్రయివేటు గ్రంథాలయములకు గ్రాంట్లు తగినంత ప్రత్యేకించకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల వేతనములు తగినంత పెంచ నందుకు.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ప్రాథమిక పాఠశాలల బాలికల విద్యాభివృద్ధికి తగిన చర్యలు తీసు కొనకపోవుట గురించి

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

రీజనల్ ఆఫీసులు అనవసరమని గుర్తించకపోవుట గురించి.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

దినదినము విద్యాశాఖలో పెరిగిపోవుచున్న దుబారా వ్యయములు గురించి.

Temporary Chairman : Motions moved.

Sri S. Vemayya : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

రాష్ట్రములో విద్యాస్థాయి పడిపోతున్నందుకూ, ఎస్. ఎస్. ఎల్. సి. లో ఎక్కువ శాతము తప్పిపోకుండావుండే మార్గాలను అమలు జరుపలేక పోయి నందులకూ.

Temporary Chairman : Motion moved.

Sri Uppala Malsoor : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

గ్రామాలలో పాఠశాల భవనాలు, మరియు విద్యార్థులు కూర్చొనుటకు కనీసం మేజాలు కాకపోయినా, చాపలైన లేనందున, వర్షాకాలమందు కొన్ని స్కూళ్ళ పైకప్పులు సరిగాలేని కారణాన మూతబడుచున్నప్పటికి శ్రద్ధ తీసుకో నందున.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

సూర్యాపేటలోని జె బి. ఎన్. భవనము గోడలు నలువైపుల బీటలు కారి ప్రమాదస్థితిలో ఉన్నవని తెలిసినిగూడా ప్రభుత్వముగాని, అక్కడ మునిసి పాలిటీ గాని బాగుచేయ బూనుకోనందున

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

స్కూళ్ళలోని టీచర్లను రాజకీయకక్షలతో అధికారులు, లేక పాలక వర్గము తమ యిష్టమువచ్చినట్లు మార్చుటవలన టీచర్లేగాకుండా, విద్యార్థులు గూడ తమ విద్యకు భంగము కలుగుచూ యిబ్బంది పడుచున్నా దీనిని గుర్తించ నందున.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

స్కూళ్ళలో టీచర్లకు యివ్వవలసిన జీతాలు అవి తక్కువే అయినా సకాలంలో యివ్వకుండా రెండు, మూడు నెలలవరకు గూడా అందకపోయి అప్పులవారిచే బాధపడలేక, ఆ పనులచుట్టు తిరగలేక స్కూళ్ళకే వెళ్ళలేనిస్థితి వచ్చినందున

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

స్కూలులో అన్ని తరగతులకు వాటి విద్యార్థులకు బోధించుటలో ఏలాంటి అర్హతలు లేనటువంటి కొంతమంది టీచర్లను అప్పాయింటు చేస్తూ తమ ప్రయోజనాలను నెరవేర్చుకొంటున్నా పాలకవర్గ స్వభావంవలన విద్యాభి వృద్ధి దినదినం క్షీణించుచున్నందున

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

సూర్యాపేట తాలూకాలో స్కూళ్ళలో చదువుకొను హరిజన వెనుక బడిన కులాల విద్యార్థికిచ్చే స్కాలర్‌షిప్ ఫారాలను సకాలంలో అందించినందున కొందరికి స్కాలర్‌షిప్పులే దొరకనందున.)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

పరీక్షాసమయాలలో ప్రశ్నాపత్రాలను సకాలంలో అందించుటగాని, విద్యార్థులు చదువనట్టి సబ్జెక్టులను ఆ సబ్జెక్టులను బోధించగల అర్హత క్లాసు టీచర్లకు లేకపోవటంవల్ల పరీక్షలలో ఎక్కువమంది విద్యార్థులు పాస్ కానందున.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(పరీక్షాసమయంలో ప్రశ్నాపత్రాలను సకాలంలో అందించుటగాని, విద్యార్థులు చదువనట్టి సబ్జెక్టులను బోధించగల అర్హత క్లాసుటీచర్లకు లేక పోవటంవల్ల పరీక్షల్లో ఎక్కువమంది విద్యార్థులు పాస్ కానందున.)

Temporary Chairman : Motions moved.

Sri Vavilala Gopalkrishnayya : I beg to move:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

To impress upon the Government to allot more grants to the pre-primary education.

To reduce the allotment of Rs. 17,43,08,000 to impress upon the Government to start the Guntur University and to start post-graduate courses at Guntur.

To reduce the allotment of Rs. 17,43,08,000 for Edncation by Rs. 100

To impress upon the Government to start Rural University atonce.

Temporary Chairman: Motions moved.

Smt. A. Kamala Devi: I beg to move:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(తెలంగాణా ఉపాధ్యాయులకు వేసకమిటీ నిర్ణయించిన స్కేళ్ళను అందరికి వర్తింపచేయుటలో ప్రభుత్వం జాగు చేస్తున్నందులకు)

Temporary Chairman: Motions moved.

Sri N. Peddanna: I beg to move:

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా గిరిదేవిపేట గ్రామంలో హైస్కూలు నిర్మించి అచ్చటి విద్యార్థులకు విద్యను నేర్పించలేక పోయినందుకు)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(ఖమ్మంజిల్లా వెంకటాపురం తాలూకాలో రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మించిన పక్కా స్కూలు బిల్డింగులు 1 లింగాపురం 2. ప్రగళ్ళపల్లి 3 జగన్నాధపురం కాలనీ 4 గుముడిదొడ్డి 5. చంద్రుపట్ల గ్రామాలలోనివి శిథిలమైనందుకు)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(ఖమ్మంజిల్లా వెంకటాపురం తాలూకా చంద్రుపట్ల గ్రామంలో హయ్యరు ఎలిమెంటరీ స్కూలు నిర్మించనందుకు)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా చట్టి గ్రామంలో హయ్యరు ఎలిమెంటరీ స్కూలు నిర్మించనందుకు)

Temparary Chairman . Motions moved.

Sri S. Vemayya : I beg to move :

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

ఉపాధ్యాయుల రిహైరింగ్ ఏజి లిమిట్ 60 సంవత్సరాలుగా యేర్పాటు చేయమని కోరుటకు)

Temporary Chairman : Motion moved.

Sri L. Venkat Reddy : I beg to move ·

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(నిజామాబాదు జిల్లాలోని చిన్నూరు బేసిక్ ట్రైనింగు సెంటరు నడుపుటలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని చర్చించుటకు గాను)

(2 నిజామాబాదు జిల్లాలోని చిన్నూరు బేసిక్ ట్రైనింగు కేంద్రములో ఉన్న అధ్యాపకులున్న మిలిటరీ క్వార్టర్సు నివాస యోగ్యంగా లేనప్పటికి రెండు వసూలుచేయు పద్ధతిని చర్చించుటకు గాను)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(తెలంగాణా అధ్యాపకుల వేతనముల సమస్యను పరిష్కరించుటలో విఫలత చెందినందులకు చర్చించుటకు గాను)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(మల్టీపర్పస్ హైస్కూళ్ళ విద్యార్థులకు పెంచబడిన ఫీజు కారణంగా వేద, మధ్య తరగతి విద్యార్థులు విద్య సభ్యసించజాలక పోవటంను గురించి చర్చించుటకు గాను)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(నల్లగొండ జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగు కళాశాలలు తెరవక పోవడంవల్ల కలుగుతున్న విద్యార్థుల యిబ్బందులు చర్చించుటకుగాను)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడెం తాలూకా కేంద్రాల్లో పాలిటెక్నిక్ కాలేజీలు, లేక వ్యవసాయ కాలేజీయైనా తెరువక పోవటంను గురించి చర్చించుటకు గాను)

To reduce the allotment of Rs. 17,43,08,000 for Education by Rs. 100

(మల్టీపర్పస్ హైస్కూల్సు నడిపించుటలో జరుగుతున్న నిర్లక్ష్య వైఖరిని చర్చించుటకు గాను)

Temporary Chairman : Motions moved.

*శ్రీ పి హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి) : అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు విద్యాపద్దుపై చేసిన ప్రసంగాన్ని—విలువైన, అందమైన ప్రసంగాన్ని—వినే అవకాశం దొరికింది. దానిని కొంతవరకు స్టడీ చేయుటకు కూడ అవకాశం కలిగినందుకు నేను మంత్రిగారికి అభినందనలు తెలియజేయుచున్నాను.

ఉపన్యాసమును ప్రారంభించేముందు భారతదేశాన్ని, యావత్ విద్యా ప్రపంచాన్ని శోకసాగరములో ముంచి, తీరని నష్టాన్ని మనకు కలుగజేసి, ముఖ్యంగా విశ్వవిద్యాలయ విద్యానిర్మాణానికి తీరని లోటు కలుగజేసిన డాక్టర్ వి. యస్. కృష్ణగారి అస్తమయమునకు చింతిస్తున్నాను. వారి

అస్తమయం ఒక్క విశ్వవిద్యాలయములకేగాక, మొత్తం భారతదేశమునకే ఒక తీరనిలోటు అని మరొకసారి మనవిచేస్తూ యీ సందర్భములో వారి కుటుంబమునకు సానుభూతిని తెలుపడం నా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాను.

అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు మనవిజేసినట్లు ఈ డిమాండుయొక్క ప్రాముఖ్యతను నేను మరలమరల వివరించవలసిన అవసరంలేదు. గత సంవత్సరం 60-61 లో—రివైజ్డు ఎస్టిమేట్సు ప్రకారం రు 18,12,8000 లు అయితే యీ సంవత్సరం రు. 17,48,8000 లు మాత్రమే కనబడుతున్నవి. ఆ వివరాలు ఎలావున్నప్పటికి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలములో విద్యాపద్దుపై వదికోట్లవరకు ఖర్చు పెట్టారనేది స్పష్టంగా కనబడుతున్నది. తృతీయ ప్రణాళికలో 28 కోట్ల 61 లక్షరూపాయలు కేటాయిస్తున్నాము మొదటి ప్రణాళికలోకంటే రెండవ ప్రణాళికలో హెచ్చుగా మొత్తాలు కేటాయించుకుని బాధ్యతలు నెరవేర్చడానికి పూనుకోనడం జరిగింది. తరువాత, మూడవ ప్రణాళికలో అంతకుమించిన బాధ్యతలను స్వీకరించడానికి మనం సంసిద్ధులము కావలసిన అవసరము వున్నది. అందుకు ఈ బడ్జెటు ప్రతిపాదనలు గాని, మూడవ ప్రణాళిక ప్రతిపాదనలుగాని సూచనప్రాయముగా వున్నవని మనం అర్థం చేసుకొనవచ్చును. మంత్రిగారు తమ ఉపన్యాసములో రెండవ ప్రణాళికలో వచ్చిన మార్పులను ఋజువుచేస్తూ కొన్ని ముఖ్యమైన విషయములను చెప్పారు. ఈ సంవత్సరపు బడ్జెటులో ప్రతిపాదనలద్వారా విద్యారంగములో చేయగల ముఖ్యమైన మార్పులనుగూర్చి సూచనలుకూడ చేశారు. వాటిని గురించికూడ కొంతవరకు మనవి జేయడము అవసరము. ద్వితీయ ప్రణాళికాంతానికి మనకి 67 కళాశాలలు వుంటే, ఇప్పటికి 61 వరకు చేసుకోగలిగాము. అది గణనీయమైన మార్పుగా మనం గమనించాలి. అది విద్యావేత్తలు, ఆంధ్రప్రజలు సల్పిన కృషిఫలితమని నేను మనవి జేస్తున్నాను. ప్రత్యేకంగా తెలంగాణాలోనున్న ఆరు ప్రైవేటు కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సక్రమంగా నడవవలసినదనే ప్రజలకోర్కెను అంగీకరించి, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడిపించడం జరుగుతున్నది. విశ్వవిద్యాలయాలకు కూడ గత అయిదు సంవత్సరములలో దాదాపు 98 లక్షల రూపాయలవరకు గ్రాంటురూపముగా యిచ్చి వాటి అభివృద్ధికొరకు ప్రభుత్వం పాటుపడింది. అదికూడ మంత్రిగారు తమరిపోర్టులో చెప్పారు. అదికూడ మనం గమనించవలసిన విషయం

మరొక ముఖ్యవిషయం — ద్వితీయప్రణాళికాంతమువరకు ఇంజనీరింగ్ కాలేజెస్‌లో మూడువందలమంది విద్యార్థులను మాత్రమే చేర్చుకొనగల కెపా

సిటీ వుంటే యిప్పుడు దాదాపు వెయ్యియిరవై మంది విద్యార్థులను చేర్చుకొనే అవకాశము మనకు వున్నది. ఇది చాలా ముఖ్యమైన విషయంగా నేను మనవి చేస్తున్నాను. (At this stage, the Minister for Education was seen in conversation with a Member)

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు కనీసం అపోజిషన్ నుండి చేయబడుతున్న యీ మొదటి ఉపన్యాసమునైనా మంత్రిగారు శ్రద్ధగా వినవలసిందిగా నేను అపోజిషన్ తరపున కోరుతున్నాను

శ్రీ సి హెచ్. రాజేశ్వరావు : నేను మంత్రిగారి ఉపన్యాసమునుగూర్చియే ప్రస్తావిస్తున్నాను నా ద్వారా మంత్రిగారు మరొకసారి తమ ఉపన్యాసమును అర్థముచేసుకుంటే బాగుంటుంది.

పాలిటెక్నిక్ కళాశాలలను మూడింటినుండి పదహారువరకు చేసుకోగలిగినాము కొన్ని ఇండస్ట్రియల్ క్రాఫ్ట్ ట్రెయినింగుస్కూల్సునుకూడ ఏర్పాటు చేసుకున్నాము. కొన్ని మైనింగు ఇన్స్టిట్యూషన్సునుకూడ ఏర్పాటు చేసుకున్నాము ఈ విధంగా టెక్నికల్ విద్యలోకూడ కొంత అభివృద్ధి జరిగినమాట వాస్తవం ఇదికూడ మనం రికార్డు చేసుకోవలసిన విషయం. ఈ సమయములో మంత్రిగారు ఫ్యూచర్ ప్రపోజల్స్‌కూడ మనముందు పెట్టారు. వాటినిగూర్చి తెలియజేస్తాను జిల్లాపరిషత్తులు, పంచాయితీసమితులు యీనాడు ప్రధాన పాత్రవహిస్తున్నవి. కాబట్టి విద్యాశాఖతరపున సమితులలో ఎడ్యుకేషనల్ ఎక్స్టెన్షన్ ఆఫీసరుకు, జిల్లా పరిషత్తులో డెప్యూటీ సెక్రటరీ హోదాలో ఒక ఆఫీసరును ఏర్పాటుచేస్తానుని తమ ప్రసంగములో తెలియజేశారు. విశ్వవిద్యాలయముల గ్రాంట్లకు సంబంధించి, ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు 80 లక్షలు, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయములకు పది, పది లక్షల చొప్పున కేటాయిస్తామనికూడా వారు ప్రత్యేకంగా చెప్పారు. ఈ సంవత్సరం ఇంజనీరింగు పాలిటెక్నిక్ కళాశాలలతో మంచి స్టాఫ్‌ను నియమించుటకు గాను కేంద్ర ప్రభుత్వం యిచ్చే గ్రాంట్సును, సహాయమును తీసుకుని తమ వంతునుండి 11 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి యీ కార్యక్రమమును నిర్వహించబోతున్నామని, వారి పే స్కేల్సు కూడ పెంచబోతున్నామని చెప్పారు. ఇది చాలా సంవత్సరముల తరువాత మొదటిసారిగా వినడం జరుగుతున్నది ఉపాధ్యాయుల వేతనములకు సంబంధించిన యీ విషయము ముఖ్యమైనదని నేను మనవి చేస్తున్నాను

తరువాత-యీ సంవత్సరం 5 లక్షల రూపాయలు విద్యార్థుల స్కాలర్‌షిప్పుకొరకు, మూడు లక్షలు పేదవిద్యార్థుల యింటరెస్టు ఫ్రీ లోన్సుకూడ

యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించడం ముఖ్యమైనది. అన్నిటికంటే సంతోష కరమైన విషయం విద్యామంత్రిగారు 1965-66 లో ఒక కొత్త విశ్వవిద్యాలయ మును స్థాపిస్తామని తమ ప్రసంగములో తెలియజేశారు. అది నాకు చాలా సంతోషమును కలిగించినది. దయచేసి మంత్రిగారు తెలంగాణాలోనున్న వెనుక బడిన తనాన్ని, విద్యావ్యాప్తికి ఏర్పడుతున్న ఆటంకాలను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఏర్పాటుచేయదలచుకున్న విశ్వవిద్యాలయమును తెలంగాణా ప్రాంత ములో - ఎంత వెనుకబడిన ప్రదేశములోనైనాసరే - ఏర్పాటుచేసి ఇక్కడ విద్యావ్యాప్తికి దోహదము కలుగజేయవలసినదిగా కోరుతున్నాను. వారా విధంగా తప్పక చేస్తారని ఆశిస్తున్నాను

(*Sri P. Rajgopala Naidu in the Chair*)

ఈ సందర్భంలో నేనీ విషయం మనవిచేయక తప్పదు. నేను ఇదివరకే చెప్పినట్లు డాక్టరు కృష్ణాగారి అస్తమయంతో ఆంధ్ర విశ్వవిద్యాలయపు వైస్-ఛాన్సలరు నియామకం గురించి పత్రికాలోకంలోను, వ్యక్తులద్వారాను కూడ వినపడుతున్నది. ఇంత ఉన్నతస్థానము నలంకరించే వ్యక్తి మంచి అనుభవం గలవారుగా ఉండాలి. సెక్రటరీలకు, ఇతర ఉద్యోగస్తులకు అర్హత లేదనికాదు. విద్యావిధానంలో, విద్యావ్యాపకంలో, ప్రజాస్వామ్య పద్ధతులలో మంచి అనుభవం సంపాదించినవారు మనకు చాలమంది ఉన్నారు. శాసనసభలలో ఉన్నారు. బైటకూడ ఉన్నారు. అటువంటివారి విషయం ఆలోచించి వేయాలి గాని routine వ్యవహారంగా చూడకూడదని నేను ప్రత్యేకించి మనవి చేస్తున్నాను ఇక్కడ చాలమంది విద్యావేత్తలున్నారు. తెలంగాణాలో శ్రీ ఎక్కోటేగా రున్నారు. గొప్ప విద్యావేత్తలు. వారు ఈ ఒక్క యూనివర్శిటీకే కాదు, భారతదేశంలోని ఏ ఒక్క యూనివర్శిటీకైనా వైస్-ఛాన్సలరుగా పనిచేయగల శక్తిసామర్థ్యాలు కలిగివున్నారు. ఈలాంటి వ్యక్తులను ప్రభుత్వం, ముఖ్యంగా విద్యామంత్రిగారు గమనంలో ఉంచుకోవాలని నేను ఈ సందర్భంలో ప్రత్యేకంగా కోరుతున్నాను.

రెండవ పంచవర్షప్రణాళిక ముగిసే సమయానికి విద్యావిషయంలో ఎంతో ప్రధానమైన మార్పు వచ్చిందనుకొన్నాము. 8 వ ప్రణాళికలో చాల ముఖ్యమైన మార్పులు తేవాలని బడ్జటులో కేటాయించుకోవడం జరుగుతోంది రెండవ ప్రణాళిక ప్రారంభంలో 1-5 తరగతుల వీరులో 28,59,000 మంది ఉన్నారు. మూడవ ప్రణాళిక ప్రారంభదశలో 28,20,000 మంది విద్యార్థులను 1-5 తరగతుల గ్రేడులో చూస్తున్నాము. గత 5 సంవత్సరములలో దాదాపు 5 లక్షలమంది విద్యార్థులను 1-5 గ్రేడులో చేర్చుకోగలిగాము. మూడవ

ప్రణాళిక లక్ష్యం 1-5 గ్రేడులో ఇంకా అదనంగా 16 లక్షల విద్యార్థులను చేర్చుకోవాలని ఉన్నది మూడవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో నిర్ణయించుకున్న కార్యక్రమాలలో ఉన్నది. గత 5 సంవత్సరాలలో ఇంత డబ్బు ఖర్చుచేసి 5 లక్షల సీట్లును పెంచుకోగలిగితే 16 లక్షలమందిని అదనంగా చేర్చుకోడానికి యింకా మూడు, నాలుగు రెట్ల వరకూ ఈ కార్యక్రమాన్ని సాగించాలి. 5 సంవత్సరాలలో చేసినపని ఆదామాషాన ఒక్క సంవత్సరంలో చేయవలసిన కర్తవ్యం మనందరిపైనా ఉన్నది. ఇది చాల ముఖ్యమైన బాధ్యత. కాన్స్టిట్యూషన్ ప్రకారం 8 వ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకైనా గాని compulsory free and primary education 6-11 సంవత్సరముల వయస్సుగల పిల్లలందరికీ అందివ్వడంలో 82% వరకు జయప్రదమయ్యే అవకాశం ఉన్నది. ఈ మహత్తరమైన బాధ్యతను మరచిపోకూడదు 6, 8 తరగతుల మధ్యగల విద్యార్థులు రెండవ ప్రణాళిక ప్రారంభంలో 8 లక్షలమంది ఉండేవారు, రెండవ ప్రణాళిక ఆఖరుకు 8,55,000 మంది ఉన్నారు. అంటే 6-8 తరగతుల మధ్య 50 వేల మందిని మాత్రం increase చేసుకోగలిగాము. ఈ సంఖ్యను మూడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు దాదాపు రెట్టింపు చేసుకొంటున్నామన్నమాట. 5 సంవత్సరాలలో 55 వేలు పెంచుకోగలిగినవారము వచ్చే 5 సంవత్సరాలలో 8, 4 లక్షలమందిని increase చేయాలంటే primary education లో వలెనే secondary education లోని యీ భాగాన్నికూడ 5 రెట్లకు పెంచుకోవలసిన అవసరం ఉన్నది. ఇది చాల ambitious గా వున్న కార్యక్రమం. కాని, దేశంలో వున్న అవసరాలను, పరిస్థితులను బట్టి చూస్తే చాల తక్కువని మనవిచేస్తున్నాను. కాని ఈకార్యక్రమాన్ని బుజాలపై వేసుకొని నిర్వహించే శక్తి సామర్థ్యాలున్నాయా, లేవా అంటే... ఇదివరకు నడుస్తున్న పద్ధతులు, కార్యక్రమాల ధోరణి చూస్తే నిజంగా ఈ ప్రభుత్వం చాల పెద్ద భారాన్ని వేసుకుంటుందని, ఎంతవరకు జయప్రదమవుతుందో ఆ పట్టాభిరామునకే ఎఱుక యని చెప్పవలసివుంటుంది.

